ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
16
ఆదివారం 7 జనవరి 2018



సిద్ధాపురం.. 1919లో బ్రిటీష్ ప్రభుత్వం తవ్వించిన చెరువు. అప్పట్లో వెయ్యి ఎకరాలకు నీరందించింది. ఎన్నో ఏళ్ల పోరాటం ఫలితంగా ఇప్పుడు 21,300 ఎకరాలను సస్యశ్యామలం చేయనుంది. 2006 ఏప్రిల్ 20న అప్పటి సీఎం వైఎస్ ఎత్తిపోతల పథకానికి భూమి పూజ చేయగా.. ముగ్గురు ముఖ్యమంత్రులు మారిన తర్వాత.. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వ హయాంలో పనులు పూర్తయ్యాయి. దాదాపు పదకొండున్నర ఏళ్లు పట్టింది. రెండు ప్రధాన కాలువల ద్వారా ఆయకట్టుకు నీరందించనున్నారు. ఈ పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం రైతులకు అంకితం చేయనున్నారు.

సెంటర్‌స్ప్రెడ్‌లో..



సిద్ధాపురం చెరువు కింద ఉన్న ఆయకట్టు

కల నిజమైంది

- రూ.116.52 కోట్లతో 'సిద్ధాపురం' పూర్తి
- 21,300 ఎకరాలకు అందనున్న సాగునీరు
- పదకొండున్నర ఏళ్ల పాటు సాగిన పనులు
- నేడు సీఎం చంద్రబాబుచే ప్రారంభం



సీఎం సార్.. ఇవిగో..!

సెంటర్‌స్ప్రెడ్‌లో..

- 106 చెరువులకూ నీరివ్వాలి
- గుండ్రేవుల.. మీరిచ్చిన హామీనే..
- పందికోన పంట కాల్వలు పూర్తవ్వాలి
- ఆర్డీఎస్‌కు బడ్జెట్‌లో నిధులు ఇవ్వాలి
- స్టేట్ క్యాన్సర్ రీసెర్చి సెంటర్ ఎప్పుడో?
- ట్రిపుల్ ఐటీ తరగతులు వచ్చేనా?
- నీట్, జేఈఈ పరీక్ష కేంద్రాలు కావాలి

సమన్వయం ఏదీ? 7



దగ్ధమవుతున్న కారు, ఇన్‌సెట్‌లో రాజేష్(ఫైల్)

మృత్యు మంటలు

6

- బ్యాంకు మేనేజర్ సజీవ దహనం
- కారులో మంటలు చెలరేగడంతో ఘోర ప్రమాదం

నేడు ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు

కర్నూలు(కల్చరల్), జనవరి 6: ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు (టేస్ట్ పార్టనర్ గోల్డ్‌డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు) ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు నిర్వహిస్తున్నారు. జిల్లాలో మూడు ప్రధాన కేంద్రాల్లో ఈ పోటీలు జరుగుతాయి. కర్నూలులో ఎ.క్యాంపులోని మాంటిస్సోరి హైస్కూల్ క్రీడామైదానంలో, నంద్యాలలో టెక్కె మార్కెట్ యార్డు ఆవరణలో, ఆదోనిలో మిల్టన్ గ్రామర్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో ఈ పోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పేర్లు నమోదు చేసుకున్న మహిళలు మాత్రమే పోటీల్లో పాల్గొనాలి. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. ఎవరి సామగ్రి వారే తెచ్చుకోవాలి. ముగ్గులు వేయడానికి గరిష్ఠ సమయం 2 గంటలు. ప్రతి కేంద్రంలో మొదటి బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేలు ఉంటాయి. జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరు కావాల్సి ఉంటుంది.



కాకీ.. కాకీ.. ఎందుకు కనిపించవు..?



- ఆ మూడు కొండల నడుమ ఏముంది..?
- కాకులను తరిమేస్తున్నదెవరు..?
- రాతి బసవన్న పెరగడం నిజమేనా..?
- అంతకు మించి.. నీళ్లెందుకు పారవు..?
- ఆశ్చర్యాల నిలయం.. యాగంటీశ్వర క్షేత్రం

బనగానపల్లె జనవరి,6: మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం యాగంటి అనేక ఆసక్తికర అంశాలకు నిలయం. ఇక్కడ ఒక్క కాకి కూడా కనిపించదు. రాతి బసవేశ్వరుడు అంతకంతకు పెరుగుతున్నాడు. అనంతపురం జిల్లా లేపాక్షి లోని నంది విగ్రహం తరువాత రెండో భారీ విగ్రహం యాగంటి బసవన్న విగ్రహం. శివుడు విగ్రహ రూపంలో ఉన్న అరుదైన క్షేత్రం ఇది. శివపార్వతులు విగ్రహ రూపంలో పూజలు అందుకుంటున్న ఆలయం ఇది. దేశంలో ఏ శైవ క్షేత్రంలోనూ ఇలా శిలా విగ్రహంలో ఉమామహేశ్వ రులు దర్శనమివ్వరు. ఉమామహేశ్వరులు స్వయంభువుగా వెలిశారు. దేవనాగరి శైలిలో ఆలయాన్ని నిర్మించారు. తూర్పు చాళుక్యుల కాలంలో యాగంటి క్షేత్ర గర్భగుడిని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ముస్లింల దాడుల కారణంగా ఆలయ నిర్మాణం పూర్తి స్థాయిలో సాగ లేదు. హరిహర బుక్కరాయల కాలంలో ఈ ఆలయ గోపు రాన్ని నిర్మించి పూర్తి చేసినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఆ కాలంలోనే యాగంటి బసవయ్యను శిల్పులచే చెక్కినట్లు ఆధారాలు ఉన్నాయి. యాగంటి బసవయ్య ప్రతి 20 ఎళ్లకు ఒక అంగుళం పెరుగుతున్నట్లు పురాతత్వశాఖ అంచనా వేసింది.

కోనేటి నీరు 16 ఎకరాలకే..

క్షేత్రంలోని పై కొండల నుంచి నిత్యం నీరు ప్రవహి స్తుంటుంది. మండు వేసవి సహా అన్ని కాలాలలోనూ నీటి ధారలో ఏమాత్రం తేడా ఉండదు. ఈ నీరు చిన్నకొనేరు నుంచి పెద్ద కొనేరు వరకు ప్రవహిస్తుంది. పెద్దకొనేరులో భ క్తులు స్నానమాచరిస్తారు. అక్కడి నుంచి సమీపంలోని 16 ఎకరాల్లోని కొబ్బరి తోటల వరకు మాత్రమే నీల్లు ప్రవహిస్తాయి. అంతకు మించి ఒక్కడ అడుగూ ముందుకు వెళ్లకుండా భూమిలో ఇంకిపోతాయి.



కాకులు ఎందుకు కనిపించవు..?

యాగంటి క్షేత్రంలో కాకులు కనిపించకపోవడం వెనుక పౌరాణిక నేపథ్యం ఉంది. ఎర్రమలలోని మూడు కొండల మధ్య అగస్త్య మునీశ్వరుడు తపస్సు చేసేవాడు. ఈ ప్రాంతం దట్టమైన అడవి మధ్యలో ఉండేది. మునీశ్వరుడి కఠోర తపస్సును భగం చేసేందుకు కాకాసురుడు అనే రాక్షసుడు వేలాది కాకులను పంపించాడు. వాటి గోలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. తన తపస్సు చెడగొట్టడానికి కాకాసు రుడు ప్రయత్నిస్తున్నాడని తెలుసుకున్న అగస్త్యుడు యాగంటి కొండల పరిసర ప్రాంతాల్లో కాకులు సంచ రించకుండా శపించాడు. అప్పటి నుంచి ఈ క్షేత్రం పరిధిలో కాకులు కనిపించడం లేదన్నది భక్తుల విశ్వాసం. క్షేత్రంలో శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదాన సంస్థ, రెడ్డి నిత్యాన్నదాన సంస్థ, ఆర్యవైశ్య నిత్యాన్నదాన సంస్థ, బ్రాహ్మణ నిత్యాన్న దాన సంస్థ ఉన్నాయి. భక్తులు తినగా మిగిలిన ఎంగిలి మెతుకులను నిత్యం ఈ ప్రాంతంలో వేస్తుంటారు. ఎంగిలి మెతుకులు ఉన్నచోట కాకులు వాలడం సహజం. దీనికితోడు పచ్చని చెట్లు, కొండలు అనుకూలంగా ఉన్నా.. కాకులు కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

నవగ్రహ పూజలు లేవు..

యాగంటి క్షేత్రంలో నవగ్రహ పూజలు లేవు. ఆలయ ఆవరణలో నవగ్రహాలు లేవు. అన్ని ఆలయాల్లో నవగ్రహ విగ్రహాలు ఉండటం, ప్రత్యేక పూజలు, ప్రదక్షిణలు చేయడం సాధారణం. కానీ శనీశ్వరుడి వాహనమైన కాకికి ఇక్కడ ప్రవేశం లేనందున ఆయన సంచారం లేదని, అందుకే పూజలు, నవగ్రహ విగ్రహాలు లేవని అర్చకులు చెబుతున్నారు. ఉమామహేశ్వరులను సేవిస్తే శని ప్రభావం తొలగిపోతుందని భక్తుల నమ్మకం.

విగ్రహ రూపంలో ఉమామహేశ్వరులు



దేశంలోని అన్ని శివాలయాల్లో లింగం రూపంలో శివుడు దర్శనమిస్తారు. యాగంటి క్షేత్రంలో మాత్రం ఉమామహేశ్వరులు విగ్రహ రూపంలో భక్తులకు దర్శనమివ్వడం విశేషం. దీని వెనుక కూడా అగస్త్యుడి తపో నేపథ్యమే ఉంది. మొదట వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలని అగస్త్యుడు ప్రయత్నించాడని, అయితే విగ్రహం తయారు చేసేటప్పుడు కుడికాలు విరిగింది. దీంతో విగ్రహం పూజకు పనికిరాకుండా పోయింది. అందుకే వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ ఆలోచనను విరమించుకున్నారు. అనంతరం అగస్త్య మునీశ్వరుడు శివ పార్వతుల గురించి తపస్సు చేశాడు. వారు ప్రత్యక్షమై ఈ ప్రాంతంలో గంగ తీర్థం ఉందని, కాబట్టి శివాలయాన్ని ని ర్మించాలని సూచించారు. తాము విగ్రహ రూపంలో భక్తులకు దర్శనమిస్తామని వరమిచ్చినట్లు పురాణాలు చెబుతున్నాయి. క్షేత్రంలో ఉమామహేశ్వరులు ఏకశిలా రూపంలో దర్శనమిస్తారు.



యాగంటి బసవయ్య

యాగంటి బసవయ్యకు విశిష్ఠత ఉంది. ఆలయం ఎదురుగా భక్తులకు దర్శనమిచ్చే నందీశ్వరుడు అంతకం తకు పెరుగుతాడని కాలజ్ఞానంలో వీరబ్రహ్మేంద్ర స్వామి పేర్కొన్నారు. 90 ఏళ్ల క్రితం నాలుగు స్తంభాల మధ్యలో ఉన్న నంది విగ్రహానికి ప్రదక్షిణ చేసేవారు. ప్రస్తుతం విగ్రహ పరిమాణం పెరిగిన కారణంగా ఓ స్తంభానికి నంది విగ్రహం ఆనుకుంది. నందీశ్వరుడిని ఆనుకుని ఉన్న అరుగు ముందుకు జరిగింది. దీంతో ప్రదక్షిణలు చేసే వీలు లేకుండా పోయింది. ప్రతి 20 సంతవ్సరాలకు నందీశ్వరుడు ఒక అంగుళం పెరుగుతున్నట్లు పురాతత్వ శాఖ అంచనా వేసింది. ఈ వివరాలను తెలియజేస్తూ దేవాదాయ శాఖ ఆలయ ప్రాంగణంలో బోర్డును ఏర్పాటు చేసింది. నంది విగ్రహ పరిమాణం పెరగడానికిగల కారణాలను తెలుసుకునేందుకు దేశవిదేశీ శాస్త్రవేత్తలు పరిశోధించారు. యాగంటి బసవేశ్వరుడు అంతకంతకు పెరిగి లేచి రంకె వేస్తాడని, ఆ సమయంలోనే కలి యుగం అంతం అవుతుందని బ్రహ్మంగారి కాలజ్ఞా నంలో ఉంది.

విశేషాల నిలయం..



యాగంటి క్షేత్రం అనేక విశేషాల నిలయం. యుగ యుగాల నుంచి ఇక్కడ కాకులకు ప్రవేశం లేదు. ఇక్కడ ప్రవహించే పుష్క రణి నీరు 16 ఎకరాలకు మించి పారవు. భూమిలో ఇంకిపోతాయి. ఉమామహే శ్వరులు విగ్రహ రూపంలో దర్శనమిచ్చే ఏకకై క్షేత్రం ఇది. నందీశ్వరుడు కూడా అంతకంతకు పెరుగుతు న్నాడు. అగస్త్య ముని తపస్సు చేసిన గుహ, ఆలయ పరిసరాల్లో కోనేటి నీళ్లు, పచ్చటి చెట్లు, ఎత్తైన కొండలతో ఆధ్యాత్మిక వాతావరణం పరిఢవిల్లుతోంది.

- ఆలయ ప్రధాన పూజారి మహేష్

రాయబారం పద్యాలకు ప్రపంచ ఖ్యాతి

- యువ పారిశ్రామికవేత్త టీజీ భరత్
- అలరించిన నూరేళ్ల పద్యాలాపన పోటీలు

కర్నూలు (కల్చరల్), జనవరి 6: తిరుపతి వేంకట కవులు రచించిన శ్రీకృష్ణ రాయబారం నాటకంలోని పద్యాలకు ప్రపంచ ఖ్యాతి ఉందని, తెలుగువారు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఈ పద్యాలను ఎంతో ఆసక్తిగా ఆలకిస్తారని యువ పారిశ్రామికవేత్త, టీజీవీ గ్రూప్స్ సీఎండీ టీజీ భరత్ అన్నారు. వేంకట కవులు రాసిన శ్రీకృష్ణ రాయబారం పద్యాలకు వందేళ్లు నిండిన సందర్భంగా టీజీవీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పద్యాలాపన పోటీలను నిర్వహించారు. పోటీల ముగింపు, బహుమతి ప్రదానోత్సవం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన టీజీ భరత్ మాట్లాడుతూ తిరుపతి వేంకటకవులైన చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, దివాకర్ల తిరుపతి శాస్త్రి వందేళ్ల క్రితం రాసిన పాండవోద్యోగం, పాండవ విజయం నాటకాల్లోని శ్రీకృష్ణరాయబారం ఘట్టం పద్యాలు అనన్యఖ్యాతి గాంచాయని అన్నారు. తెలుగు పద్యాల వందేళ్ల ఘనతకు పట్టం కడుతూ రంగస్థల కళాకారులకు ఈ పోటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. భవిషత్తులోనూ కళాకారుల అభ్యున్నతికి మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ తెలుగునాట మొదటిసారి తిరుపతి వేంకటకవులను స్మరిస్తూ ఈ పోటీలు ఏర్పాటు చేశామని, ఈ ఘనత జిల్లాకే దక్కుతుందని అన్నారు. పోటీల్లో పాల్గొన్న 40 మంది కళాకారులను టీజీ భరత్ శాలువ, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు.

విజేతలు వీరే...: పద్యాలాపన పోటీల్లో ప్రథమ బహుమతి జీసీ రాజు (కృష్ణ పాత్రధారి, పెసరవాయి), ద్వితీయ బహుమతి ఎం. వెంకటస్వామి (అర్జున పాత్రధారి, నంద్యాల), తృతీయ బహుమతి కేశవులు (కర్ణ పాత్రధారి, కర్నూలు) నగదు బహుమతులు గెలుపొందారు. ప్రోత్సాహక బహుమతులను టీ రాజశేఖర రావు, షేక్షావలి, ధూపం వేణునాథ్, ఎం. రామేశ్వర రెడ్డి, ఎం. లక్ష్మణరాజు గెలు చుకున్నారు. న్యాయనిర్ణేతలుగా నంది పురస్కార గ్రహీత ప ల్లేటి లక్ష్మీ కులశేఖర్, నంది నాటక పోటీల న్యాయనిర్ణేత హెచ్.చంద్రన్న వ్యవహరించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయి కళాకారుడు, తెనాలికి చెందిన ఎం.రామలింగేశ్వర రావు బృందం ప్రదర్శించిన శ్రీకృష్ణరాయబారం నాటకం ఆకట్టుకుంది. కార్యక్రమంలో టీజీవీ కళాక్షేత్రం కార్యదర్శి మహ్మద్ మియా, కళాకారులు లక్ష్మీకాంతరావు, క్రిష్టఫర్, శ్రీనివాసరెడ్డి, రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.




నాటకంలో ఓ దృశ్యం

అలరించిన పద్యాలాపన..: జెండాపై కపిరాజు.., చెల్లియో చెల్లకో.., బావా ఎప్పుడు వచ్చితీవు... వంటి ప్రేక్షకాదరణ పొందిన పద్యాలు వందేళ్ల క్రితం తిరుపతి వేంకట కవులు కలాల నుంచి జాలువారి, సజీవంగా రంగస్థలంపై నేటికీ వర్థిల్లుతున్నాయి. ఈ పద్యాలకు పట్టం కడుతూ నిర్వహించిన పోటీలకు విశేష స్పందన లభించింది. పద్యనాటకాలపై ఆసక్తి ఉన్న ప్రేక్షకులతో ఆడిటోరియం నిండిపోయింది. కళాకారులు ఆలపించిన పలు పద్యాలకు వన్స్‌మోర్లు వినిపించాయి.

- మద్యం సీసాలతో పొడిచి.. గొంతు కోసి
- ఓర్వకల్లు మండలంలో ఘటన

దారుణ హత్య



ఎల్లస్వామి (ఫైల్)



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ నాగరాజుయాదవ్, క్లూస్‌టీమ్ సీఐ శివారెడ్డి,

ఓర్వకల్లు, జనవరి 6: మండల పరిధిలోని కొమరోలు మజారా గ్రామం చింతలపల్లెకు చెందిన వడ్డె కొత్తూరు ఎల్లస్వామి(62)ని కిరాతకంగా హత్య చేశారు. హంతకులు గాజు సీసాలతో కళ్లు, పొట్టలో పొడిచారు. గొంతు కోశారు. ఎల్లస్వామి కొడుకు లక్ష్మీకాంతం హుసేనాపురంలో బాబురయ్యకు చెందిన ఏడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని పంటలు సాగు చేస్తున్నాడు. తల్లిదండ్రులు పొలానికి వచ్చి వెళ్లేవారు. హుసేనాపురానికి వెళ్తున్నానని భార్య లక్ష్మమ్మకు చెప్పి శుక్రవారం ఉదయం చింతలపల్లె నుంచి బయలుదేరారు. సాయంత్రానికి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించారు. శనివారం ఎల్లస్వామి హుసేనాపురం సమీపాన జాతీయ రహదారి పక్కన ఉన్న కురువ స్వామన్న పత్తిపొలంలో శవమై కన్పించాడు. ఒంటిపై తెల్ల రంగు పంచ కప్పి ఉంది. అటుగా వెళ్తున్న రైతులు చూసి పోలీసులకు తెలిపారు. కర్నూలు రూరల్ సీఐ నాగరాజుయాదవ్, క్లూస్ టీమ్ సీఐ శివారెడ్డి, ఓర్వకల్లు ఎస్ఐ చంద్రబాబునాయుడు ఘటన స్థలాన్ని పరిశీలించారు. జాగిలాలు హత్య ప్రదేశం నుంచి మద్యం దుకాణం వద్దకు వెళ్లాయి. ఆ తర్వాత బస్టాండ్‌లో ఉన్న హోటల్ పరిసరాలకు వెళ్లి ఆగాయి. కాగా తమకు ఎవరితో గొడవలు లేవని హతుడి భార్య లక్ష్మమ్మ, కొడుకు లక్ష్మీకాంతం తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హతుడి వెంట ముగ్గురు వ్యక్తులు?

శుక్రవారం ఎల్లస్వామి వెంట ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారని, వారు దుకాణంలో మద్యం కొని హోటల్ పరిసరాల్లో సంచరించినట్లు హుసేనాపురం గ్రామస్థులు చెబుతుఆన్నరు. మద్యం తాగాక హత్య చేసిన ఆనవాలు ఉన్నాయి.

హత్యా ప్రదేశం మందు బాబుల అడ్డా

హత్యా స్థలం మందుబాబులకు అడ్డా. పొలంలో పెద్దవేపచెట్టు ఉండటం, అది కూడా జాతీయ రహదారి పక్కనే ఉండటం ఆ స్థలాన్ని మందుబాబులు అడ్డాగా మార్చుకున్నారు. కాగా గ్రామ పరిసరాల్లో సైకో సంచరిస్తున్నాడని, అతడే ఈ హత్య చేసి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సైకో ఆచూకీ కోసం ఎస్ఐ ఆధ్వర్యంలో సిబ్బంది గాలిస్తున్నారు.

చికిత్స పొందుతూ స్రవంతి మృతి

- 8కి చేరిన మృతుల సంఖ్య

ఆదోని, జనవరి 6: ఆస్పరి మండలం చిన్నహోతూరు గ్రామం దగ్గర ఈ నెల 3వ తేదీ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందిన విషయం విధితమే. ఇదే ప్రమాదంలో స్రవంతి (10) కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. దీంతో మృతల సంఖ్య 8కి చేరింది. కాగా ఒకే కుటుంబానికి చెందిన నారాయణ, అతడి కూతురు స్రవంతి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీటిమున్నీరయ్యారు. స్రవంతి అంత్యక్రియల్లో గ్రామస్థులంతా పాల్గొన్నారు. టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.



మృతి చెందిన శ్రవంతి

ఆటో, బైక్ ఢీ

- ఒకరు మృతి, మరొకరికి గాయాలు

నందికొట్కూరు టౌన్, జనవరి 6: మండల పరిధిలోని బ్రహ్మణకొట్కూరు పోలీసుస్టేషన్ పరిధిలో కర్నూలు నుంచి వస్తున్న ఆటో, బ్రాహ్మణకొట్కూరు నుంచి వెళుతున్న బైక్ ఢీ కొట్టుకోవడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. శనివారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది.

తప్పిన ప్రమాదం

- స్టీరింగ్ కట్ అయి పొలంలోకి దూసుకెళ్లిన బస్సు
- డ్రైవర్ చాకచక్యంతో ప్రయాణికులు సురక్షితం



డ్రైవర్ రాయప్ప

ఆదోని, జనవరి 6: ఆర్టీసీ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహ రించడంతో ప్రమాదం తప్పింది. 84 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. పత్తికొండ డిపోకు చెందిన పత్తికొండ-ఎమ్మిగనూరు సర్వీస (ఏపీ 21 జెడ్ 0450) శనివారం ఎమ్మిగనూరు నుంచి పత్తికొండకు బయల్దేరింది. రైతులు, విద్యార్థులు, వ్యాపారులు తమ గమ్య స్థానానికి చేరుకు నేందుకు బస్సు ఎక్కారు. బస్సు బయల్దేరి ఆస్పరి మండలం కారుమంచి గ్రామం దాటాక కైరుప్పల గ్రామ సమీపంలో స్టీరింగ్ రాడ్ కట్ అయ్యింది. డ్రైవర్ రాయప్ప చాకచక్యంగా వ్యవహరించి బస్సును పొలంలోకి పోనిచ్చి బ్రేక్ వేయడంతో బస్సు ఆగిపోయింది. దీంతో బస్సులోని 84 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్తవాటిని వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



పొలంలోకి దూసుకెళ్లిన బస్సు

కాలువలో పడి వ్యక్తి మృతి

అవుకు, జనవరి 6: మండల పరిధిలోని చెర్లోపల్లె గ్రామ సమీపంలో గాలేరునగరి సుజల స్రవంతి కాలువలో పడి గిత్తమ్మగారి రాముడు (35) అనే వ్యక్తి శనివారం మృతి చెందాడు. రాముడు నాపరాతి గనుల్లో పని చేస్తూ జీవనం సాగించేవాడు. తెల్లవారుజామున జీఎన్ఎస్ఎస్ కాలువ వద్దకు చేరుకున్నాడు. అప్పటికే మద్యం తాగి ఉండడంతో ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలో పడ్డాడు. దాదాపు కిలోమీటరు దూరంలో మృతదేహం కన్పించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు మృతదేహాన్ని బయటికి తీయించి పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. రాముడుకు భార్య సుమలత, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



మృతిచెందిన రాముడు

కిడ్నాపర్ అనుకొని
దేహశుద్ధి



గుర్తుతెలియని వ్యక్తి

ఆదోని, జనవరి 6: పట్టణంలోని హావన్నపేటలో ఓ గుర్తుతెలియని వ్యక్తి శనివారం ఉదయం నుంచి తిరుగుతుండడతో స్థానికులు గమనించి వెళ్లిపోవాలని చెప్పారు. వెళ్లిన అతను మరోసారి అదే కాలనీలో తిరుగుతూ కన్పించాడు. కిడ్నాపర్ అని భావించి స్థానికులు దేహశుద్ధి చేసి త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విజయ్‌కు అప్పజెప్పారు. ఊరు, పేరు చెప్పడం లేదని అనుమానం వచ్చి దేహశుద్ధి చేశామని కాలనీవాసులు ఎస్ఐకి చెప్పారు. అయితే కిడ్నాపర్ కాదని ఆయన చెప్పారు.

భర్త మందలించాడని ఆత్మహత్య

కర్నూలు, జనవరి 6: ఉల్లిందకొండ పోలీసుస్టేషన్ పరిధిలో కొంగనపాడు గ్రామానికిచెందిన తెలుగు నాగేంద్రమ్మ(38) అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. నాగేంద్రమ్మ భర్త లక్ష్మన్న కూలీలతో కలిసి తమ పొలంలో ఉన్న జొన్న పంట కోసేందుకు వెళ్లారు. కూలీలను పిలవలేదని అందరిముందు మందలించడంతో మనస్థాపానికి గురైన ఆమె ఇంటికి వచ్చి పురుగు మందు తాగింది. బంధువులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.



ఆత్మహత్య చేసుకున్న నాగేంద్రమ్మ

మట్కా బీటర్ అరెస్టు, రూ.63,400 స్వాధీనం

బేతంచెర్ల, జనవరి 6: పట్టణంలోని కొత్తబస్టాండు సమీపంలో మట్కా రాస్తున్న కైప మురళీధర్ రెడ్డి అనే మట్కా బీటర్‌ను అరెస్టు చేసి అతని నుంచి రూ.63,400 నగదు, మట్కా చీటీలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తిరుపాలు శనివారం తెలిపారు. పట్టణంలో మట్కా నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు మట్కా స్థావరాలపై ఎస్ఐ తిరుపాలు, ఏఎస్ఐ విజయభాస్కర్ సిబ్బందితో దాడులు చేశారు.



మట్కాబీటరు, నగదుతో ఎస్ఐ తిరుపాలు, సిబ్బంది

నంద్యాల టౌన్



కరువు ప్రాంతానికి మేత తరలింపు

పాణ్యం, జనవరి 6: కరువుతో పశుగ్రాసం కొరత ఏర్పడిన ప్రాంతాలకు నంద్యాల ప్రాంతం నుంచి ట్రాక్టర్లతో పెద్దఎత్తున వరిగడ్డిని తరలిస్తున్నారు. డోన్, రామళ్లకోట తదితర ప్రాంతాల పాడి రైతులు నంద్యాల నుంచి కానాల ప్రాంతం నుంచి ఎకరా వరి గడ్డిని రూ.8500 చొప్పున ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. యంత్రాలతో కోసిన గడ్డి రూ.8500 కాగా కూలీల ద్వారా కోసిన గడ్డి రూ.10 వేలు పలుకుతుండడం గమనార్హం.

సమాచారం

నంద్యాల పెద్ద మార్కెట్‌లో కూరగాయల ధరలు (కిలో. రూ.)

బంగాళాదుంప	-	20
క్యాబేజీ	-	30
క్యారెట్	-	50
పచ్చిమిర్చి	-	20
బీన్స్	-	35
కాకరకాయలు	-	25
బెండకాయలు	-	30
బీట్రూట్	-	45
వంకాయలు	-	25
టమోటాలు	-	05
దొండకాయలు	-	10
మట్టికాయలు	-	25
చిక్కుడుకాయలు	-	30
బీరకాయలు	-	30
ముల్లంగి	-	40
ఉల్లిగడ్డలు	-	50

నంద్యాలలో సినిమాలు

ప్రతాప్	: హలో
మినీ ప్రతాప్	: ది లాస్ట్ హర్రర్
సంగీత్	: 2 కంట్రీస్
రామనాథ్	: ఎంసీఏ
అభిరామ్	: ఎంసీఏ
నిధి	: సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
ఖలీల్	: టైగర్ జిందాహై
రాజ్	: గరుడవేగ

నంద్యాల మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	- 9849903242
తహసీల్దార్	- 9849904176
డిప్యూటీ తహసీల్దార్	- 9849152599
పుడ్ ఇన్‌స్పెక్టర్ (ఎఫ్ఐ)	- 9701916999
ఎన్నికల డీటీ	- 9000411747
ఏపీవో	- 7702073828
ట్రాన్స్‌కో ఏఈ	- 9440813398
వ్యవసాయ శాఖాధికారి	- 8886613101
ఐసీడీఎస్ సీడీపీవో	- 9440814467
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	- 9866975225
హౌసింగ్ ఏఈ	- 9581952208

'సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలి'



చంద్రన్న కానుకను అందిస్తున్న ఎంపీపీ సుమతి

బండిఆత్మకూరు, జనవరి 6: ప్రజలు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఎంపీపీ సుమతి, సంతజూటూరు సర్పంచ్ వేదనాయకం అన్నారు. శనివారం ఆయా గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో వారు చంద్రన్న సంక్రాంతి కానుకలు ప్రజలకు అందజేశారు. కార్డుదారులకు 5 రకాల సరుకులు, సంచి ఇచ్చారు. పేదలు పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని లబ్ధిదారులకు తెలిపారు. కార్యక్రమంలో నరసింహారెడ్డి, వీఆర్వో శర్మ పాల్గొన్నారు.

ఇంటింటికి సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే

నంద్యాల టౌన్, జనవరి 6: ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలోని 24,25,26 వార్డులలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పరిపాలనలో ఈ పాలసీ విధానాలను అమలు చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కార్యాలయం చుట్టూ తిరగకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. చంద్రన్న బీమా ఆర్థిక భరోసాను ఇస్తుందన్నారు. రోడ్ల విస్తరణలో



రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూమా

సుందర నంద్యాలగా మారుతుందన్నారు. పలువురికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు, కౌన్సిలర్ దిలీప్, పలువురు పాల్గొన్నారు.

'కలిసికట్టుగా ముందుకు సాగాలి'



క్యాలెండర్ విడుదల చేస్తున్న ఆర్డీవో

నంద్యాల రూరల్, జనవరి 6: కార్మికులందరూ కలిసికట్టుగా ఉండి సమస్యలపై పోరాటాలు చేసినప్పుడే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆర్డీవో రాంసుందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏపీ వ్యవసాయ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2018 క్యాలెండర్‌ను ఆర్డీవో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ దేశానికి రైతు ఎంత ముఖ్యమో కార్మికులు కూడా అంతే ముఖ్యమన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు బంగారయ్య, ప్రధాన కార్యదర్శి సద్దాం ఉసేన్, నాయకులు పాల్గొన్నారు.

గ్రూపు -2 ఉద్యోగం

నంద్యాల రూరల్, జనవరి 6: నంద్యాలలోని మేఘన కోచింగ్ సెంటర్‌లో శిక్షణ తీసుకొని ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూపు-2 పరీక్షలో 313 మార్కులతో డి.రవి అనే విద్యార్థి ఉద్యోగానికి అర్హత సాధించారని కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సీఆర్ జయసింహారెడ్డి తెలిపారు. మేఘన విద్యార్థి రవికి నిర్వహించిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వెదుర్ల రామచంద్రారావు హాజరయ్యారు. గతంలో పంచాయతీ కార్యదర్శులుగా ఐదుగురు, డీఎస్సీలో నలుగురు తమ వద్ద శిక్షణ తీసుకొని ఉద్యోగాలు సాధించారని తెలిపారు. త్వరలో నిర్వహించబోయే డీఎస్సీ, టెట్‌కు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం కృష్ణారెడ్డి, కాజా, జైనుల్లా, జమాల్, సుబ్బయ్య, అబ్దుల్లా పాల్గొన్నారు.



రవిని అభినందిస్తున్న రామచంద్రారావు, జయసింహారెడ్డి

యువత చేతిలోనే దేశ భవిత: ఫరూక్

» ఘనంగా రావూస్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు





మాట్లాడుతున్న మండలి చైర్మన్ ఫరూక్, విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 6: యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని శాసనమండలి చైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. శనివారం రావూస్ జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు పట్టణంలోని మున్సిపల్ సెంటినరీ టౌన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ హాజరయ్యారు. రావూస్ విద్యాసంస్థల చైర్మన్ ఏఎంవీ అప్పారావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

హోరెత్తించిన నృత్య ప్రదర్శనలు

రావూస్ జూనియర్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆ విద్యాసంస్థల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు హోరెత్తించాయి. శాస్త్రీయ, జానపద, ఆధునిక నృత్యాలతో అలరింపజేశారు. అనంతరం 2016-17 విద్యాసంవత్సరంలో ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెమొంటో, శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుంకయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'క్రీడలతో మానసిక ఆనందం'

నంద్యాల టౌన్, జనవరి 6: విద్యార్థులకు క్రీడలతో మానసిక ఆనందం కలుగుతుందని ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రమణమ్మ అన్నారు. మహానంది మండలం ఎం.తిమ్మాపురం విద్యార్థులకు వివిధ రకాల క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమణమ్మ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ, సమాజ సేవ, దేశభక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

నంద్యాల టౌన్, జనవరి 6: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ క్యాలెండర్‌ను నంద్యాల ఆర్డీవో రాంసుందర్‌రెడ్డి ఆవిష్కరించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలు దేశ వ్యాప్తంగా గుర్తింపు నిచ్చాయన్నారు. వేలాది మందికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన ఘనత రెడ్‌క్రాస్ సొసైటీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శివ రామిరెడ్డి, రెడ్‌క్రాస్ రాష్ట్ర కమిటీ తెలకపల్లి రాధాకృష్ణయ్య, టెలివిజన్ సెక్రటరీ ఉస్మాన్ బాషా, కోశాధికారి నాగేశ్వరరావు, సురేంద్ర, నాగరాజు, పలువురు పాల్గొన్నారు.

20 నుంచి సీమ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 6: నంద్యాల ఆర్‌కే షటిల్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 20,21వ తేదీల్లో భూమా నాగిరెడ్డి, భూమా శోభా నాగిరెడ్డి స్మారక షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్‌కే బ్యాడ్మింటన్ అకాడమీ చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల స్థాయి పోటీలను స్థానిక ఆర్‌కే అకాడమీలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పోటీల పోస్టర్లను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ, నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి విడుదల చేశారు. మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడకు ఎంతో ప్రాధాన్యం ఉందని, తమ తల్లిదండ్రుల పేరిట పోటీలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కే అకాడమీ మేనేజర్ హేమంత్‌రెడ్డి, కోచ్ రాధాకృష్ణా, కౌన్సిలర్ కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.



పోటీల పోస్టర్లను విడుదల చేస్తున్న మంత్రి

'ప్రభుత్వాసుపత్రి సమస్యలు పరిష్కరించండి'

నంద్యాల రూరల్, జనవరి 6: పేరుకే జిల్లా ప్రభుత్వాసుపత్రి అని, అక్కడ అన్నీ సమస్యలేనని సీపీఎం మండల కార్యదర్శి సద్దాం ఉసేన్ అన్నారు. శనివారం ప్రభుత్వాసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. అరంతరం వారు ఆసుపత్రి ఇన్‌చార్జి అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరుకు మాత్రమే ప్రభుత్వాసుపత్రి అని, ఆసుపత్రిలో పేరుకు తగిన స్థాయిలో వైద్యం అందడం లేదన్నారు. గుండె వ్యాధి నిపుణులు లేరని, బర్న్స్ వార్డు, టీబీ వార్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోగులకు, వారిని పర్యవేక్షించేందుకు వచ్చే సహాయకులకు తాగు నీరు, మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

నంద్యాల

వైభవంగా మహావిష్ణువుకు ఊంజల్ సేవ

నంద్యాల (కల్చరల్), జనవరి 6: నంద్యాల సంజీవనగర్ కోదండ రామాలయంలో ధనుర్మాసం సందర్భంగా మహావిష్ణువు, ఉభయ దేవేరుల దివ్య దర్శనాన్ని కల్గించే ఊంజల్ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగవత్ సేవా సమాజ్ కమిటీ అధ్యక్షుడు సముద్రాల సూరయ్య, సభ్యులు శ్రీనివాసులు, మధు, భక్తులు పాల్గొన్నారు.



‘సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి’





నంద్యాల మండలం బ్రాహ్మణపల్లెలో సంక్రాంతి కానుక పంపిణీ, గోస్పాడు మండలం జూలేపల్లెలో మాట్లాడుతున్న అధికారి, పాణ్యం మండలం నెరవాడలో బురద రోడ్లను పరిశీలిస్తున్న అధికారులు

నంద్యాల రూరల్, జనవరి 6: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జయరామిరెడ్డి, ఎంపీడీవో భాస్కర్ కోరారు. శనివారం మండలంలోని మిట్నాల, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలనలో భాగంగా ఈ జన్మభూమి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని తెలిపారు. విద్యాశాఖాధికారి బ్రహ్మం మాట్లాడుతూ గ్రామంలో చిన్నారులందరినీ ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. అనంతరం ఇంటి స్థలాలకు, పింఛన్లకు, ఎన్టీఆర్ గృహాలకు, రేషన్ కార్డులకు దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జయమ్మ, రవిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

గోస్పాడులో..

ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరి అని మండల నోడల్ అధికారి నాగరాజు అన్నారు. శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జూలేపల్లె, నెహ్రూనగర్ గ్రామాల్లో సర్పంచ్‌లు పార్థసారధిరెడ్డి, కంబగిరిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన నోడల్ అధికారి నాగరాజు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను పాటించి రోగాలు లేని సమాజాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో సుగుణశ్రీ, తహసీల్దార్ సుధాకర్, ఏపీవో రామేశ్వరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుగుణమ్మ, ఏవో సుధాకర్, ఏఈలు సుగాలన్న, అశోక్‌కుమార్, భాస్కర్, వివిధ శాఖల అధికారులు, గ్రామాల నాయకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పాణ్యంలో..

నాలుగు విడతల జన్మభూమిలో సమస్యను విన్నవించినా ఫలితం లేదని నెరవాడ గ్రామ రైతులు శనివారం జన్మభూమిలో ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని నెరవాడ గ్రామంలో తహసీల్దార్ అనురాధ ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు తమ సమస్యలను తెలిపారు. నెరవాడ నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గ మధ్యలో గల రైల్వే వంతెన కింద ఎస్సార్బీసీ నీరు చేరి రాకపోకలకు తీవ్ర అంతరాయమేర్పడుతుందని పలుమార్లు ప్రజలు జన్మభూమి కార్యక్రమంలో వినతులు సమర్పించారు.

ఇంత వరకు సమస్య పరిష్కారం కాకపోవడంతో రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అపరిశుభ్రతపై మహిళల ఆగ్రహం

గ్రామంలో వీధులన్నీ బురదమయమై నడవలేని పరిస్థితి ఏర్పడిందని దళిత కాలనీ ప్రజలు తహసీల్దార్ అనురాధను నిలదీశారు. కాలువలు లేకుండా రోడ్ల నిర్మాణాలు చేపట్టడంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు.

బండిఆత్మకూరులో..

గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకులు, డీఐజీ గోపాలరావు అన్నారు. శనివారం మండలంలోని కాకనూరు, ఎర్రగుంట్ల గ్రామాల్లో సర్పంచ్‌లు జక్కం శివారెడ్డి, దూదేకుల లక్ష్మీదేవిల అధ్యక్షతన అధికారులు జన్మభూమి సభలు జరిపారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆటలు, పాటల పోటీల్లో విజేతలకు బహుమతులు, రైతులకు స్ప్రేయర్లు, రుణమాఫీ బాండ్లు అందజేశారు. ఎర్రగుంట్లలో రూ.15 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎర్రగుంట్లలో కొంత మంది రైతులు తమకు రుణమాఫీ బాండ్లు ఇచ్చారేకాని రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ నర్సిరెడ్డి, ఎంపీటీసీ హేమలత, సిద్దయ్య, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో సుబ్బమ్మ, ఏఈలు వాసుదేవుడు, వెంకటరెడ్డి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నంద్యాలటౌన్(మహానందిలో):

ప్రతి గ్రామంలో తప్పనిసరిగా మౌళిక వసతులు కల్పించినప్పుడే అభివృద్ధి సాధించినట్లు అవుతుందని మహానంది తహసీల్దార్ సుబ్బరాయుడు అన్నారు. బుక్కాపురంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ పాఠశాల, కార్యాలయాల నిర్మాణాలు కల్పించినప్పుడు అభివృద్ధికి బాట వేసినట్లు ఉంటుందన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామంలో రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, వైద్యులు చంద్రశేఖర్, ఎంఈవో రామసుబ్బయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గడివేములలో:

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని గడివేముల ఎంపీపీ పద్మావతి తెలిపారు. శనివారం గడిగరేవుల, చిందుకూరు గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పింఛన్లు రానివారు, కొత్త రేషన్ కార్డుల కోసం, గృహాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. చిందుకూరు గ్రామంలో అభివృద్ధికి కృషి చేసిన చిందుకూరు సర్పంచ్ వెంకటకృష్ణారెడ్డి మండలంలోని అధికారులు, ఎంపీపీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అంజద్‌ఆలీ, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.




బండిఆత్మకూరు మండలం ఎర్రగుంట్లలో రైతుకు స్ప్రేయర్ అందిస్తున్న డీఐజీ, గడివేముల మండలం చిందుకూరులో రేషన్ కార్డు పంపిణీ

ఆదివారం బడి ఉన్నట్టా? లేనట్టా?

పాణ్యం, జనవరి 6: ఆదివారం బడి ఉన్నట్టా లేనట్టా అనే అయోమయం అధికారుల్లో నెలకొంది. శనివారం నెరవాడ జన్మభూమిలో పాల్గొన్న విద్యాశాఖాధికారి కోటయ్యకు జిల్లా విద్యాధికారి నుంచి 7వ తేదీ ఆదివారం ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతాయని సమాచారం అందింది. గంట సమయం తర్వాత బడి లేదని సమాచారం అందజేశారు. తిరిగి మరికొంత సమయానికి పాఠశాలలు ఆదివారం కొనసాగుతాయని జిల్లా కేంద్రం నుంచి సమాచారం అందడంతో అయోమయంలో పడ్డారు.

‘విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి’



మాట్లాడుతున్న డాక్టర్ సుబ్బారెడ్డి

పాణ్యం, జనవరి 6: విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కొరియా జియోగ్‌శ్యాంగ్ నేషనల్ యూనివర్సిటీ హెచ్‌వోడీ ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బారెడ్డి అన్నారు. శనివారం శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విద్యార్థులకు అప్లికేషన్స్ ఆఫ్ ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్ ఇన్ మెటీరియల్ సైన్స్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, మౌలాలి, రమేష్‌రాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల పోస్టర్ విడుదల

గోస్పాడు, జనవరి 6: సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 10,11,12వ తేదీల్లో కర్నూలులో జరిగే 21వ మహాసభల విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మార్కు పిలుపునిచ్చారు. శనివారం మహాసభలకు సంబంధించిన పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ మహాసభలకు మాజీ ఎంపీ మధు, మాజీ ఎమ్మెల్యే గఫూర్, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు షడ్రక్, వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, తదితర ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చెన్నయ్య, అబ్దుల్ కరీం, నరసింహుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

హిజ్రాలకు రూ.1500 పింఛన్లు

» ట్రాన్స్ జండర్ పాలసీని ఆమోదించిన ప్రభుత్వం

కర్నూలు (కలెక్టరేట్) జనవరి 6 : గత డిసెంబర్ 30న ట్రాన్స్‌జండర్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ భాస్కర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్ జండర్ పాలసీ ఆమోదిస్తూ జీవో యంఎస్ నెం:20ని ప్రభుత్వం విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం ప్రభుత్వం హిజ్రాలకు కల్పిస్తున్న సదుపాయాలను పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ పేరును విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమశాఖగా మార్చారని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన వారు వైద్య సర్టిఫికెట్ సమర్పించిన ట్రాన్స్ జండర్లు నెలకు రూ.1500 పింఛన్ పొందేందుకు అర్హులని అన్నారు. రేషన్‌కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణం, ఆధార్ కార్డులు అందిస్తామని తెలిపారు. ఏ విద్యా సంస్థలో కూడా లింగ మార్పిడి నెపంతో చేర్చుకోడానికి అభ్యంతరం తెలపరాదని అన్నారు.

మృత్యు మంటలు

» కారులో బ్యాంకు మేనేజర్ సజీవ దహనం

» మంటలు చెలరేగడంతో ప్రమాదం

చిన్న వయస్సులోనే బ్యాంకు ఉద్యోగం.. జీవితంపై ఎన్నో ఆశలు.. నాలుగేళ్ల క్రితం వివాహం.. చూడముచ్చటైన పాప, బాబు సంతానం.. సొంత ఫ్లాటు కొనుక్కుని హాయిగా జీవితం.. రెండు నెలల క్రితం తండ్రి మరణంతో చిన్న అలజడి.. ఆ బాధ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. అంతలోనే ఘోరం జరిగిపోయింది. కుటుంబానికి అండగా.. పెద్ద దిక్కుగా ఉన్న ఆ యువకుడు సజీవ దహనమయ్యారు. ప్రయాణిస్తున్న కారులో మంటలు చెలరేగి మృతి చెందారు. ఈ ఘటన బనగానపల్లె మండలం దద్దనాల ప్రాజెక్టు సమీపంలో శనివారం చోటుచేసుకుంది.



రాజేష్ (ఫైల్)

బనగానపల్లె రూరల్, జనవరి 6: మండల పరిధిలోని దద్దనాల ప్రాజెక్టు సమీపాన ఏపీ21 బీవీ 8806 నెంబర్ గల కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బనగానపల్లె సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాకేష్ సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లారు. బనగానపల్లె అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోంది. కారు పూర్తిగా కాలిపోవడంతో పాటు అందులోని వ్యక్తి సజీవ దహనం అయ్యారు. ఆనవాళ్లు కూడా గుర్తు పట్టలేని విధంగా శరీరం కాలిపోయింది. నెంబర్ ప్లేట్ ఆధారంగా ఆరా తీయగా నంద్యాలకు చెందిన ఎస్.రాజేష్‌గా తెలిసింది. అందులో ఫోన్ నంబర్ లేక పోవడంతో మృతి చెందిందో ఎవరో తెలుసుకోవడం కష్టమైంది. పోలీసులు మూడు గంటల పాటు విచారణ జరిపి మృతుడు ప్యాపిలి మండలం గార్లదిన్నె ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఎస్.రాజేష్ (32)గా గుర్తించారు. నంద్యాల నుంచి కారులో విధులకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు కారులో మంటలు చెలరేగాయి. సీటు బెల్ట్ ధరించి డ్రైవింగ్ చేస్తున్న రాజేష్ బయటకు రాలేక అగ్నికీలల్లో చిక్కుకుని మృతి చెందారు. ముందు కారులో పొగ వచ్చిందని, ఆ లోపే మంటలు చెలరేగి పేలుడు శబ్దం వచ్చిందని స్థానికుల ద్వారా తెలిసింది.

చిన్న వయస్సులోనే బ్యాంకు ఉద్యోగం

విశాఖపట్నానికి చెందిన కామరాజు, సుబ్బలక్ష్మ్మ దంపతుల కుమారుడు ఎస్.రాజేష్‌కు చిన్నవయస్సులోనే బ్యాంకు ఉద్యోగం వచ్చింది. 2010లో ప్రకాశం జిల్లా ఒంగోలులో ఏపీజీబీ ప్రొబిషనరీ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించి అక్కడే ఫీల్డ్ ఆఫీసర్‌గా పని చేశారు. ప్రమోషన్ రావడంతో 13.7.2012 నుంచి 8.1.2014 వరకు అదే జిల్లాలో సంతనూతలపాడు బ్రాంచి మేనేజర్‌గా పని చేశారు. అక్కడి నుంచి బదిలీపై నంద్యాల ఏపీజీబీ రీజనల్ ఆఫీస్‌కు వచ్చి ఐటీ ఆఫీసర్‌గా రెండేళ్ల పాటు పని చేశారు. ప్యాపిలి మండలం గార్లదిన్నె బ్రాంచ్‌కు బదిలీ కావడంతో ప్రస్తుతం ఏడాదిన్నర కాలం నుంచి ఇక్కడే విధులు నిర్వరిస్తున్నారు. శుక్రవారం బ్యాంకులో త్వరగా పని పూర్తవడంతో మోటార్ సైకిల్‌పై నంద్యాలకు వెళ్లారు. శనివారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు కారులో వస్తుండగా మార్గమధ్యలో ఈఘోరం జరిగింది.

పెళ్లైన నాలుగేళ్లకే మృత్యువుడికి..

రాజేష్ సొంతూరు విశాఖపట్నం అయినా జిల్లాలో ఉద్యోగం చేస్తుండటంతో ఇక్కడే స్థిరపడాలనుకున్నారు. మిడుతూరుకు చెందిన సాహిత్యను నాలుగేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. తల్లిదండ్రులు, భార్యతో కలిసి నంద్యాలలోనే కాపురం ఉండేవారు. రాజేష్‌కు మూడేళ్ల పాప, ఏడాదిన్నర వయస్సు బాబు ఉన్నారు. ఏడాది క్రితం నంద్యాల క్రాంతినగర్‌లోని నంది అపార్ట్‌మెంట్‌లో సొంతంగా ఫ్లాట్ కొనుగోలు చేశారు. ఎంతో హాయిగా సాగుతున్న వారి జీవనంలో రాజేష్ ఆకస్మిక మరణం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

తండ్రి మృతి చెందిన రెండు నెలలకే..

రాజేష్ దంపతులు, తల్లిదండ్రులు కలిసి నంద్యాలలో ఒకే చోట ఉండేవారు. రెండు నెలల క్రితం రాజేష్ తండ్రి కామరాజు అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిసింది. ఆ దుఃఖం నుంచి ఇప్పుడిప్పుడే ఆ కుటుంబం కోలుకుంటోంది. అంతలోనే కారు ప్రమాదంలో రాజేష్ మృతి చెందడంతో వారి బాధ వర్ణనాతీతం. రెండు నెలల వ్యవధిలోనే తండ్రి, కుమారుల మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కులేనిదైంది. భర్త మృతి చెందాడన్న వార్త విని భార్య సాహిత్య కుప్పకూలిపోయింది. దీంతో ఆమెను మొదట ఘటనా స్థలానికి తీసుకరాలేదు. పోలీసు కేసు నమోదుకు తప్పనిసరిగా భార్య రావాల్సి ఉండటంతో మధ్యాహ్నం 2-30 గంటల ప్రాంతంలో ఆమె వచ్చారు. పోలీసులకు వివరాలు చెబుతూనే ఆమె స్పృహ తప్పారు. చివరి చూపునకు కూడా నోచుకోలేక పోయామంటూ భార్య, బంధువుల రోదనలు మిన్నంటాయి.

భారీ బందోబస్తు

» డ్రోన్ కెమెరా, బాడీ ఓన్ కెమెరాల నిఘా

» పోలీసు జాగిలాలు, బాంబు స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు

» సీఎం పర్యటనపై ఎస్పీ గోపినాథ్ జెట్టీ

కర్నూలు, జనవరి 5: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గోపినాథ్ జెట్టీ తెలిపారు. శనివారం పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఆత్మకూరు మండలం సిద్దాపురం గ్రామంలో సీఎం పర్యటించే ప్రాంతాలు, బహిరంగ సభ, హెలిప్యాడ్ వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బందోబస్తు పర్యవేక్షణ బాధ్యతలను అడిషనల్ ఎస్పీలు షేక్షావలి, వెంకటేష్, ఓఎస్డీ రవిప్రకాష్‌లకు అప్పగించారు. బందోబస్తులో భాగంగా డ్రోన్ కెమెరా, బాడీ ఓన్ కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఉంటుందన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ గోపినాథ్ జెట్టీ

పోలీస్ జాగిలాలు, బాంబు స్క్వాడ్ బృందాలతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ బందోబస్తులో 12 మంది డీఎస్పీలు, 31 మంది సీఐలు, 89 మంది ఎస్సైలు, 144 మంది ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, 500 మంది కానిస్టేబుళ్లు, 65 మంది మహిళా కానిస్టేబుళ్లు, 260 మంది హోంగార్డులు, 6 స్పెషల్ పార్టీ బృందాలు, 6 ప్లటూన్ల ఏఆర్ సిబ్బందిని బందోబస్తుకు కేటాయించామన్నారు. నల్లమలలో పోలీసు బృందాలు జల్లడపడుతున్నాయని తెలిపారు. బహిరంగ సభలో మఫ్టీ పోలీసు బృందాలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు షేక్షావలి, వెంకటేష్, ఓఎస్డీ రవిప్రకాశ్, డీఎస్పీలు బాబుప్రసాద్, మాధవరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రశ్న, పరిశోధన ద్వారా అభివృద్ధి

» శాంతిస్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత డా.సీహెచ్ మోహనరావు

» ఘనంగా ఆరంభమైన రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

కర్నూలు (కల్చరల్), జనవరి 6: ప్రశ్నించడం, పరిశోధించడం ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని సీసీఎంబీ పూర్వ డైరెక్టర్, శాంతిస్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ మోహనరావు అన్నారు. శనివారం స్థానిక ఎ.క్యాంపులోని మాంటిస్సోరి పాఠశాలలో జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో మూడు రోజుల రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఘనంగా ఆరంభమయ్యాయి. ఈ సంబరాలను జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించిన డాక్టర్ మోహన్‌రావు మాట్లాడుతూ వివిధ నూతన ఆవిష్కరణలన్నీ ప్రశ్నించడం, పరిశీలించడం, ప్రయోగించడం ద్వారానే సాధ్యపడ్డాయని గుర్తు చేశారు. ప్రయోగం, నిర్ధారణ ద్వారా సైన్స్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఈ సైన్స్ సంబరాలకు విచ్చేసిన జిల్లాస్థాయి విజేతలు ఆధునిక సైంటిస్టులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. జేవీవీకి చెందిన సైన్స్ పత్రిక విద్యార్థి చెకుముకి ప్రధాన సంపాదకుడు, వరంగల్ ఎన్ఐటీ ప్రొఫెసర్ ఆచార్య ఎ. రామచంద్రయ్య మాట్లాడుతూ చెకుముకి సైన్స్



మూఢ నమ్మకాలపై ప్రదర్శన ఇస్తున్న జేవీవీ నాయకుడు

టాలెంట్ టెస్ట్‌కు అనేక మంది సైంటిస్టులు, విద్యావేత్తలు, మేధావులు మద్దతు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. జేవీవీ పతకాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా నిలిచే కార్యక్రమాలు వారి ఉజ్వల భవితకు ఉపకరిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి విద్యాసంస్థల డైరెక్టర్ రాజశేఖర్, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి మురళీధర్, ఉపాధ్యక్షులు కేవీవీ సత్యనారాయణ, రాజశేఖర్, రాహుల్, రాష్ట్ర కార్యదర్శి రామారావు, ప్రొఫెసర్ బీఎస్ రెడ్డి, జయామోహన్, జేవీవీ ఏపీ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ రంగన్న, జిల్లా యూటీఎఫ్ నాయకులు సురేష్‌బాబు, జిల్లా జేవీవీ అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా హుస్సేన్, సత్యనారాయణ రెడ్డి, ఇతర ప్రతినిధులు మోటూరు కృష్ణప్రసాద్, డాక్టర్ శంకరశర్మ, డాక్టర్ విజయశంకర్, డాక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

వేరుశనగ రైతు నెత్తిన పిడుగు

- కొనుగోలు కేంద్రాల మూసివేతతో ఆందోళన
- మార్కెట్ యార్డు వద్ద ఆందోళన
- సమాధానం లేని అధికారులు

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 6: వేరుశనగ రైతుల నెత్తిన పిడుగు పడింది. ఆయిల్‌ఫెడ్ ఉన్నతాధికారుల ఆదేశాలతో జిల్లాలోని కొనుగోలు కేంద్రాలు శనివారం మూతపడ్డాయి. వారం రోజుల నుంచి విక్రయ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు తమ సరుకు ఎవరికి అమ్ముకోవాలో తెలియక ఆందోళన చెందారు. ఇదే అదునుగా కమీషన్ ఏజెంట్లు క్వింటం వేరుశనగలకు రూ. 2000 నుంచి రూ. 3000 మాత్రమే ధర నిర్ణయించి కొనుగోలు చేయడం ఆరంభించారు. దీంతో కడుపుమండిన రైతులు కర్నూలు మార్కెట్ యార్డు వద్ద ధర్నా చేశారు. సెక్రటరీ జయలక్ష్మి రైతుల సమక్షంలో ఆయిల్‌ఫెడ్ అధికారులను పిలిపించి మాట్లాడారు. 5వ తేదీ వరకు టోకన్లు ఇచ్చిన రైతుల నుంచి వేరుశనగ కాయల్ని కొంటామని వారు అన్నారు. ఇలా అయితే తమ పరిస్థితి ఏమిటని రైతులు ప్రశ్నిస్తే చేతులెత్తేశారు.



రైతులను సముదాయిస్తున్న సెక్రటరీ

పట్టుమని 20 రోజులు కాలేదు

జిల్లాలో ఆయిల్ ఫెడ్ అధికారులు రైతుల నుంచి వేరుశనగ కాయల్ని కేంద్రం ప్రకటించిన మద్దతు ధర (రాష్ట్ర ప్రభుత్వ బోనస్ రూ. 200లతో కలిపి) రూ. 4450లకు కొనుగోలు చేసేందుకు నిర్ణయించారు. అయితే కేవలం 20 రోజులు కూడా పూర్తికాక ముందే ఉన్నతాధికారుల ఆదేశాలతో కేంద్రాలు మూతపడ్డాయి. వారం నుంచి రైతులు సరుకును కొనేందుకు కేంద్రాల వద్దే రైతులు పడిగాపులు కాస్తున్నారు. చెప్పాపెట్టకుండా కేంద్రాలను మూసేస్తే తమ గతేం కావాలని రైతులు మండిపడ్డారు. అధికారుల వైఖరికి నిరసనగా కర్నూలు మార్కెట్ యార్డులో సెక్రటరీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

ఉత్పత్తి 4 లక్షల క్వింటాళ్లు.. కొనుగోలు 65 వేల క్వింటాళ్లే

- మిగతా అంతా దళారులపాలు

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 1.75 లక్షల ఎకరాల్లో ఎకరాకు మూడున్నర క్వింటాళ్ల చొప్పున 4 లక్షల క్వింటాళ్లకు పైగా ఉత్పత్తి వచ్చిందని వ్యవసాయాధికారులు అంచనా వేశారు. ఆయిల్‌ఫెడ్ అధికారులు రైతుల నుంచి 2 లక్షల క్వింటాళ్లు కొనాలని నిర్ణయించారు. కేవలం 65 వేల క్వింటాళ్ల వేరుశనగకాయల్ని కొనుగోలు చేశారు. ఇంతలోనే ఉన్నతాధికారుల ఆదేశాలంటూ కొనుగోలు కేంద్రాలను మూసేశారు. దీంతో కర్నూలు, డోన్, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు మార్కెట్‌యార్డుల్లో ఆయిల్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు మూతపడ్డాయి.

ముందు జాగ్రత్త లేక..: కేంద్రం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల నుంచి వేరుశనగ కాయలు కొనాలని తెలిసినా ఆయిల్‌ఫెడ్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. జిల్లా అధికారులకు గోదాముల లారీలు సమకూర్చుకోమని ఆలస్యంగా ఆదేశాలు ఇచ్చారు. దీంతో జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారులు గందరగోళానికి గురయ్యారు. మొత్తం ఉత్పత్తిలో నాలుగోవంతు సరుకును మాత్రమే కొనుగోలు చేసిన అధికారులు గోదాములు, లారీలు లేక చేతులెత్తేశారు. వేల క్వింటాళ్ల సరుకు గోదాములు లేక మార్కెట్ యార్డుల్లోనే బయట నిల్వచేశారు. మద్దతు ధరను ఆశించిన రైతులు ప్రతిరోజూ వేరుశనగకాయల్ని వేల క్వింటాళ్లు కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తుండటంతో అధికారులకు దిక్కుతోచలేదు. పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలిపారు. వారి ఆదేశాలతో శనివారం నుంచి కొనుగోళ్లు నిలిపివేశారు.

కమీషన్ ఏజెంట్లకు పండగ: ఆయిల్‌ఫెడ్ అధికారులు కొనుగోళ్లు నిలిపి వేయడంతో రైతులు మరో దారి లేక కమీషన్ ఏజెంట్లను ఆశ్రయించారు. క్వింటం వేరుశనగకాయల ధర కేవలం రూ. 2 వేల నుంచి రూ. 3 వేలు మాత్రమే కమిషన్ ఏజెంట్లు చెల్లించారు. దీంతో రైతులు కర్నూలు మార్కెట్ యార్డులోనే కన్నీరుమున్నీరయ్యారు.

మున్నాళ్ల ముచ్చట



పట్టుమని 20 రోజులు కూడా కొనుగోలు కేంద్రాలు నడవలేదు. అప్పుడే మూసేస్తే మా గతేం కాను. కమిషన్ ఏజెంట్లు ఇదే అదునుగా క్వింటానికి రూ. 2 వేల నుంచి రూ. 3 మాత్రమే ఇస్తామంటున్నారు.

- కృష్ణ, కోటకొండ

నాలుగు రోజుల పడిగాపులు



గురువారం కొనుగోలు కేంద్రానికి వేరుశనగ కాయలు 16 సంచులు తెచ్చాను. రాత్రి పగలు మార్కెట్ యార్డులోనే గడిపాం. కొనుగోలు చేయలేమని శనివారం చావుకబురు చల్లగా చెప్పారు. ఏంచేయాలో దిక్కుతోచడం లేదు.

- లక్ష్మీదేవమ్మ, బేతేపల్లి

పుట్టుక నుంచి చావు దాకా సంక్షేమ పథకాలే



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి

- ప్యాలకుర్తి దాహం తీరుస్తా : డిప్యూటీ సీఎం
- ఓర్పు ఉంటే ఓదార్పు లభిస్తుంది: ఎంపీ బుట్టా రేణుక
- కుటుంబ, సామాజిక వికాసమే లక్ష్యం: కలెక్టర్

కోడుమూరు(రూరల్), జనవరి 6: పుట్టిన దగ్గర నుంచి కాటికెళ్లే వరకు అవసరమైన సంక్షేమ పథకాలను తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని ప్యాలకుర్తిలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకం ద్వారా గర్భిణిలను హాస్పిటల్‌కు తీసుకెళ్లి ప్రసవం తర్వాత ఇంటికి చేర్చే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుందని అన్నారు. అలాగే చదువుకోవడానికి ఉపకార వేతనాలు, విదేశీ విద్యకు సాయం వంటి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. చంద్రన్న బీమాతో సీఎం ప్రమాద బాధితుల కుటుంబాల్లో వెలుగు నింపుతున్నారని అన్నారు. ప్యాలకుర్తి గ్రామంలో తాగునీటి ఇబ్బంది తీర్చడానికి రెండు మూడు నెలల్లో హంద్రీ నది నుంచి పైపులైన్ ఏర్పాటు చేస్తామని అన్నారు. షాదిఖానా నిర్మాణానికి అదనపు తరగతి గదుల ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మణిగాంధీ ప్యాలకుర్తి - గూడూరు రహదారి నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు చేయించానని, సీసీ రహదారుల ఏర్పాటుకు నిధుల నుంచి రూ. 50 లక్షలు కేటాయించానని ఆయన మాట్లాడుతుండగా గ్రామస్థులు కొందరు అడ్డుకున్నారు.

ఓర్పు ఉంటే ఓదార్పు లభిస్తుంది

జన్మభూమి మా ఊరు గ్రామ సభలో ఎంపీ బుట్టారేణుక మాట్లాడుతూ అధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు ఓర్పుతో సమస్యలు తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు.

కుటుంబ సామాజిక వికాసమే లక్ష్యం: కలెక్టర్

మానవాభివృద్ధి సూచికలో రాష్ట్రం మొదటి స్థానానికి తీసుకెళ్లేలా ప్రతి గ్రామాల్లో కుటుంబ, సామాజిక వికాసం జరగాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. అనంతరం వ్యవసాయ, హార్టికల్చర్ స్టాళ్లను పరిశీలించారు. రైతు రథం ట్రాక్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల నోడల్ అధికారులు మల్లికార్జున, భాస్కర్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ వాణిశ్రీ, డీఎం అండ్ హెచ్‌వో వై. నరసింహులు, ఎంపీపీ నాగిరెడ్డి పాల్గొన్నారు.

సమన్వయం ఏదీ?

- నంద్యాలలో విందు దుమారం
- కోడుమూరులో కుదరని సఖ్యత
- కర్నూలులో టిక్కెట్ వార్
- నందికొట్కూరు నేతల ఆవేదన

కర్నూలు, జనవరి, 6(ఆంధ్రజ్యోతి): మరో ఏడాదిలో సాధారణ ఎన్నికలు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలపై ఆరవై శాతం జనం సంతృప్తిగా ఉన్నారు. నాయకులు, కార్యకర్తలు మరింతగా పని చేసి ఎన్నికల్లో అన్ని స్థానాలు విజయం సాధించాలని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పదేపదే దిశా నిర్దేశం చేస్తున్నారు. అయితే జిల్లాలో మాత్రం నాయకులు ఎవరికి వారే అన్నట్లుగా ఉన్నారు. నియోజకవర్గాల్లో ముఖ్య నాయకుల మధ్య విభేదాలు పెరిగిపోయాయ. ద్వితీయ శ్రేణి నాయకులు, ముఖ్య కార్యకర్తలు నలిగిపోతున్నారు. పార్లమెంటు ఇన్‌చార్జిలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

2014 ఎన్నికల్లో పత్తికొండ, ఎమ్మిగనూరు, బనగానపల్లె నియోజ కవర్గాల నుంచి కేఈ కృష్ణమూర్తి, బీవీ జయనాగేశ్వరరెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి మాత్రమే టీడీపీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచారు. దీంతో పార్టీని బలోపేతం చేసేందుకు సీఎం ఈ మూడున్నరేళ్లలో 26 సార్లు జిల్లాలో పర్యటిం చారు. ఇద్దరు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా చంద్రబాబు వ్యూహాలకు పదును పెడుతుంటే జిల్లాలో తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలు పార్టీని బలహీనపరిచేలా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

సంఖ్యా బలం పెరిగినా: నంద్యాల నియోజకవర్గంలో భూమా మరణానంతరం భూమా, ఏవీ కుటుంబాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో విభేదాలు పెరిగాయి. డిసెంబరు 31న ఆళ్లగడ్డలో ఏవీ ఇచ్చిన విందుకు ఆళ్లగడ్డ, నంద్యాల నియోజక వర్గాల నుంచి టీడీపీ శ్రేణులు హాజరు కాకూడదని మంత్రి అఖిల హుకుం జారీ చేసినట్లు సమాచారం. వీరిద్దరి మధ్య విభేదాలకు ఈ విందు మరింత ఆజ్యం పోసింది. అదే క్రమంలో శాసనమండలి చైర్మన్ ఫరూక్, మంత్రి అఖిలప్రియ వర్గాల మధ్య సమన్వయం కొరవడిందని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. కోడుమూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే మణిగాంధీ, ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. మొన్న ఇంటింటికి టీడీపీ, నేడు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలు ఎవరికి వారే కొనసాగిస్తు న్నారు. ఇక కర్నూలుకు వస్తే.. రాబోయే ఎన్నికల్లో కర్నూలు నుంచే పోటీ చేస్తానని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, టీడీపీ టిక్కెట్ తనకే వస్తుందని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ తనయుడు టీజీ భరత్ మాటల యుద్ధం ప్రారంభించారు. నందికొట్కూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి తనకు పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని అంటున్నారు. ఎస్సీ స్థానంలో ఆదే సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి ప్రాధాన్యత ఇవ్వకపోతే ఎలా అని ఆయన అనుచరులు అంటున్నారు. ఆలూరులో ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌కు వ్యతిరేకం గా పార్టీలో కొందరు పావులు కదుపుతున్నారు. శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్రకు అదే నియోజకవర్గంలో సరైన గుర్తింపు లేదని, ఆయన రాజకీయంగా పార్టీలో అణచివేతకు గురవుతున్నారని ఆయన వర్గీయులు అంటున్నారు. ఇలా పలు నియోజకవర్గాల్లో నాయకుల మధ్య సమన్వయం కొరవడింది.

ఇన్‌చార్జి మంత్రుల విఫలం: జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు పార్లమెంటు స్థానాల వారిగా ఇన్‌చార్జిలను నియమించారు. కర్నూలుకి ఇన్‌చార్జిగా కేంద్ర మంత్రి సుజనా చౌదరి, ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ్‌రెడ్డిని నియమించారు. నంద్యాలకి జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు కొనసాగుతున్నారు. ఈ నియోజకవర్గాల్లో నేతల మధ్య విభేదాలను తొలగించి సమన్వయం సాధించడంలో ఇన్‌చార్జి మంత్రులు విఫలమయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. మంత్రి సుజనా, పల్లె ఇప్పటి వరకు ఒక్కసారి కూడా జిల్లాకు రాలేదు. సీఎం వచ్చినప్పుడు ఒకటి రెండు సార్లు వచ్చారు. ఇప్పటికైనా అధినేత చంద్రబాబు దృష్టి కేంద్రీకరించకపోతే ఎన్నికల్లో నష్టం తప్పదని విశ్లేషకులు అంటున్నారు.

సంక్షిప్త వార్తలు

పశ్చిమ పల్లెలను ఆదుకోండి

- గుండ్రేవుల, వేదవతి, ఆర్‌డీఎస్ రైట్ బ్యాంక్ కెనాల్‌కు నిధులివ్వాలి
- జన్మభూమితో ప్రజా సమస్యలు పరిష్కారం
- డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి

కర్నూలు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సీఎం గారూ.. మా జిల్లాకు పలుమారు వచ్చారు.. జిల్లాను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారు.. నిత్యం కరువుతో సతమత మౌతున్న పశ్చిమ ప్రాంతం వైపు కూడా దృష్టిసారిస్తే అన్ని ప్రాంతాలు సమాన ప్రగతి సాధిస్తాయని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి సీఎం బాబును కోరారు. శనివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో డిప్యూటీ సీఎం కేఈ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని అన్నారు. ఉదయం లేచింది మొదలు అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, పార్టీ నాయకులతో వీడియో, టెలికాన్ఫరెన్సులు నిర్వహిస్తూ అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. మూడేళ్లలోనే అమరావతికి ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చారని కొనియాడారు. జిల్లాకు మూడున్నరేళ్లలో పలుమార్లు వచ్చారని, వచ్చిన ప్రతిసారి నంద్యాల ప్రాంతం వైపే వెళ్తున్నారని, కరువుతో సతమతమయ్యే పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో కూడా సీఎం పర్యటిస్తే ఆ ప్రాంతాలు కూడా మరింతగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ విషయాన్ని తాను బాబు దృష్టికి తీసుకువెళ్తానని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల వల్ల 65 శాతానికిపైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. మరింత కష్టపడితే రాబోయే ఎన్నికల్లో టీడీపీకి ఎదురు ఉండదని అన్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో అర్హులైన అందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.

మీ సేవా ఏవోగా శ్రీనివాసులు



బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు


కర్నూలు (కలెక్టరేట్) జనవరి 6: మీసేవ ఏవోగా ఎఫ్-సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులుకు అదనపు బాధ్యతలు కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఏవోగా శ్రీనివాసులు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహిస్తున్న ఏవో ఆదినారాయణను దేవనకొండ ఇన్‌చార్జి డీటీగా నియమించారు. దేవనకొండ తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు సెలవులో ఉన్నందున జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల నేపథ్యంలో ఆదినారాయణను దేవనకొండ డీటీగా నియమించారు.



ఎత్తిపోతల ద్వారా చెరువులోకి నీరు చేరుకునే డెలివరి పాయింట్ ఇదే

వీబీఆర్ నుంచి సిద్ధాపురం చెరువుకు నీరు ఎత్తిపోయనున్న స్టేజ్-1 పంప్‌హౌస్

కల నిజమైంది



సీఎం పర్యటన ఇలా..

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 6: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు జిల్లాలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఆయన పర్యటన ఇలా...

- ఉదయం 10.45 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరు మండలం సిద్ధాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ సైట్‌లో దిగుతారు.
- 12 గంటలకు రోడ్డు మార్గంలో బయల్దేరి 12.15 గంటలకు సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ డెలివరి పాయింట్ వద్దకు చేరుకుంటారు.
- 12.15 - 12.30 గంటల మధ్య సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ప్రారంభిస్తారు. జలహారతి కార్యక్రమాల్లో పాల్గొంటారు.
- 12.30-12.45 గంటల వరకు సిద్ధాపురంలో జరిగే గ్రామసభలో పాల్గొంటారు.
- మధ్యాహ్నం 12.45-1.45 గంటల మధ్య అక్కడ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను, స్టాళ్లను పరిశీలిస్తారు. మైనారిటీస్ వెల్ఫేర్ శాఖ మల్టీ సెక్టోరల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆత్మకూరు అర్బన్ హౌసింగ్ స్కీమ్‌తోపాటు రైతుబజారుకు శంకుస్థాపన చేస్తారు.
- మధ్యాహ్నం 2.00-4.30 గంటల వరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారు.
- 4.45 గంటలకు సీఎం హెలికాప్టర్‌లో తిరిగి బయలుదేరి వెళ్తారు.

21,300 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

సిద్ధాపురం ఎత్తిపోతల పథకం నుంచి 21,300 ఎకరాలకు సాగునీరందించి ఆయకట్టును స్థిరీకరించాలని ప్రణాళిక రూపొందించారు. ఆత్మకూరు మండలంలో 17,950 ఎకరాలు, పాములపాడు మండలంలో 3,350 ఎకరాల ఆయకట్టును నిర్దేశించారు. ప్రధానంగా వెలుగోడు జలాశయంలో 5.6టీఎంసీల నీటి నిల్వ తగ్గకుండా ఉన్నప్పుడే వీబీఆర్ నుంచి సిద్ధాపురం చెరువులోకి 200 క్యూసెక్కుల నీరు ఎత్తిపోసేలా ప్రాజెక్ట్‌ను నిర్మించారు. ఇందులో భాగంగా స్టేజ్-1 పంప్ హౌస్ నిర్మాణం చేపట్టి అక్కడి నుంచి రెండు భారీ మోటార్ల ద్వారా (ఒక్కో మోటారు 100 క్యూసెక్కుల సామర్థ్యం) నీటిని 40 అడుగుల ఎత్తులో నిర్మించిన సర్జ్ ట్యాంక్‌లోకి ఎక్కిస్తారు. అక్కడి నుంచి గ్రావిటీ మీదుగా 6.750 కిమీల దూరం అండర్ గ్రౌండ్ పైపులైన్ ద్వారా ప్రవహించి స్టేజ్-2 పంప్‌హౌస్‌లోకి చేరుతాయి. అక్కడ మరో రెండు భారీ మోటార్ల ద్వారా నీరు పంపింగ్ చేయడంతో 0.975 కిమీల దూరంలోని చెరువులోకి వీబీఆర్ జలాలు చేరుకునేలా నిర్మించారు. రెండు పంప్ హౌస్‌లకు విద్యుత్ సరఫరా అందించేందుకు అండర్ గ్రౌండ్ కేబుల్ ద్వారా విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి 33/11 రెండు పవర్ స్టేషన్‌లను నెలకొల్పారు. వీటికి ఆత్మకూరు 132/33 సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరుగుతోంది.

ఆత్మకూరు, జనవరి 6: ఆత్మకూరు ప్రాంత రైతులు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ఎట్టకేలకు పూర్తయింది. జన్మభూమి - మాఊరులో భాగంగా సీఎం చంద్రబాబు దీన్ని ఆదివారం ప్రారంభిస్తారు. ఆత్మకూరు నియోజకవర్గంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ ఉన్నప్పటికీ కృష్ణా జలాలు ఈ ప్రాంత రైతులకు అందడం లేదు. ఈ నేప థ్యంలో సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రతిపాదన ముందుకు వచ్చింది. రైతుల పోరాట ఫలితంగా 2006 ఏప్రిల్ 20న అప్పటి సీఎం వైఎస్.రాజశేఖరరెడ్డి దీనికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఎన్నో అవాంతరాల మధ్య పదకొండున్నర ఏళ్లపాటు పనులు కొనసాగి చివరికి పూర్తయింది. ముగ్గురు సీఎంలు మారారు. చివరికి సీఎం చంద్రబాబు హయంలో ఇది పూర్తయింది.

ఎట్టకేలకు సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ఆరంభం

- రూ.116.52 కోట్లతో పనులు పూర్తి
- 21,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
- పదకొండున్నర ఏళ్ల పాటు నిర్మాణ పనులు
- నేడు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా...

రెండు ప్రధాన కాల్వల ద్వారా..

సిద్ధాపురం ఎత్తిపోతల పథకంలో భాగంగా చెరువుకు రెండు తూము గేట్ల ఏర్పాటు చేసిన ప్రధాన కాల్వల ద్వారా ఆయకట్టు పొలాలకు సాగునీరు అందించనున్నారు. కుడి ప్రధాన కాల్వ 4.895 కిమీల దూరం ప్రవహించి సిద్ధాపురం, కృష్ణాపురం, పిన్నాపురం గ్రామాల్లోని 1,440 ఎకరాలకు సాగునీరు ఇవ్వనున్నారు. అలాగే ఎడమ ప్రధాన కాల్వ 14.895 కిమీల దూరం ప్రవహించి సిద్ధాపురం, పిన్నాపురం, కృష్ణాపురం, సిద్దేపల్లి, నల్లకాల్వ, బానుముక్కల, ఆత్మకూరు, కరివేన, పాములపాడు గ్రామాల్లోని 19,860 ఎకరాలకు సాగునీరు అందనుంది. వీటితో పాటు సమీప గ్రామాల్లోని మెట్టభూముల్లోని బోర్లలో భూగర్భజలాలు పెరుగుతాయి.



చెరువు కట్టకు ఏర్పాటు చేసిన తూము కాల్వ

అడుగడునా అవాంతరాలు

సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు అనేక అవాంతరాలు ఏర్పడ్డాయి. ప్రాజెక్ట్‌కు సంబంధించిన అండర్‌గ్రౌండ్ పైపులైన్, పవర్ కేబుల్ ఏర్పాటు నాగార్జునసాగర్-శ్రీశైలం పెద్ద పులుల అభయారణ్యం మీదుగా వెళ్తుండటం వల్ల కేంద్ర పర్యావరణ, అటవీ అనుమతులు వచ్చేందుకు ఇబ్బందులు తప్పలేదు. పైగా కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో విడుదల చేసిన నిధులను పంపింగ్ మోటార్లు, ఇతర సామగ్రి కొనేందుకు ఖర్చు చేశారు. ఇలా సామగ్రి కొనుగోలులో తక్షణమే కమీషన్ వస్తుందనే ప్రలోభంతో అధికారులు ఈ చర్యలకు పాల్పడినట్లు విమర్శలు ఉన్నాయి. దీంతో పనులు ముందుకు సాగలేదు. అయితే ఎట్టకేలకు ఈ ఎత్తిపోతల పథకం ఇప్పటికి పూర్తయింది.

ఎత్తిపోతల పథకం ప్రధాన ఉద్దేశం

వర్షాధారమైన సిద్ధాపురం కింద పంటలు పండటం కష్టమైపోయింది. శ్రీశైలం జలాశయం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమ జిల్లాలకు, నెల్లూరు, చెన్నై ప్రాంతాలకు తాగు, సాగునీరు అందుతోంది. పక్కనే ఉన్న ఆత్మకూరు మండలానికి మాత్రం కృష్ణాజలాలు అందడం లేదు. ఈ దృష్ట్యా సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రతిపాదన ముందుకు వచ్చింది. పోతిరెడ్డిపాడు ద్వారా తెలుగుగంగ పథకంలో భాగంగా వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు చేరుకునే కృష్ణా జలాలను నల్లమల అటవీ ప్రాంతం మీదుగా 7.725 కిమీల మేరకు సుమారు 200 క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన భారీ పైపులైన్‌ల ద్వారా సిద్ధాపురం చెరువులోకి ఏటా 2టీఎంసీల నీరు ఎత్తిపోయడం దీని ఉద్దేశం. చెరువులో 0.645 టీఎంసీల నీటిసామర్థ్యం, 15మీటర్ల వెడల్పు, 5.107కిమీల పొడవుతో మట్టికట్టను బలోపేతం చేయాలని నిర్ణయించారు. 1993 నుంచి అప్పటి ఎమ్మెల్యేలు బుడ్డా వెంగళరెడ్డి, బుడ్డా సీతారామిరెడ్డి, ఏరాసు ప్రతాపరెడ్డి కృషి చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశే ఖరరెడ్డి ప్రాజెక్ట్‌ను పూర్తి చేసేందుకు చొరవ తీసుకున్నారు. 2006 ఏప్రిల్ 20న అప్పటి సీఎం వైఎస్. నల్లకాల్వ శివార్లలో శంకుస్థాపన చేశారు. రూ.89.72 కోట్ల వ్యయంతో నిర్మించడానికి ముందుకు వచ్చారు. అంచనాలు రూ.116.52కోట్లకు పెరిగాయి. చివరికి పూర్తయింది.

సిద్ధాపురం చెరువు చరిత్ర

ఒకనాటి మాజీ నేరస్థుల గ్రామంగా సిద్ధాపురం పేరుగాంచింది. దొంగతనాలు, దారి దోపిడీలు చేసే నేరస్థులను అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధాపురం గ్రామానికి తరలించింది. వారిలో ప్రవర్తన తేవడానికి కృషిచేసింది. వారికి వ్యవసాయ అవకాశం కల్పించడానికి భూములు ఇచ్చింది. 1919లో బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధాపురం చెరువు తొవ్వి సాగు నీటి సౌకర్యం కల్పించింది. నల్లమల నుంచి వర్షపు నీరు చెరువులోకి రావడానికి కాల్వ తొవ్వారు. ఈ చెరువు పరిధిలో 1000 ఎకరాల ఆయకట్టు ఉండేలా ఏర్పాటు చేసి గ్రామంలోకి తీసుకొచ్చిన వారికి జీవనోపాధి కల్పించింది. అందుకే సిద్ధాపురాన్ని సెటిల్మెంట్ విలేజ్ అని పిలుస్తారు. ఈ చెరువకు జిల్లాలోనే అతిపెద్ద చెరువుగా గుర్తింపు ఉంది. సుమారు వందేళ్ల పాటు ఆయకట్టు రైతాంగానికి సాగునీరందించింది. చెరువులో సమృద్ధిగా నీరుండే రోజుల్లో ఆయకట్టు కింద ఖరీఫ్, రబీ పంటలు పండేవి.



జలకళతో తొణికిసలాడుతున్న సిద్ధాపురం చెరువు

గ్రామాల వారిగా ఆయకట్టు వివరాలు

1. సిద్ధాపురం	2,160 ఎకరాలు
2. వెంకటాపురం	593 ఎకరాలు
3. కృష్ణాపురం	533 ఎకరాలు
4. సిద్దేపల్లి	3,956 ఎకరాలు
5. నల్లకాల్వ	3,800 ఎకరాలు
6. ఆత్మకూరు	4,504 ఎకరాలు
7. కరివేన	2,404 ఎకరాలు
8. భానుముక్కల	2,715 ఎకరాలు
9. పాములపాడు	635 ఎకరాలు
మొత్తం	21,300 ఎకరాలు



ఎత్తిపోతలకు భారీ మోటార్లు

నేడు ప్రారంభించనున్న సీఎం

ఆత్మకూరు ప్రాంత రైతుల చిరకాల స్వప్నం సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని జన్మభూమి-మాఊరు లో భాగంగా ఆదివారం సీఎం చంద్రబాబు ఆరంభించనున్నారు. వెలుగోడు బ్యాలె న్సింగ్ రిజర్వాయర్ నుంచి సిద్ధాపురం చెరువులోకి పైపులైన్ల ద్వారా నీరు చేరే ప్రాంతం వద్ద ప్రాజెక్ట్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం జలహారతి సమరిస్తారు.

● పరిశీలన

సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శనివారం పరిశీలించారు. అధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. పోలీసు అధికారులు బందోబస్తుపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు.



బందోబస్తుపై సూచనలిస్తున్న పోలీసు అధికారులు



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా


నీట్, జేఈఈ కేంద్రాలు కర్నూలులో ఏర్పాటు చేయాలి

జాతీయ స్థాయిలో నిర్వహించే మెడికల్, ఇంజనీరింగ్ ప్రవేశ అర్హత పరీక్షలు నీట్, జేఈఈ పరీక్షలకు జిల్లానుంచి దాదాపుగా 55-60 వేల మంది విద్యార్థులు హాజరు అవుతున్నారు. కర్నూలులో జేఈఈ ఆన్‌లైన్ సెంటర్ ఉందే తప్ప ఆఫ్‌లైన్ పరీక్ష కేంద్రం లేదు. చంద్రబాబు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

హంద్రీ నీవా నుంచి గాజులదిన్నెకు నీళ్లెప్పుడు?

గాజులదిన్నె జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 4.5 టీఎంసీలు. 24,372 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రధానంగా కర్నూలు నగరంతో పాటు డోన్, కృష్ణగిరి, పత్తికొండ ప్రాంతాలకు దాదాపుగా 120 గ్రామాలకు తాగునీటి వనరు. హంద్రీ నీవా కాల్వ 118 కి.మీల దగ్గర ఓ తూము ఏర్పాటు చేస్తే కృష్ణాజలాలు గ్రావిటీ ద్వారా గాజులదిన్నె జలాశ యం చేరుకుంటాయి.పనులు ఎప్పుడు పూర్తవు తాయని ప్రజలు అడుగు తున్నారు.

ఇవి పూర్తి చేస్తారా?



గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించవలసిన ప్రాంతం ఇదే..

- 106 చెరువులకు నీళ్లెప్పుడు?
- గుండ్రేవుల పూర్తి చేయాలి
- ఆర్డీఎస్ సర్వే ఓకే.. బడ్జెట్‌లో నిధులు ఇవ్వాలి
- స్టేట్ క్యాన్సర్ రిసెర్చ్ సెంటర్ ఏర్పాటు ఎప్పుడో..?
- నేడు జిల్లాకు రానున్న సీఎం చంద్రబాబు

కర్నూలు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు మరోసారి జిల్లాకు రాను న్నారు. ఆదివారం ఆత్మ కూరు దగ్గర సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ఆరంభిస్తారు. దీనివల్ల 21,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది. ఆత్మకూరు నియోజకవర్గ రైతులకు మేలు జరుగుతుంది. ఇంతవరకు బాగానే ఉంది. కానీ ఎంసీగా చంద్రబాబు ఇప్పటిదాకా చేసిన వాగ్దానాల మాటేమిటని జిల్లా ప్రజలు అడుగు తున్నారు.

ఈ మూడున్నరేళ్లలో 26 పర్యాయాలు సీఎం జిల్లాకు వచ్చారు. పట్టిసీమ వల్ల ఆదా అయిన నీటిని శ్రీశైలం ద్వారా సీమ జిల్లాకు మళ్లిస్తానని చెప్పారు. హంద్రీనీవా నుంచి 106 చెరువులకు కృష్ణా జలాలు ఎత్తిపో స్తామని చెప్పారు. దీనికి రూ.250 కోట్లు ఇస్తున్నామని అన్నారు. ఇలా ఎన్నో హామీలు ఇచ్చారు.

68 చెరువులకు కుదించారు

పత్తికొండ, డోన్, నందికొట్కూరు, పాణ్యం, ఆలూరు నియోజకవర్గాల్లో 173 గ్రామాల్లో 3.5లక్షల జానాభా దాహం తీర్చడానికి, 20వేల ఎకరాలకు సాగునీరు అందించ డానికి హంద్రీ నీవా నీటిని 106 చెరువులక మళ్లించే పథకం చేపడతామని హామీ ఇచ్చా రు. దీనికి రూ.879 కోట్లకు ప్రతిపాదనలు పంపితే కొర్రీలు పెట్టి వెనక్కి పంపారు. చివరికి రూ.551 కోట్లకు తగ్గించి పంపినా ప్రతిపాదనలను అంగీకరించలేదు. మొత్తం మీద గ్రావిటీ ద్వారా చెరువులు నింపడానికి తొలివిడతగా 68 చెరువులకు కుదించి రూ.241.40 కోట్లతో ఇటివలే ప్రతిపాదనలు పంపారు. ఇంత వరకైనా నీరిస్తారా? అని జిల్లా ప్రజలు అడుగు తున్నారు.

గుండ్రేవుల జలాశయంపై స్పష్టత ఇవ్వాలి

గుండ్రేవుల జలాశయం వల్ల కేసీ కాల్వ కింద 2.65 లక్షల ఎకరాలు, జలాశయం ఎగువన కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో గురురాఘవేంద్ర ప్రాజెక్టు, ఆయా లిఫ్టులు, పులకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 50-75 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. సుంకేసుల జలాశయం ఎగువన 20 టీఎంసీల సామర్థ్యంతో తుంగభద్ర నదిపై గుండ్రేవుల జలాశయం నిర్మాణానికి సంయుక్త రాష్ట్రంలో 2013 నవంబర్ 1న అప్పటి సీఎం కిరణ్ సర్వేకు జీవో నెం:100, రూ.51.95 కోట్లు నిధులు ఇచ్చారు. 2015లో రూ.2,500 కోట్లతో డీపీఆర్ ప్రభుత్వానికి పంపించారు. అయితే దీన్ని అంతర్‌రాష్ట్ర సమస్య అని ప్రభుత్వం పక్కన పెట్టింది. దీంతో ఈ వ్యవహారం మూలనపడింది. ప్రాజెక్టు నిర్మాణం పట్ల చిత్తశుద్ధి ఉంటే తెలంగాణతో చర్చించాలి. ఆ పనేమీ చేకుండానే అంతర్‌రాష్ట్ర సమస్య అని ఎలా చెబుతారని జిల్లా ప్రజలు అడుగుతున్నారు.

ఆర్డీఎస్ కుడి కాల్వకు నిధులు కేటాయించాలి

ఆర్డీఎస్ కుడిగట్టు కాల్వ నిర్మాణం కోసం ఇటీవల సర్వే సంస్థ డీపీఆర్ ఇచ్చింది. కోసిగి మండలం బాద్ర బొమ్మలాపురం ఆర్డీఎస్ ఆనకట్ట కర్నూలు మండలం ఉల్చాల వరకు 162.849 కి.మీలు ప్రధాన కాల్వ నిర్మిస్తారు. కోసిగి, మంత్రాలయం, నందవరం, సి.బెళగల్, గూడూరు, కర్నూలు మండలాల్లో తుంగభద్ర నదికి సమాంతరంగా నిర్మిస్తారు. ప్రధాన కాల్వ మట్టి పనులు (ఎర్త్‌వర్క్) రూ.276.37 కోట్లు, కాల్వ లు, రిజర్వాయర్ నిర్మాణాలకు అవసరమైన భూసే కరణకు రూ.265.5 కోట్లు అవసరమని నివేదించారు. డీపీఆర్ సిద్ధం కావడంతో 2018-19 బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే ఏడాదిన్నరలో పనులు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

వేదవతి ప్రాజెక్టుకు మోక్షం వచ్చేనా?

జిల్లా సరిహద్దులో ప్రవహించే వేదవతి (హగరి)నది నుంచి ఏటా 25-35 టీఎంసీల వరద జలాలు తుంగభద్ర నదిలో కలుస్తున్నాయి. అందులో 8 టీఎంసీలు వినియోగించుకొని హాలహర్వి మండలం గూళ్యం సమీపంలో ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ప్రాథమిక సర్వే చేశారు. కేడబ్ల్యుడీటీ అవార్డు ప్రకారం నీటి కేటాయింపులకు ఎలాంటి ఇబ్బందులు లేదు. 32 కి.మీలు పైపులైన్ నిర్మించి.. హాలహర్వి, ఆలూరు మండలం మొళగవల్లి దగ్గర రెండు జలాశయాలు నిర్మించాలి. ఇందు కోసం రూ.650 కోట్లకుపైగా నిధులు అవసరమని ప్రతిపాదన. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే లక్ష ఎకరాలకు సాగునీరు, 196 గ్రామాలకు తాగునీటి సమస్య శాశ్వతంగా తీరుతోంది. దీనిపై నోటి మాట హామీ తప్ప సీఎం చేసిందేమీ లేదు.

స్టేట్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటయ్యేనా?

కర్నూలు సర్వజన వైద్యాశాలలో రాష్ట్రస్థాయి క్యాన్సర్ రిసెర్చ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విభజన చట్టంలో చేర్చారు. ఈ కేంద్రం కోసం రూ.120 కోట్లు కూడా కేటాయించింది. మూడున్నరేళ్లు కావస్తున్నా అతీగతి లేదు. ఈ సెంటర్‌ను విజయవాడకు తరలి పోతుందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల రూ.90 కోట్లు మంజూరు చేస్తూ జీవో విడదలైందనే వార్త వచ్చింది. కానీ పనులు ఏమీ నేల మీదికి రాలేదు.

వచ్చే విద్యా సంవత్సరంలోనైనా తరగతులు మొదలయ్యేనా..!

రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా కర్నూలులో నిట్ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. ఆ తరువాత ఏం జరిగిందో అధికారులకే ఎరుక.. ఆ కళాశాల స్థానంలో ట్రిపుల్ ఐటీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. నవ్యాంధ్రకు కేంద్రం కేటాయించిన 11 జాతీయ విద్యా సంస్థల్లో ఇది ఒకటి. 10 కళాశాలలకు ఆయా జిల్లాలో తాత్కాలిక భవనాల్లోనే నెలకొల్పారు. కర్నూలు ట్రిపుల్ ఐటీ కళాశాలను మాత్రం తమిళనాడులోని కాంచిపురంలో నడుపుతున్నారు. మూడే ళ్లుగా ఇదే పరిస్థితి. నగర సమీపంలో కొట్టం ఇంజనీరింగ్ కళాశాలలో తాత్కాలికంగా ట్రిపుల్ ఐటీ కళాశాల ఏర్పా టుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ కమిటీ అనుమతి ఇచ్చినా అధికారులు స్పందించలేదు. జగనాథగట్టు దగ్గర 150 ఎకరాలు స్థలం ఇచ్చారు. రూ.85 కోట్లతో తరగతి గదులు, పరిపాలన భవనం, ల్యాబులు నిర్మించారు. హాస్టల్ గదులు నిర్మించాల్సి ఉంది. ఈ ఏడాదైనా తరగతలు ప్రారంభమ వుతాయా? అని జిల్లా ప్రజలు ఎదురు చూస్తున్నారు.

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హామ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హామ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాపులంటారు. గ్రాపుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌పై బర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
a) Who is the speaker of these lines ?
Ans: Mr. Henry slater
b) Whom does 'they' denote?
Ans: Elizabeth and Ben Jordan
c) Why did the speaker doubt about their arrival ?
Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier

2) They'll Stretch, won't they?
a) Who is the speaker ?
Ans: Mrs.Slater
b) Who are these words addressed ?
Ans: Mr. Slater
c) What does 'they' denote ?
Ans: Abel's slippers

3) What are they coming for? They have not been here for ages.
a) What does 'for ages' mean?
Ans: for so long
b) 'They refer to ? '
Ans: Mr and Mrs Jordan

4) Are you planning to pinch it ?
a) Who is the speaker ?
Ans: Victoria
b)It refers to _______?
Ans: Abel's bureau

5) I told him to put them on to stretch them; they were that new and hard
a) Which phrase gives the meaning to wear ?
Ans: put on
b) Who is the speaker ?
Ans: Amelia Slater
c) Who had to put them on?
Ans: Mr. Slater

6) Oh, grandpa, I'm so glad your are not dead!
a) Who said this ?
Ans: Victoria
b) Why was the speaker happy?
Ans: Because her grandpa was not dead
c) Why was it assumed that grandpa was dead?
Ans: Because grandpa was not moving

7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
a) Who shared the things between them?
Ans: Amelia ad Elizabeth
b) Why did they share things?
Ans: Because they thought that their father died
c) Whose mother died ?
Ans: The mother of Amelia and Elizabeth

8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
a) Who is the speaker ?
Ans: The potter
b) Whom did he want to catch ?
Ans: The donkey
c) What did he want to do with him?
Ans: He wanted to tie him up under the tree all night

9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
a) Who is tall ?
Ans: The horse
b) Why did the potter sigh ?
Ans: Because he found that the horse was tall and he couldn't climb it.

10) "Look how humble he is !" they said to each other
a) Who does 'they' refer to ?
Ans: People
b) Who is humble ?
Ans: The Potter
c) Why did they think that he is humble?
Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of
Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
She hasn't come her for ages
4) Set foot : Enter
He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
They get their eye on money
7) Give away : Give without expecting anything in return
He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
Her might is nothing short of a lion's
10) For certain : Surely
For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.
ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.
అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.
ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్
కాల వ్యవధి: మూడు సంవత్సరాలు
ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.
విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.
అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.
చివరి తేదీ: 2018 జనవరి 25
చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.
ఇమెయిల్: fellowship.ncri@gmail.com
వెబ్‌సైట్: http://www.ncri.in/

ఆళ్లగడ్డ టౌన్

9 నుంచి కల్యాణ మహోత్సవం

చాగలమర్రి, జనవరి 6: మండల కేంద్రంలోని శివరామానంద ఆశ్రమంలో ఈనెల 9 నుంచి రాధా కృష్ణస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకు శివయ్య తెలిపారు. 9వ తే విఘ్నేశ్వర పూజ, భజన కార్యక్రమాలు, మహా మంగళహారతి ఉంటాయని తెలిపారు. 10న మౌంజి బంధనం, ఎదురుకోల, రాధాకృష్ణస్వామి వార్ల కల్యాణ మహోత్సవం ఉంటుందని ఆయన తెలిపారు. స్వామి వారి కల్యాణంలో భక్తులు పాల్గొనాలని నిర్వాహకుడు శివయ్య కోరారు.

రేపు ఉరుసు

చాగలమర్రి, జనవరి 6: మండల కేంద్రంలోని మల్లెవేముల రహదారిలో ఉన్న దస్తగిరిస్వామి దర్గా వద్ద ఈనెల 8న ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 8న గొప్ప ఖవాలి పోటీలు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఉరుసు మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

గుట్టకొండ లక్ష్మీనరసింహుడికి ప్రత్యేక పూజలు

రుద్రవరం, జనవరి 6: నల్లమల తీరంలో కొలువుదీరిన గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం ధనుర్మాస పూజలు చేశారు. వేద పండితులు విశ్వనాథ్‌శర్మ లక్ష్మీనరసింహస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించి వేద మంత్రోచ్ఛరణల మధ్య పూజలు చేశారు. లక్ష్మీనరసింహస్వామికి డోన్‌కు చెందిన పలువురు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. తువ్వపల్లె, రుద్రవరం, లింగందిన్నె, నాగులవరం గ్రామాల భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పండితులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

'వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వద్దు'

చాగలమర్రి, జనవరి 6: వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని మండల ప్రభుత్వ వైద్యాధికారి మల్లికార్జున్‌రెడ్డి సూచించారు. మల్లెవేముల గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వివిధ రకాల వైద్య పరీక్షలు జరిపి మందులను పంపిణీ చేశారు. వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే టీడీపీ లక్ష్యం: మంత్రి

ఆళ్లగడ్డ, జనవరి 6: ప్రజల సంక్షేమం కోసమే టీడీపీ పని చేస్తోందని మంత్రి అఖిలప్రియ అన్నారు. పట్టణంలోని ఆమె స్వగృహంలో రుద్రవరం మండలంలోని ఎల్లావత్తుల గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఆర్.నాగులవరం గ్రామ టీడీపీ నాయకుడు గంధం భాస్కర్‌రెడ్డి, రుద్రవరం సర్పంచు పుల్లయ్యల ఆధ్వర్యంలో శనివారం చేరారు. ఈ సందర్భంగా మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. గ్రామాల్లోని టీడీపీ నాయకులు సంక్షేమ ఫలాలను వారికి అందించటంలో కృషి చేస్తున్నారన్నారు. టీడీపీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆమె అన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల టీడీపీ అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు 2కే రన్‌ను ప్రారంభించనున్న మంత్రి

ఆళ్లగడ్డ, జనవరి 6: పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో ఆదివారం 2కే రన్ కార్యక్రమాన్ని మంత్రి అఖిలప్రియ ప్రారంభించనున్నారని మార్కెట్‌యార్డ్ చైర్మన్ బీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 7 గంటలకు ప్రారంభించిన అనంతరం 2కే రన్ నగర పంచాయతీ కార్యాలయం వరకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు, యువకులు పాల్గొనాలని కోరారు.

చాగలమర్రిలో..

మండల కేంద్రంలో జన్మభూమి సందర్భంగా ఆదివారం 5కే రన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాణెమ్మ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ 40వ జాతీయ రహదారి సమీపంలోని పీఎస్ దాబా నుంచి ఎస్ఎస్ దాబా వరకు పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

'సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి'

ఆళ్లగడ్డ, జనవరి 6: ఉపాధ్యాయినులు సావిత్రీబాయిఫూలేని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్టీయూ నియోజకవర్గ మహిళా కార్యదర్శి స్వరూపరాణి, మండల అధ్యక్షురాలు కె.మద్దమ్మ అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయిఫూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బాలికల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు హేమలత, విశ్వరూపనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మిని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు రాధిక, చెన్నకేశ్వరి, పుష్పరాజ్యం, ఎస్టీయూ సంఘం నాయకులు శ్రీనివాసులు, వెంకటరాముడు, నారాయణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న ఎస్టీయూ నాయకులు

చెన్నకేశవ స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు

చాగలమర్రి, జనవరి 6: ధనుర్మాసం సందర్భంగా మల్లెవేముల గ్రామ సమీపంలోని వెల్లాల క్షేత్రంలో శనివారం చెన్నకేశవ, శ్రీదేవి, భూదేవి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. వేద పండితులు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. సంజీవరాయస్వామికి విశేష పూజలు నిర్వహించారు. అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఈవో మద్దిలేటి, ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి సీఎం కృషి

మార్కెట్‌యార్డు చైర్మన్ బీవీ రామిరెడ్డి

ఆళ్లగడ్డ, జనవరి 6: రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీవీ రామిరెడ్డి అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని 5 మండలాల రైతులకు లక్ష్యానికి మించి రైతుబంధు పథకం రుణాలు ఇస్తామని, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మార్కెట్ కమిటీలో కోల్డు స్టోరేజ్ గోదాము నిర్మాణానికి రూ. 5 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, గోదాము నిర్మాణాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అఖిలప్రియల సహకారంతో సాధిస్తామని చెప్పారు. సమావేశంలో మార్కెట్ కమిటీ పర్యవేక్షకుడు జయ ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీవీ రామిరెడ్డి

'ఎర్రచందనం అక్రమ రవాణాపై నిఘా'

చాగలమర్రి, జనవరి 6: ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామని నంద్యాల డీఎఫ్‌వో శివప్రసాద్ తెలిపారు. శనివారం చాగలమర్రి గ్రామంలో ఆయన మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో 22 వేల హెక్టార్లలో ఎర్రచందనం విస్తీర్ణం ఉందని తెలిపారు. 6 బీట్లలో ఎర్రచందనం మొక్కలు ఉన్నాయని, వాటికి జియో ట్యాగింగ్ చేశామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా రుద్రవరం సెక్షన్ పరిధిలో తగ్గుముఖం పట్టిందన్నారు. 6 చోట్ల బేస్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధిహామీ పథకం ద్వారా కందకాలు, ట్రెంచ్ పనులు చేస్తున్నామని అన్నారు. అటవీ భూభాగాన్ని గుర్తించి ట్రెంచ్‌లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అడవి పందుల దాడులను అరికట్టేందుకు బయో కాస్టింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పంట పొలాలలో కృష్ణ జింకలు పంటలను నాశనం చేసినట్లు రైతులు తమ దృష్టికి తెస్తే పరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌వో కిషోర్‌కుమార్, ఎఫ్‌బీవో ప్రతాప్ పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

చాగలమర్రి, జనవరి 6: చాగలమర్రి గ్రామంలో 9వ చౌక దుకాణంలో సంక్రాంతి కానుకలను కార్డుదారులకు పంపిణీ చేశారు. చిన్నమకానం, గంగమ్మ వీధి నందుగల చౌక దుకాణాల్లో సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్వర్‌బాషా, టీడీపీ గ్రామ కన్వీనర్ అమీర్, ఉపాధ్యక్షుడు ఖాజారసూల్, టీడీపీ నాయకులు గుత్తి నరసింహులు, మాబాషా, గంగుల ప్రతాప్, మాజీ జడ్పీటీసీ రామసుబ్బయ్య, శ్యాబుల్, రమణయ్య, మక్బూల్, అబ్దుల్లా, నాగూర్‌వలి, ఇమామ్‌హుస్సేన్, బుర్రానుద్దీన్ పాల్గొన్నారు.



పంపిణీ చేస్తున్న నాయకులు

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
భవాని:	హలో!
శ్రీరామ మినీ:	ప్రాజెక్ట్ జెడ్
ఏవీ:	ఒక్క క్షణం
లక్ష్మీప్రసన్న:	తొలి పరిచయం
రామలక్ష్మి:	కంత్రీస్

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోటా	10
వంకాయలు	30
బంగాళాదుంప	20
మట్టికాయలు	40
బీన్స్	40
కాకరకాయలు	40
క్యాలీఫ్లవర్	30
బెండకాయలు	40
క్యారెట్	40
క్యాబేజీ	30
ముల్లంగి	40
బీరకాయలు	30
దొండకాయలు	30
బీట్‌రూట్	30
పచ్చిమిర్చి	30
ఉల్లిగడ్డలు	40
చిక్కుడు కాయలు	40
అల్లం	85

మహిళలకు క్రీడా పోటీలు

ఉయ్యాలవాడ, జనవరి 6: మండలంలోని ఇంజేడు గ్రామంలో శనివారం మహిళలకు ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహించారు. వెలుగు ఏపీఎం గురుస్వామి ఆధ్వర్యంలో సర్పంచ్ రామేశ్వరమ్మ అధ్యక్షతన ఈ క్రీడలు ఏర్పాటు చేశామని ఎంపీఈవో శివ తెలిపారు. మ్యూజికల్ చెయిర్స్, బాక్సుల్లో బాల్స్ వేయటం, నోట్లో స్పూన్ల సాయంతో నిమ్మ పండ్లను తీసుకెళ్లటం తదితర ఆటల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి, పొదుపు మహిళలు పాల్గొన్నారు.



పోటీల్లో పాల్గొన్న మహిళలు

'క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తు'

చాగలమర్రి, జనవరి 6: విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వాసవీ ఎయిడెడ్ కళాశాల కరస్పాండెంట్ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. 39వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు బహుమతులను గౌరవాధ్యక్షుడు మురికి వేణుగోపాల్, కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఉత్తమ తెలుగు అధ్యాపకుడు కృష్ణమూర్తిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యా సమాజం అధ్యక్షుడు రమణయ్య, ఉపాధ్యక్షుడు మదనపల్లె సత్యనారాయణమూర్తి, ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ భగవాన్, రామసుబ్బారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూమా జయంతి వేడుకలకు తరలిరండి: మంత్రి

ఆళ్లగడ్డ, జనవరి 6: దివంగత ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి 54వ జయంతి వేడుకలకు నంద్యాల, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లోని నాయకులు, కార్యకర్తలు, బంధువులు, శ్రేయోభిలాషులు తరలి రావాలని మంత్రి అఖిలప్రియ, నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి కోరారు. పట్టణంలోని శోభా ఘాట్‌లో ఈనెల 8న జయంతి వేడుకలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

5 వేల వినతులు

» నియోజకవర్గంలో కొనసాగుతున్న జన్మభూమి మా ఊరు



మల్లేవేముల జన్మభూమి సభలో చంద్రన్న బీమా పత్రాల పంపిణీ

ఆళ్లగడ్డ, జనవరి 6: నియోజకవర్గంలోని 6 మండలాల నుంచి జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఇప్పటి వరకు 5వేల వినతులు ప్రజల నుంచి వచ్చినట్లు అధికారులు తెలిపారు. 5వ రోజు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ మండలంలోని యాదవాడ, ఒబులంపల్లె గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించినట్లు నోడల్ అధికారి వెంకటరమణ శర్మ శనివారం చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాముడు, తహసీల్దార్ లక్ష్మీదేవి, ఈవోపీఆర్డీ మధుసూదనరెడ్డి, ఏవో ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ఎంఈవో శోభావివేకవతి, ఏపీవో నర్శిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో..

ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని నంద్యాల పార్లమెంట్ టీడీపీ పరిశీలకుడు గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. శనివారం మల్లేవేముల, గొట్లూరు గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఆళ్లగడ్డ అసెంబ్లీ పరిశీలకుడు శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనను ప్రవేశ పెట్టిందని అన్నారు. దీని ద్వారా సమస్యలు చాలా వరకు పరిష్కారం అవుతున్నాయన్నారు. చంద్రన్న రేషన్ కార్డులు, పెట్టుబడి నిధి పత్రాలు, ఉపకార వేతనాలు, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ వర్కర్ల ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో సర్పంచ్ దామోదరమ్మ, ఎంపీపీ భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ నాగమ్మ, నోడల్ అధికారి సంజీవరాజు, ఎంపీడీవో రాణెమ్మ, తహసీల్దార్ మాలకొండయ్య, ఈవోపీఆర్డి సుబ్బారెడ్డి, ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి, ఏపీవో రామసుబ్బయ్య, ఏసీడీపీవో సావిత్రి, సూపర్‌వైజర్లు పద్మావతి, హసనమ్మ, ఎస్‌వో కిషోర్‌కుమార్, ఏఈలు సిద్ధారెడ్డి, కొండారెడ్డి, సత్యనారాయణమూర్తి, పశువైద్యాధికారి పుల్లయ్య, హెచ్‌ఎం పార్వతమ్మ, కార్యదర్శి దస్తగిరి, వీఆర్వో హరినాథ్, ఎంపీటీసీ సరోజమ్మ, సర్పంచు నర్సమ్మ, టీడీపీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, స్వామిరెడ్డి, పుల్లయ్య, ఖాదర్‌బాషా, దస్తగిరిరెడ్డి, ప్రతాపరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రుద్రవరంలో..

జన్మభూమి-మాఊరు గ్రామసభలు నరసాపురం, ముత్తలూరు గ్రామాల్లో సర్పంచ్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, బాల లింగమ్మ అధ్యక్షతన జరిగాయి. ఎంపీడీవో నీరజ ప్రతిజ్ఞ చేయించి సీఎం సందేశం చదివి వినిపించారు. నరసాపురం గ్రామంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ రాణెమ్మ మాట్లాడుతుండగా అడవికి వెళ్లి ముళ్ల కర్రలు తెచ్చుకుంటుంటే అడ్డుకుంటున్నారని స్థానికులు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివిధ శాఖల అధికారులు వివరించారు. నరసాపురం గ్రామంలో నోడల్ ఆఫీసర్ సోమశివారెడ్డి, తహసీల్దార్ శివరాముడు, సర్పంచ్ లక్ష్మీప్రసాదురెడ్డి, ముత్తలూరులో సర్పంచ్ బాల లింగమ్మ, అధికారులు చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు, పింఛన్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈలు చంద్రశేఖర్, రాజారమువర్మ, మదన మోహన్, రామకృష్ణనాయక్, ఏపీఎం వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ సుశీల, ఎంఈవో హుస్సేన్ సాహెబ్, వీఆర్వోలు రామకృష్ణ, శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దార్ జార్జీ, ఈవోపీఆర్డీ రామకృష్ణవేణి, బీమా మిత్ర శిరీష, ఎంపీహెచ్‌ఈవో గ్లోరి హెప్సిబా తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి కుటుంబానికి సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్నామని తహసీల్దార్ మోజస్ ప్రసన్ తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం కాకరవాడ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు, గర్భిణిలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఉసేన్‌వలి ప్రమాదవశాత్తు మరణించడంతో అతడి భార్య చాంద్‌బీకి రూ.5 లక్షల చంద్రన్న బీమా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్‌కుమార్, ఎంఈవో రఘురామిరెడ్డి, టీడీపీ అధ్యక్షుడు కూడాల నారాయణరెడ్డి, సర్పంచ్‌సుబ్బారెడ్డి, దండె ఆదినారాయణరెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

దొర్నిపాడులో..

గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించటం జరుగుతోందని మిల్క్‌డైరీ ఛైర్మన్ భూమా నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని అమ్మిరెడ్డినగర్, అర్జునాపురం గ్రామాల్లో సర్పంచులు లక్ష్మీనర్సమ్మ, గుర్రెడ్డి ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే అధికారులు ప్రజల వద్దకే రావటం జరుగుతుందన్నారు. అనంతరం రైతులకు పవర్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ పరికరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాతమ్మ, తహసీల్దార్ తిరుపతిసాయి, ఎంఈవో మనోహర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీష్, హౌసింగ్ ఏఈ రామాంజనేయరెడ్డి, ఏవో కల్యాణ్‌కుమార్, విద్యుత్ సబ్‌ఇంజనీర్ ప్రసాద్‌రెడ్డి, ఆర్ఐ లక్ష్మీబాయి, ఏపీవో రాముడు, ఏపీఎం తిప్పన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



కాకరవాడలో సంక్రాంతి కానుకల పంపిణీ



ముత్తలూరులో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో నీరజ



ఒబులంపల్లెలో గర్భిణిలకు సీమంతం చేస్తున్న అధికారులు

‘అవగాహన కల్పించేందుకు సాధికార మిత్రలు’

ఉయ్యాలవాడ, జనవరి 6: సాధికార మిత్రలు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తారని ఏపీఎం గురుస్వామి తెలిపారు. 35 కుటుంబాలకు కలిపి ఒక సాధికార మిత్ర చొప్పున మండలంలో 830 మంది సాధికార మిత్రలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. సాధికార మిత్రలు మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు.

600 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం

రుద్రవరం, జనవరి 6: నల్లమల అటవీలో శనివారం ఆళ్లగడ్డ ఎక్సైజ్ సిబ్బంది సీఐ చంద్రహాస్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 600 లీటర్ల నాటుసారా ధ్వంసం చేశారు. నాటుసారా బట్టీల వద్ద ఉన్న ప్లాస్టిక్ డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నామని చంద్రహాస్ తెలిపారు. రుద్రవరం మండలంలోని బాలస్వామి బావి తండాకు చెందిన వారు నాటుసారా తయారు చేస్తున్నట్లు గుర్తించామని చెప్పారు.



నాటుసారా ధ్వంసం చేసిన డ్రమ్ములతో పోలీసులు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎంపీపీ



రైతు రథ చక్రం పంపిణీ చేస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

చాగలమర్రి, జనవరి 6: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ భాగ్యలక్ష్మి అన్నారు. మల్లేవేముల గ్రామంలో శనివారం రెండు రైతు రథ చక్రాలను పంపిణీ చేశారు. భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటోందన్నారు. కార్యక్రమంలో జన్మభూమి పరిశీలకుడు గోవర్ధన్‌రెడ్డి, శివప్రసాద్, సర్పంచ్ దామోదరమ్మ, జడ్పీటీసీ నాగమ్మ, నోడల్ అధికారి సంజీవరాజు, టీడీపీ నాయకులు పుల్లయ్య, స్వామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఏవో పవన్, ఏఈవోలు నరసింహ, హసీన తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి పూజలు

రుద్రవరం, జనవరి 6: కొండమాయపల్లె, వెలగలపల్లె, రుద్రవరం గ్రామాల సమీపంలోని వాసాపురం వెంకటేశ్వరస్వామికి భక్తులు శనివారం పూజలు చేశారు. వేద పండితులు వారణాసి గోపీశర్మ వేద మంత్రోచ్చరణల మధ్య పూజలు ప్రారంభించారు.

నక్కలదిన్నెలో అధికారులు

రుద్రవరం, జనవరి 6: నక్కలదిన్నె గ్రామంలోని దళిత కాలనీని శనివారం తహసీల్దార్ శివరాముడు సందర్శించారు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రామకృష్ణవేణి పాల్గొన్నారు.

ఉపాధి కల్పిస్తాం: ఎంపీడీవో

ఉపాధిహామీ పథకం కింద కూలీ పని కల్పిస్తామని ఎంపీడీవో నీరజ అన్నారు. శనివారం నక్కలదిన్నె గ్రామంలో దళితులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో వెంకటేశ్వర్లు, టీఏ రవిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

రుద్రవరం, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఆనందలహరి పాఠశాలలుగా ఎంపిక చేసింది. శనివారం మండలంలోని నరసాపురం, స్పెషల్ పాఠశాలను నోడల్ ఆఫీసర్ సోమశివారెడ్డి, తహసీల్దార్ శివరాముడు సందర్శించారు. పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన పోస్టర్లను, విద్య పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో హుస్సేన్ సాహెబ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

రుద్రవరం, జనవరి 6: మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు తరలి వచ్చి వివిధ రకాల ముగ్గులు వేసి వాటికి రంగుల అద్ది తమ ప్రతిభను కనబరిచారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు మైనర్ ఇరిగేషన్ ఏఈ చంద్రశేఖర్ బహుమతులు ప్రదానం చేశారు.

బహుమతి ప్రదానం

చాగలమర్రి, జనవరి 6: మండలంలోని చిన్నవంగలి ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు సంక్రాంతి పండుగ ముందస్తుగా పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు దస్తగిరమ్మ, సుజాత, భాగ్యలక్ష్మి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ అజరయ్యబాబు, తహసీల్దార్ మాలకొండయ్య బహుమతులను పంపిణీ చేశారు. ముగ్గుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. శివప్పప్ప, లక్ష్మీ శిరీషకు ప్రత్యేక బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పాములేటి, హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

రుద్రవరం, జనవరి 6: నాగులవరంలోని అంగన్‌వాడీ కేంద్రానికి సర్పంచ్ సుభద్ర 25 ప్లేట్లు, 25 గ్లాసులను అంగన్‌వాడీ ఆయాకు అందజేశారు. కార్యక్రమంలో సోమశివారెడ్డి, సుశీల, మల్లేశప్ప, వెంకటయ్య, లక్ష్మీదేవి, బాల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేలపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'వ్యవసాయానికి పగటిపూట
విద్యుత్ సరఫరాకు చర్యలు'



కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న విద్యుత్ ఉద్యోగులు

కర్నూలు(రాజ్‌విహార్), జనవరి 6: ఏపీ ఎస్‌పీడీసీఎల్ పరిధిలోని 8 జిల్లాల్లో వ్యవసాయానికి పగటిపూట విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డైరెక్టర్ పుల్లారెడ్డి తెలిపారు. ఆయన తిరుపతి నుంచి సిబ్బందితో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందుకు అవసరమైన విద్యుత్ సామగ్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్ఈ భార్గవ రాముడు సమాధానమిస్తూ ట్రాన్స్‌ఫార్మర్స్, 33కేవీ, 11కేవీ ఫీడర్లను వేరే చేస్తే విద్యుత్ ఇవ్వడానికి వీలుంటుందన్నారు. దీనికోసం ఇప్పటికే ఇండెంట్ పెట్టామన్నారు. రెవెన్యూ కలెక్షన్ల లక్ష్యాలను అధిగమించాలని, హెచ్‌టీ కలెక్షన్లకు సంబంధించి 5వ తేదీ లోగా స్పాట్ బిల్లింగ్ చేయాలని డైరెక్టర్ సూచించారు. అదనపు లోడుకు డిపాజిట్లు వసూలు చేయాలన్నారు. ఎస్ఏవో మాతృనాయక్ ఎల్‌టీ సర్వీసు పరిధిలో రూ. 1.59 కోట్లకు రూ. 67 లక్షలు ప్రభుత్వ శాఖల బకాయిలున్నాయన్నారు. హెచ్‌టీ సర్వీసులకు సంబంధించి రూ. 51 కోట్లకు గాను రూ. 36 కోట్ల హంద్రీనీవా, రూ. 16 కోట్లు ఆ ల్యాలీస్ నుంచి రావాలన్నారు. పుల్లారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం తగ్గించాలని, విద్యుత్ నష్టం, విద్యుత్ చౌర్యం, అరికట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఈఈ సాదిక్, శ్రీనివాస్, ఏవోలు బాషా మురళి, మల్లికార్జున, విన్సెంట్ పాల్గొన్నారు.

'సీపీఎం జిల్లా మహాసభలను
జయప్రదం చేయండి'

కర్నూలు(సి.క్యాంప్), జనవరి 6: ఆలూరులో జరిగే 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాటాడుతూ కర్నూలు పశ్చిమ ప్రాంతాలు నిత్యం కరువుతో అల్లాడుతున్నారని సాగు, తాగునీరు లేక ఆలూరు, పత్తికొండ మండలాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీటిని ఆలూరుకు బ్రాంచ్ కెనాల్‌కు మళ్లించేందుకు రూ. 2 కోట్లు నిధులు విడుదల చేశామని చెబుతున్నా నేటికి పనులు చేపట్టలేదని పేర్కొన్నారు. హగిరి నుంచి 50 టీఎంసీలు వృథాగా కృష్ణా నదిలో కలుస్తున్నా అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని విమర్శించారు. వేదావతి ప్రాజెక్టు నిర్మాణం చేపడుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు నేటికి దాని నిర్మాణం చేపట్టలేదన్నారు. నగర డోనా దగ్గర రిజర్వాయర్ నిర్మిస్తే చుట్టుపక్కల 14 గ్రామాలకు తాగు, సాగునీరు అందుతుందని ప్రభుత్వానికి సూచించినా ప్రయోజనం లేదన్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని ఎయిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ కార్యదర్శి వర్గసభ్యులు రామాంజనేయులు పాల్గొన్నారు.

నేడు 5కే రన్

కర్నూలు (కలెక్టరేట్) జనవరి 6 : ఐదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5కే రన్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. రన్ ఆదివారం ఉదయం 7.30 గంటలకు సీక్యాంప్ నుంచి ప్రారంభమౌతుందన్నారు.నగరవాసులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోండి: డీఎంఅండ్‌హెచ్‌వో

జిల్లాలో జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌వో డా.నరసింహులు ఓ ప్రకటనలో తెలిపారు. చిన్న పిల్లలకు అన్ని రకాల వ్యాధినిరోధక టీకాలను ఉచితంగా వేస్తున్నామని పేర్కొన్నారు. చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలన్నారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

పంట	వచ్చింది	కనిష్ఠం	గరిష్ఠం
వేరుశనగ	533	2402	4083
పొద్దుతిరుగుడు	6	1709	2188
ఆముదం	222	3209	3887
ఉల్లి	363	2870	3940
ఎండుమిర్చి	27	1400	7200
శనగలు	9	4030	4142
కందులు	88	4062	4412
మొక్కజొన్న	109	1049	1235

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	6236	3600	5351
వేరుశనగ	528	2120	4059
ఆముదం	156	3526	3890
పొద్దుతిరుగుడు	24	2811	2901

డిపోలకు అదనపు బస్సులు

● సంక్రాంతికి మరిన్ని పెంచే అవకాశం

కర్నూలు(రూరల్), జనవరి 6: సంక్రాంతి పండుగ సందర్భంగా కర్నూలు రీజియన్ పరిధిలో అన్ని డిపోలకు స్పెషల్ బస్సులు కేటాయించారు. కర్నూలు-1 డిపోకు 70, కర్నూలు-2కి 65, నంద్యాల డిపోకు 51, ఆదోని డిపోకు 50, ఎమ్మిగనూరు44, డోన్‌కు 17, ఆళ్లగడ్డకు 27, బనగానపల్లెకు 33, కోవెలకుంట్లకు 29, నందికొట్కూరుకు 21, ఆత్మకూరు డిపోకు 33 అదనపు బస్సులు కేటాయించారు. ప్రయాణికుల రద్దీని బట్టి బస్సులు సంఖ్య పెంచే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని డిపోల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు 450 స్పెషల్ బస్సులను సిద్ధంగా ఉంచారు. వీటిని 9 నుంచి 18వ తేదీ వరకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విజయవాడ, తిరుపతి, అనంతపురం, నెల్లూరు, కడపకు వీటిని తిప్పనున్నారు.

అహోబిలంలో జిల్లా జడ్జి పూజలు

ఆళ్లగడ్డ, జనవరి 6: అహోబిల లక్ష్మీనరసింహస్వామిని జిల్లా జడ్జి అనుపమా చక్రవర్తి శనివారం దర్శించుకున్నారు. ఆలయ వేద పండితులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎగువ, దిగువ అహోబిలాల్లో వేద పండితులు అమ్మవారికి విశేష పూజలను నిర్వహించారు. అంతకుముందు అదనపు కోర్టును పరిశీలించారు. కోర్టును సాధించేందుకు ఆళ్లగడ్డ బార్ అసోషియేషన్ చేసిన కృషి అభినందనీయమన్నారు.

జిల్లా జడ్జి వెంట సీనియర్ సివిల్ జడ్జి నరేష్, జూనియర్‌సివిల్ జడ్జి దివాకర్, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శి పడకండ్ల మల్లికార్జున్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు రమణయ్య, సీనియర్ న్యాయవాధి నీలకంఠం, మాజీ ఉపాధ్యక్షుడు షడ్రక్, న్యాయవాదులు సుబ్బరామిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సరిత, శివప్రసాద్‌రావు ఉన్నారు.

అన్నదాన, గోసంరక్షణ పథకాలకు
రూ.2.10 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న భక్తులు

శ్రీశైలం, జనవరి 6: శ్రీశైలదేవస్థానం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల నిత్యాన్నదాన, గోసంరక్షణ పథకాలకు హైదరా బాద్‌కు చెందిన పెండెం రవికాంత్ అనే భక్తుడు రూ.2.10లక్షలు విరాళం సమర్పించారు. రవికాంత్ శనివారం స్వామి అమ్మవార్ల సేవానంతరం కుటుంబ సభ్యులతో కలిసి విరాళాన్ని దేవస్థాన డోనేషన్ కార్యాలయ అధికారి మధుసూదన్‌రెడ్డికి అందజేశారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కర్నూలు (కల్చరల్), జనవరి 6 : నగరంలోని సెయింట్ మేరీస్ బాలుర ఉన్నత పాఠశాల (చిన్నపార్కు ఎదుట)లో ఆదివారం ఉదయం 10 గంటలకు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధి విశ్వనాథ్ తెలిపారు. ఆ పాఠశాలలో 1993-94వ సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు 24 ఏళ్ల తర్వాత తమకు విద్య, నైతిక విలువలు, జీవిత పాఠాలు బోధించి, క్రమశిక్షణతో ఎదిగేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బందిని సన్మానిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పూర్వ విద్యార్థులంతా తమ కుటుంబ సభ్యులతో సమావేశానికి హాజరు కావాలని విశ్వనాథ్ కోరారు.

25వ రోజు కొనసాగిన తవ్వకాలు

పత్తికొండ/తుగ్గలి: చెన్నంపల్లి కోటలో ప్రభుత్వం చేపట్టిన గుప్తనిధుల తవ్వకాలు 25వ రోజు కొనసాగాయి. శనివారం ఉదయం ఆర్డీవో ఓబులేసు ఆధ్వర్యంలో ఐదుగురు కూలీలు తవ్వకాల ప్రాంతంలో రాళ్లను ఎత్తివేశారు. మధ్యాహ్నం వరకు పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో నిక్షేపాలను గుర్తించే యంత్రాలు కోట ప్రాంతానికి చేరుకోనున్నాయన్నారు. యంత్రాల ద్వారా పరీక్షించిన తర్వాత తవ్వకాలు వేగవంతం చేస్తామన్నారు.

కర్నూలు సినిమా గైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: జవాన్, హలో, ఖాకీ, టైగర్, ఎంసీఎ, **శ్రీరామ:** హలో, **రాజ్:** ఎంసీఎ, **వెంకటేష్ కాంప్లెక్స్:** రాజుగారి గది 2, మహానుభావుడు, జై లవకుశ, **భరత్ కాంప్లెక్స్:** మళ్లీ రావా, హలో, టెన్ **విక్టరీ:** రాజా ది గ్రేట్



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మ్యాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.



అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి

9
7 2
5 7 6
4 6 ? 8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి



sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)

జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి




జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



అప్పుడెప్పుడో అమ్మానాన్నతో వచ్చా..

- శ్రీశైలాన్ని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతాం
- ఇప్పటికే రూ.42కోట్ల కేంద్రం నిధులు
- మరో రూ.100 కోట్ల ప్రతిపాదనలు: మంత్రి అఖిలప్రియ

శ్రీశైలం, జనవరి 6: మల్లన్న దర్శనానికి అప్పుడప్పుడో.. తొమ్మిదేళ్ల క్రితం అమ్మానాన్నలతో వచ్చా... ఇప్పుడు మంత్రి హోదాలో శ్రీశైలం వచ్చానని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అఖిలప్రియ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మల్లన్న గర్భాలయంలోని నందీశ్వరుడి చెవిలో తల్లిదండ్రుల హామీలు, ప్రభుత్వం తనపై ఉంచిన పార్లమెంటరీ ఇన్‌చార్జి బాధ్యతలు నేరవేర్చేలా చూడాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. శనివారం ఆమె భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల సేవానతరం మీడియాతో మాట్లాడారు. శ్రీశైలాన్ని తితిదే తరహాలో సాంకేతిక పరమైన పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటికే కేంద్రం రూ.42కోట్ల నిధులు మంజూరు చేసిందని, రాయలసీమ సర్క్యూట్ డీపీఆర్ కింద కేంద్రానికి మరో రూ.100కోట్ల ప్రతిపాదనలు నివేదించామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా టూరిజాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆమెకు దేవస్థానం ఈవో భరత్‌గుప్తా రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో మంత్రికి పండితులు వేదాశీర్వచనం వల్లించగా ఈవో స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలతో సత్కరించారు.


ఆలయంలో మంత్రి అఖిలప్రియ

మల్లన్న సేవలో కేంద్ర మంత్రి మహేశ్‌శర్మ

శ్రీశైలం, జనవరి 6: శ్రీశైలమహాపుణ్యక్షేత్రాన్ని కేంద్ర సాంస్కృతిక, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి డాక్టర్ మహేశ్ శర్మ(బీజేపీ) శనివారం సతీసమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భ్రమరాంబ మల్లికార్జున స్వామివా ర్లను దర్శించుకుని ఉభయదేవాలయాల్లో రుద్రాభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. స్వామి అమ్మవార్ల సేవార్థం వచ్చిన కేంద్ర మంత్రికి దేవస్థానం ఈవో భరత్‌గుప్తా కృష్ణదేవరాయ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు ముగిశాక అమ్మవారి ఆలయప్రాకార మండపంలో ఈవో సంప్రదాయబద్ధంగా మంత్రి దంపతులను స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, జ్ఞాపికలతో సత్కరించారు. మంత్రి వెంట దేవస్థాన, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.


ఆలయంలో కేంద్ర మంత్రి మహేశ్‌శర్మ

నిధులు కేటాయించాలి

ఆళ్లగడ్డ, జనవరి 6: రాష్ట్రంలోని పర్యాటక కేంద్రాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి మహేష్‌శర్మను రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి అఖిలప్రియ శనివారం కోరారు. శ్రీశైలం దర్శనం నిమిత్తం వచ్చిన కేంద్ర పర్యాటకశాఖ మంత్రి మహేష్ శర్మను అఖిలప్రియ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని పర్యాటక కేంద్రాల అభివృద్ధి కోసం రూ.100 కోట్లతో ప్రతిపాదనలు పంపించామని, వాటిని పరిశీలించి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు.

నేడు 5కె రన్

డోన్, జనవరి 6: జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా నేడు డోన్ పట్టణంలో 5కెరన్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ఉదయం 6.30గంటలకు 5కెరన్ ప్రారంభమవుతుందని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ, కేఈ ప్రతాప్



సభలో మాట్లాడుతున్న కేఈ జయన్న



వెల్దుర్తి మండలంలో వినతులు అందజేస్తున్న ప్రజలు

మహిళల అభ్యున్నతికి పెద్దపీట

ఎమ్మెల్సీ శమంతకమణి, కేఈ ప్రతాప్

డోన్, జనవరి 6: మహిళల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్సీ శమంతకమణి, డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్ అన్నారు. శనివారం పట్టణంలోని 10, 11వవార్డులలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శమంతకమణి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారన్నారు. మహిళల ఉపాధి అవకాశాలు పెంచి నెలకు రూ.10వేలు సంపాదించేలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. కేఈ ప్రతాప్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అనంతరం డోన్ మున్సిపాలిటీలోని 540పొదుపు గ్రూపులకు రూ.68.73లక్షల వడ్డీ మాఫీ చెక్కును ఎమ్మెల్సీ, కేఈ ప్రతాప్‌తోపాటు మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రికె గాయత్రిదేవి, మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్ చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా 10వవార్డులో 162 మంది విద్యార్థులకు చంద్రన్న బీమా స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కోట్రికె ఫణిరాజ్, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ ధర్మవరం సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు షాజహాన్, పెద్దయ్య, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు తిమ్మయ్యయాదవ్, జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు రంగరత్నంగౌడ్, ఖాలీషా, ఆలా మల్లికార్జునరెడ్డి, ఎస్టీ అరుణ్, క్వాలిటీ అబ్దుల్లా, వెంకటసుబ్బయ్యగౌడ్, గోవిందరెడ్డి, రంజిత్‌కిరణ్, మధుసూదన్‌గౌడ్, ట్రాన్స్‌కో ఏఈ సుబ్బన్న, మెప్మా మేనేజర్ వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

డోన్(రూరల్), జనవరి 6: ప్రజల కోసమే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని డోన్ ఎంపీపీ టి.ఇ.లక్ష్మీదేవి అన్నారు. శనివారం మండలంలోని కొత్తబురుజు, కోట్రాయి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో క్యాథరిన్, తహసీల్దార్ మునిక్రిష్ణయ్య, ఈవో ఆర్డీ మణిమంజరి, ఏఈ నారాయణ, వ్యవసాయాధికారులు రాఘవరెడ్డి, బాలవర్ధిరాజు, ఏపీవో మద్దిశ్వరమ్మ, , ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, సర్పంచ్ వేణమ్మ, బాలిరెడ్డి, కొత్తబురుజు సర్పంచ్ వెంకటరాముడు పాల్గొన్నారు.

వెల్దుర్తి, జనవరి 6: మండలంలోని రామళ్ళకోట గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తాయి. ఉపాధి బిల్లులు చెల్లించడంలో తీవ్రజాప్యం జరుగుతోందని కూలీలు సభ దృష్టికి తీసుకవచ్చారు. అలాగే మరుగుదొడ్లు నిర్మించుకొని నెలలు గడుస్తున్నా బిల్లులు రావడం లేదని ఎస్సీ కాలనీకి చెందిన రామక్కతోపాటు మరో 20మంది లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. కొందరు మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపులకు డబ్బులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే ఉపాధి పనుల్లో తాము పనిచేస్తే వేరొకరికి బిల్లులు అందజేశారని కొంతమంది కూలీలు అధికారులను నిలదీశారు. గోవర్ధనగిరి గ్రామంలో తహసీల్దార్ రామాంజులునాయక్ ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ శైలజా సుబ్బరాయుడు, అధికారులు పాల్గొన్నారు.

క్రిష్ణగిరి, జనవరి 6: మండలంలోని ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని మాజీ జడ్పీటీసీ సభ్యులు కేఈ జయన్న అన్నారు. శనివారం మండలంలోని ఆగవేళి, పోతుగల్లు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఈ జయన్న మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేఈ సుభాషిణి, జీడీపీ చైర్మన్ కేఈ దేవేంద్ర, స్ర్కీనింగ్ కమిటీ సభ్యులు ఆలంకొండనబిసాహెబ్, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కటారుకొండ మర్రిశ్రీరాములు, తహసీల్దార్ రామసుబ్బయ్య, ఎంపీడీవో మురళీమోహనమూర్తి, ప్రజలు పాల్గొన్నారు.

ప్యాపిలి, జనవరి 6: పేదరిక నిర్మూలనే సీఎం చంద్రబాబు ధ్యేయమని జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని నేరేడుచెర్ల, బూరుగుల, కౌలుపల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయా గ్రామాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలు, డ్వాక్రా రుణాల మంజూరు పత్రాలను, రైతు రథం కింద బూరుగులలో ట్రాక్టర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, ఎంపీడీవో అమృతరాజ్, తహసీల్దార్ గోవింద్‌సింగ్, పీఆర్ ఏఈ గణేష్, వ్యవసాయాధికారి అల్లిపీరా, మాజీ ఎంపీపీ టి.శ్రీనివాసులు, మండల టీడీపీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ రామక్రిష్ణ, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

మేనేజర్ మృతితో విషాదఛాయలు

ప్యాపిలి, జనవరి 6: మండలంలోని గార్లదిన్నె ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజేష్ బనగానెపల్లె సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో మృతిచెందడంతో ప్యాపిలి మండలంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇక్కడ మేనేజర్‌గా రాజేష్ దాదాపు ఏడాదిన్నరగా పనిచేస్తున్నారు. బ్యాంక్ అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారు. బ్యాంక్ పరిధిలోని పలు గ్రామాల రైతులకు వ్యవసాయ రుణాలు అందజేశారు. అలాగే దశాబ్దాల కాలం నుంచి రుణాల కోసం తిరుగుతున్నా పొదుపు మహిళలకు మేనేజర్ రాజేష్ రుణాలు మంజూరు చేశారు. మేనేజర్ రాజేష్ మృతిచెందిన విషయం తెలియగానే ప్యాపిలి మండల ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు.

మేనేజర్ మృతి పట్ల జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, మాజీ ఎంపీపీ టి.శ్రీనివాసులు, ప్యాపిలి ఏపీజీబీ మేనేజర్ రవికుమార్, సింగిల్ విండో అధ్యక్షుడు సీమసుధాకర్‌రెడ్డి, రామక్రిష్ణాపురం ధనుంజయశెట్టి, సీనియర్ అసిస్టెంట్ నరసింహులుతోపాటు హుసేనాపురం, జలదుర్గం, గార్లదిన్నె, ప్యాపిలి ఏపీజీబీ బ్యాంక్ సిబ్బంది, పొదుపు మహిళలు, వెలుగు సిబ్బంది, రైతులు సంతాపం వ్యక్తం చేశారు.

రేపు డిప్యూటీ సీఎం కేఈ రాక

క్రిష్ణగిరి జనవరి 6: మండలంలోని చిట్యాల, కోయిలకొండ గ్రామాల్లో సోమవారం జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి హాజరు కానున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఆలంకొండ నబిసాహెబ్, జిల్లా టీడీపీ కార్యవర్గ సభ్యులు కటారుకొండ మర్రిశ్రీరాములు, మండల ప్రధాన కార్యదర్శి గురుస్వామి, యువజన విభాగం నాయకులు బోయబొంతిరాళ్ళ మహమ్మద్‌రఫి శనివారం విలేఖరులతో మాట్లాడారు. చిట్యాల, కోయిలకొండ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు, రూ.3.20కోట్లతో నిర్మించిన చిట్యాల- ఆలంకొండ గ్రామాల మధ్య నిర్మించిన రహదారిని ప్రారంభిస్తారన్నారు. సీసీరోడ్లకు భూమిపూజ చేస్తారన్నారు.

'మహిళలకు ఆదర్శం సావిత్రిభాయి పూలే'

వెల్దుర్తి, జనవరి 6: మహిళా లోకానికి మాణిక్యం సావిత్రిభాయి పూలే అని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సురేష్‌కుమార్ అన్నారు. శనివారం వెల్దుర్తి పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో సావిత్రిభాయి పూలే 187వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా చదువుకు సావిత్రిభాయిపూలే చేసిన కృషి ఎనలేనిదన్నారు. అనంతరం ఎంఈవో ఇందిరా, కేజీబీవీ ప్రిన్సిపాల్ మంజుల, మహిళా ఉపాధ్యాయురాలు మేరీ ఫ్లారెన్స్, రజని, ప్రభావతి, వనజాకుమారిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జయరాజు, మద్దిలేటి, మద్దిలేటిస్వామి, రవికుమార్, నారాయణరెడ్డి, నాగేంద్రయ్య, హేమంత్‌కుమార్, రాము పాల్గొన్నారు.

పేద ముస్లింలకు నిఖా

డోన్, జనవరి 6: పట్టణంలోని గుత్తిరోడ్డులో నూతనంగా నిర్మించిన మదార్‌సాలో ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పేద ముస్లింలకు నిఖా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ శమంతకమణి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్, డోన్ మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రికె గాయత్రిదేవి, మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్, రేగటి అర్జున్‌రెడ్డి హాజరై వివాహం చేసుకుంటున్న వరులను ఆశీర్వదించారు. ఈ ఉచిత నిఖా కార్యక్రమానికి పట్టణంలోని ముస్లింలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా కేఈ ప్రతాప్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేసిందన్నారు. దుల్హాన్ పథకం కింద పెళ్లి చేసుకునే జంటలకు రూ.50వేలు ఉచితంగా ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ నాయకులు ఎల్.ఎఫ్.రహీంఖాన్, రియాజ్‌ఖాన్, జమాల్‌వలి, అక్బర్‌బాషా, అల్లాబకాష్, అబ్దుల్లా, మౌలాలి, ముబారక్, ఖాలీషా, అన్వర్, పాల్గొన్నారు.



ముస్లిం వరులతో కేఈ ప్రతాప్

ఎక్సైజ్ దాడులు

డోన్(రూరల్), జనవరి 6: డోన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం విస్తృతదాడులు నిర్వహించారు. ఎల్.బండ తాండకు చెందిన క్రిష్ణనాయక్ ఆవులదొడ్డి గ్రామం మీదుగా నాటుసారాను తరలిస్తుండగా అతన్ని అరెస్టు చేసి 20లీటర్ల నాటుసారాను, మోటార్‌బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా ఎర్రగుంట్ల గ్రామ సమీపంలో 380లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ సోమశేఖర్‌రావు, సిబ్బంది మధుసూధన్‌రెడ్డి, ప్రకాష్, ఇస్రామేల్, ఇందు, నాగమ్మ పాల్గొన్నారు.

'మురుగు నీరు తొలగించాలి'

డోన్(రూరల్), జనవరి 6: డోన్ మండలం కన్నపకుంట పాఠశాల వద్ద మురుగునీటి ప్రవాహన్ని తొలగించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్న డిమాండ్ చేశారు. ఈ శనివారం మండల విద్యాధికారి కార్యాలయంలో విధుల్లో ఉన్న సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్, చందు, మనోహర్, శివప్రసాద్ పాల్గొన్నారు.

'ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి'



విద్యార్థులకు బెడ్‌షీట్లు అందజేస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

డోన్, జనవరి 6: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని ఆ దిశగా చదువుకోవాలని డోన్‌రోటరీక్లబ్ అధ్యక్షుడు సత్యసేనారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్సీ వసతి గృహంలోని విద్యార్థులకు గంగిరెడ్డి ఆర్థిక సౌజన్యంతో బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ కార్యదర్శి రాజయ్యగౌడ్, సభ్యులు పి.వి.రంగయ్య, ఎస్.ఎండి.రఫి, ఎస్.వి.సుబ్బయ్య, సంగీతరావు, హరిశ్చంద్రారెడ్డి, నాగభూణంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజు, శంకర్‌గౌడ్, షబ్బీర్‌అలీఖాన్, హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయానికి రూ.50వేలు విరాళం



రూ.50వేల విరాళం అందజేస్తున్న మోహన్‌గౌడ్

డోన్, జనవరి 6: పట్టణ సమీపంలోని హైవే పక్కన నిర్మిస్తున్న షిరిడీసాయిబాబా ఆలయ నిర్మాణానికి ఏషియన్ పెయింట్స్ యజమాని మలిచెట్ల మోహన్‌గౌడ్ రూ.50వేలు విరాళం ప్రకటించారు. ఆ మేరకు శనివారం పట్టణంలోని తన షాపు దగ్గర సాయికమిటీ ప్రధాన కార్యదర్శి రమణగౌడ్, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, ధర్మవరం సుబ్బారెడ్డి, మురళీకృష్ణగౌడ్, సి.యం.శ్రీనివాసులు, విజయభట్టులకు ఆయన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి కమిటీ సభ్యులు ఆలా మల్లికార్జునరెడ్డి, కొండా సురేష్, శ్రీరాములుగౌడ్ పాల్గొన్నారు.

కర్నూలు సిటీ

నేటి నుంచి చేనేత వస్త్ర ప్రదర్శన

కర్నూలు (కల్చరల్), జనవరి 6: శ్రీకళాభారతి చేనేత హస్తకళా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈ నెల 21 వరకు జాతీయ స్థాయి హస్తకళా, చేనేత వస్త్ర ప్రదర్శనలు, అమ్మకాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకుడు ర్రోజు ప్రసాదరావు తెలిపారు. సీ క్యాంపులోని టీటీడీ కల్యాణ మంటపంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు అమ్మకాలను ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ ప్రారంభిస్తారని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళా ఉత్పత్తులు, చేనేత, జౌళి, ఖాదీ, కాటన్ వస్త్రాలు ప్రదర్శనలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సంక్షిప్తం

నటన, దర్శకత్వంలో శిక్షణ

కర్నూలు(న్యూసిటీ), జనవరి 06: విశాలాక్షి నటశిక్షణాలయం, విశాలక్షి ఫిలిం క్రియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో సినీనటన, దర్శకత్వంలో శిక్షణ ఇస్తున్నట్లు సినీనటశిక్షకుడు జల్లు కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాసైన 15 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్కులకు శిక్షణ ఇచ్చి తాము తీయబోయే షార్ట్‌ఫిలింలో అవకాశం ఇస్తామని తెలిపారు. ఈ నెల 18 లోగా కృష్ణానగర్‌లోని సంస్థ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని, వివరాలకు 7780391754 సెల్ నెంబరులో సంప్రదించాలని సూచించారు.

మత్స్య కారులకు సీఎం క్షమాపణ చెప్పాలి

కర్నూలు(ఎక్రైజ్), జనవరి 06: సంప్రదాయ మత్స్యకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్షమాపణ చెప్పాలని ఆ సంఘం నాయకులు మద్దిలేటి, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. విశాఖపట్టణంలో మత్స్యకారులను సీఎం అమానుషంగా మాట్లాడటం బాధాకరమని అన్నారు. ఇందుకు నిరసనగా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సీఎం క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. మత్స్య కారులను ఎస్టీ జాబితాలో చేర్చేంత వరకు విశ్రమించబోమని అన్నారు. ఈ నెల 8 నుంచి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కోదండ, వేదప్రకాష్, శ్రీను, నాగరమణ, అనిల్, వెంకటేశ్వర్లు, రామన్న, నాగన్న పాల్గొన్నారు.

'ఉద్యమాలకు సిద్ధం కండి'


క్యాలెండర్‌ను ఆవిష్కరించిన యాదవులు

కర్నూలు(రూరల్/సీ క్యాంప్), జనవరి 6: రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు యాదవులు సిద్ధం కావాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అయ్యన్న యాదవ్ పిలుపునిచ్చారు. శ్రీకృష్ణ ఆలయంలో శనివారం యాదవ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిల్లో పార్టీలకు అతీతంగా యాదవ సంఘాల నాయకులతో పెద్దఎత్తున బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, జిల్లాలో రెండు అసెంబ్లీ సీట్లు యాదవులకే కేటాయించాలని డిమాండ్ చేస్తామని తెలిపారు. కర్నూలు కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పదవిని యాదవ కులానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు మద్దిలేటి యాదవ్, సీనియర్ నాయకులు తిమ్మయ్య, డాక్టర్ బాల మద్దయ్య, శేషఫణి, దండుశేషయాదవ్, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇది వికృత పాలన

» నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఐజయ్య, బీవై.రామయ్య

కర్నూలు(న్యూసిటీ)జనవరి ,6: రాష్ట్రంలో చంద్రబాబు పరిపాలన వికృతంగా మారిందని, వాస్తవా లను జీర్ణిం చుకోలేక పోతున్నారని నందికొ ట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య విమర్శించారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు బీవై రామయ్య అధ్యక్షతన జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ప్రాజెక్టు లన్నీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టినవేనని ముఖ్యమంత్రి మరచిపోతున్నారని అన్నారు. చంద్రబాబు 40 ఏళ్ల అనుభవంలో ఒట్టు అడిగే పద్ధతి కూడా నేర్చుకోలేదని అన్నారు. ప్రజాసంకల్ప యాత్రలో జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి హడలిపోతున్నారని అన్నారు. రైతుల ఆత్మహత్యలు టీడీపీ వైఫల్యానికి నిదర్శనమని బీవై రామయ్య అన్నారు. జన్మభూమి దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి మరో ఐదేళ్లే కావాలా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. చంద్రబాబు జిల్లా పర్యటనల ఖర్చుతో ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చని అన్నారు. జన్మభూమి అంటేనే టీడీపీ ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఏ మొహం పెట్టుకుని జన్మభూమి వెళ్లాలో వారికి అర్థం కావడం లేదని అన్నారు. సమావేశంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శౌరి విజయకుమారి, నాయకులు సీహెచ్ మద్దయ్య, రమణ, దేవపూజ ధనుంజయ ఆచారి, సత్యం యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సమావేశానికి 12 వేల మంది రైతులు

కర్నూలు(అగ్రికల్చర్), జనవరి 6: సిద్ధాపురంలో జరిగే ముఖ్యమంత్రి సమావేశానికి 200 బస్సుల్లో 12 వేల మంది రైతుల్ని తరలిస్తున్నామని వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఆత్మకూరు, వెలుగోడు, బండి ఆత్మకూరు, మహానంది, పాములపాడు, కొత్తపల్లి మండలాల నుంచి రైతుల్ని సమీకరిస్తున్నామని జేడీ తెలిపారు. సమావేశ ప్రాంగణంలో వ్యవసాయ, అనుబంధ విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

కుల మతాలకు అతీతంగా సేవ: ఎల్లారెడ్డి


నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సంఘం సభ్యులు

కర్నూలు(న్యూసిటీ), జనవరి 06: జిల్లాలో కులమతాలకు అతీతంగా రెడ్డి యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో నగరంలోని వికలాంగులు, నిరుపేదలు, నిరాశ్రయులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. రాగమయూరిలోని రెడ్డి వృద్ధాశ్రమంలో అన్ని కులాల వారు ఉన్నారని, రక్తదాన కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు చురుకుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు సంపతి లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు జే.మనోహర్‌రెడ్డి, తిరుమలేశ్వరరెడ్డి, హనుమంతరెడ్డి, రాజావిష్ణువర్ధన్‌రెడ్డి, టి.ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

17, 18 తేదీల్లో ఏకపాత్రాభినయ పోటీలు

కర్నూలు (కల్చరల్), జనవరి 6: ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 17, 18 తేదీల్లో రాష్ట్రస్థాయి ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తున్నట్లు గణేశ్ కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె గోపాల్ తెలిపారు. ఈ పోటీలు జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ సమావేశ హాలులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ నెల 17లోపు ప్రవేశ రుసుం రూ.300 చెల్లించాలని, ఏకపాత్రాభినయం 10 నుంచి 15 నిముషాల మధ్య ఉండాలని తెలిపారు. కళాకారులకు భోజన వసతి, ప్రదర్శనలకు సాధారణ వసతి కల్పిస్తామని తెలిపారు. మేకప్ ఖర్చులు కళాకారులే భరించాలని, ఫలితాలలో తుది నిర్ణయం న్యాయ నిర్ణేతలదేనని పేర్కొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.3 వేలు, ద్వితీయ బహుమతి రూ.2 వేలు, తృతీయ బహుమతి రూ.వెయ్యి, ప్రోత్సాహక బహుమతి రూ.500 అందజేస్తామని కన్వీనర్లు బైలుప్పల షఫీయుల్లా, పి.హనుమంతరాయ చౌదరి తెలిపారు. ఇతర వివరాలకు 9177593097 నెంబరులో సంప్రదించాలని వారు కోరారు.

చట్టాలను నీరుగారుస్తున్నారు: ఎమ్మార్పీఎస్


మాట్లాడుతున్న సాత్రిసుబ్బయ్య మాదిగ

కర్నూలు(న్యూసిటీ), జనవరి 06: రాష్ట్రంలో ఎస్సీఎస్టీ చట్టాన్ని నీరుగారుస్తున్నారని, నాన్ బెయిలబుల్ కేసులకు స్టేషన్ బెయిల్‌గా మారుస్తున్నారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సాత్రిసుబ్బయ్య మాదిగ ఆరోపించారు. బుధవారపేటలోని సమితి కార్యాలయంలో నగర అధ్యక్షుడు రవి మాదిగ అధ్యక్షతన శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎస్సీ సెల్‌కు నియమితులైన ఇద్దరు డీఎస్పీలూ మాలలేనని, మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతోందని అన్నారు. ఎస్సీ సెల్ ఏర్పాటు చేసిన తరువాత 80 శాతం కేసులు మాలలవేనని, మాదిగల కేసులను నీరుగారుస్తున్నారని ఆరోపించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు రహస్య విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సెల్ డీఎస్పీలకు 3 సంవత్సరాలు పూర్తి అయినా బదిలీ చేయలేదని అన్నారు. వారిని బదిలీ చేయకుంటే రిలే నిరాహార దీక్షలు చేపడతామని ఆయన హెచ్చరించారు. మాల సామాజిక వర్గానికే నామినేటెడ్, మంత్రి పదవులు ఇస్తున్నందున టీడీపీ మాదిగలకు దూరమౌతోందని, ఇదే విధానం కొనసాగితే మాదిగలు టీడీపీకి ఓట్లు వేయరని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎమ్ఆర్‌పీఎస్ కన్వీనర్ నాబనగిరి, నాయకులు భానుప్రకాష్, రాజశేఖర్, నాగరాజు, అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

'డీఈని అరెస్టు చేయండి'

కర్నూలు (సీ క్యాంప్), జనవరి 6: పంచాయతీరాజ్ విజిలెన్స్ క్వాలిటీ కంట్రోల్ డీఈ మహాలింగప్పను వెంటనే అరెస్టు చేయాలని రాయలసీమ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు అనంతరత్నం డిమాండ్ చేశారు. దండోరా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగేంద్ర అనే కాంట్రాక్ట్ ఉద్యోగిని కులం పేరుతో దూషించిన డీఈ మహాలింగప్పపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదైందని, ఆయనను అరెస్టు చేసి నాగేంద్రకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు న్యాయం చేయకపోతే కలెక్టరేట్ ముందు భారీ ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు లక్ష్మయ్య, బజారన్న, త్యాగరాజు, శ్రీనివాసులు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఇంటిని ముట్టడించిన టిఎస్ఎఫ్


ధర్నా చేస్తున్న టిఎస్ఎఫ్ నాయకులు

కర్నూలు (కలెక్టరేట్) జనవరి 6: కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా పార్లమెంటులో వ్యాఖ్యలు చేసిన ఎంపీ బుట్టాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్ చంద్రప్ప డిమాండ్ చేశారు. గిరిజనుల మనోభావాలు తెలుసుకోకుండా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ ఎంపీ బుట్టారేణుక పార్లమెంటులో మాట్లాడడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె నివాసాన్ని శనివారం ముట్టడించారు. ఈ సందర్భంగా చంద్రప్ప మాట్లాడుతూ ఎంపీ బుట్టారేణుక పార్లమెంటు సభ్యులుగా ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, కులాల మధ్య చిచ్చు పెట్టే వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఏపీలో 40 లక్షల మంది గిరిజనులు విద్య, ఉపాధి లేక సమాజంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నారని, దోపిడీకి గురవుతున్నారని అన్నారు. వారిగురించి ఏరోజూ పార్లమెంటులో మాట్లాడని ఎంపీ కేవలం ఓట్ల లబ్ధికోసమే కుల రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వైహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి వైరాజు, టీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి పీ వెంకటేష్, ఎస్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు గుండాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

10న యువతులకు ఉద్యోగ మేళా

కర్నూలు(రూరల్), జనవరి 6: కేవీఆర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10న నిరుద్యోగ యువతులకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ టీహెచ్ విన్సెంట్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైనవారికి నెల్లూరు జిల్లాలోని వీఆర్ ఎంటర్ ప్రైజర్స్ (శ్రీసిటీ) కంపెనీలో ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ చదివిన యువతులు మాత్రమే అర్హులన్నారు. జీతం రూ.9,500, భోజన వసతి కల్పిస్తారన్నారు. ఆసక్తిగల యువతులు కేవీఆర్ కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8639497419, 7702899592 సెల్ నెంబర్లలో సంప్రదించాలని అన్నారు.

నేడు నగరంలో 5కే రన్

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 6: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరంలో 5కే రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. ఉదయం 6.30 గంటలకు సీ క్యాంప్ సర్కిల్ నుంచి ప్రారంభమై రాజ్‌విహార్, మౌర్యా ఇన్, ఐదు రోడ్ల కూడలి మీదుగా ఔట్‌డోర్ స్టేడియం వరకు రన్ సాగుతుందన్నారు. అనంతరం సీ క్యాంప్ సర్కిల్‌లో హ్యాపీ సండే నిర్వహిస్తామని తెలిపారు.

కర్నూలు సిటీ

జన్మభూమిలో అధికారులను నిలదీసిన సీపీఎం బృందం

కల్లూరు, జనవరి 6: నగర పరిధిలోని 31, 32 డివిజన్లలో జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో సీపీఎంనాయకులు అధికారులను సమస్యలపై నిలదీశారు. శనివారం 32 వార్డు జన్మభూమిలో పాల్గొన్న వైసీపీ ఎమ్మెల్యే గౌరుచరిత పాల్గొన్నారు. పందిపాడులో ఇళ్లస్థలాలు ఇచ్చి మౌళిక వసతులు కల్పించలేదని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమణమూర్తి, రాముడు, కె.సుధాకరప్ప, ఓబులమ్మ, శ్రీనివాసులు, గోవిందు, సూర్యనారాయణ, ధనుంజయ్ పాల్గొన్నారు.

దుర్గంధం.. దుర్భరం

- సమస్యల నడుమ వడ్డేగేరి
- సామూహిక మరుగుదొడ్లకి నీటి సమస్య
- శిథిలమైన రహదారులు
- రోడ్లపై చెత్తా చెదారం

కర్నూలు(సీ క్యాంప్), జనవరి 6: పాతబస్తీ ప్రాంతంలో ఉన్న వడ్డేగేరి ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. 12వ వార్డులో లక్షల రూపాయలతో సామూహిక మరుగుదొడ్లు నిర్మించారు. వాటి పర్యవేక్షణ మరిచారు. మహిళలకు, పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. నీటి వసతి లేక పోవడంతో దుర్గంధం వెదజల్లుతున్నాయి. వీటిముందున్న రహదారిపై వాహనదారులు, పాదాచారులు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. స్థానికంగా నివసిస్తున్నవారి పరిస్థితి ఘోరంగా ఉంది. దుర్వాసన, కాలుష్యం కారణంగా వ్యాధుల బారినపడుతున్నారు. వీధిలో అక్కడక్కడ ఏర్పాటు చేసిన చెత్తకుండీలు ఏర్పాటు చేశారు. ఇవి శిథిలమవ్వడంతో రహదారులపై చెత్త పేరుకుపోతోంది. పందులు, గాడిదెలు చేరి కాలుష్యాన్ని మరింత పెంచుతున్నాయి. వీధిలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ లేక పోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయపడుతున్నారు.


వడ్డేగేరిలో ఇళ్ల మధ్య సామూహిక మరుగుదొడ్లు

రహదారుల పరిస్థితి ఘోరంగా తయారైంది. ప్రధాన రహదారిపై విపరీతమైన రద్దీ ఉంటోంది. దీంతో వాహనదారులు ఈ దారి నుంచే వెళుతున్నారు. వీధి రహదారులన్నీ శిథిలావస్థకు చేరాయి.


రక్షణ గోడలేని ట్రాన్స్‌ఫార్మర్

మరుగుదొడ్లు శుభ్రం చేయాలి..



మరుగుదొడ్లు శుభ్రం చేయడంలేదు. సమీపంలో ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఎన్నో సార్లు అధికారులకు విజ్ఞప్తి చేశాం. ఏ ఒక్కరూ స్పందించడం లేదు. వ్యాధులు సంక్రమిస్తున్నాయి. ఆసుపత్రుల పాలవుతున్నాం. సామూహిక మరుగుదొడ్లపై పర్యవేక్షణ లేదు. నీటి వసతి కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. పేదలు నివసించే ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. **- రవికుమార్, స్థానికుడు**

శిథిలమైన రహదారులు



వడ్డేగేరిలో రహదారులు శిథిలమయ్యాయి. ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ లేదు. దీంతో పిల్లలను బయటకు పంపాలంటే భయమేస్తోంది. కాలనీలో ఎక్కువమంది పేదలే. కనీస సౌకర్యాలు కల్పించకుంటే ఎలా..? అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యలు పరిష్కారం కావడం లేదు. **- జాకబ్, స్థానికుడు**

సంక్షిప్త వార్తలు

జిల్లా అధ్యక్షుడిగా ఆనందరావు

కర్నూలు (కల్చరల్), జనవరి 6: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) జిల్లా నూతన అధ్యక్షుడిగా న్యాయవాది ఆనందరావు ఎన్నికయ్యారు. పాతబస్టాండు సమీపంలోని టీజీవీ కల్యాణ మంటపంలో ఆర్‌పీఐ జిల్లా స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బీఎన్ రత్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఆర్‌పీఐ బలోపేతం చేసి, అన్ని వర్గాల వారికి తమ వంతు సేవలు, సహకారాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం ఏర్పాటైన పార్టీ ఆర్‌పీఐ అని అన్నారు. పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సమాచార శాఖ మంత్రి రామ్‌దాస్ అత్‌వాలే ఆధ్వర్యంలో ఆర్‌పీఐకి అన్ని జిల్లాల్లో కార్యవర్గ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన న్యాయవాది ఆనందరావు మాట్లాడుతూ జిల్లాలో ఆర్‌పీఐ పార్టీని బలోపేతం చేస్తామని, పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరలో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం. గోవిందరాజులు, ఎం. సుంకన్న, ప్రవీణ్, 500 మందికిపైగా కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

- అనుభవమున్న నేత చంద్రబాబు
- జన్మభూమి - మా ఊరులో ఎంపీ బుట్టా రేణుక


సభలో ప్రసంగిస్తున్న ఎంపీ బుట్టారేణుక

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 6: రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎంపీ బుట్టారేణుక అన్నారు. నగరంలోని 13, 14, 15 వార్డుల పరిధిలోని వైఎంసీఏ కాంప్లెక్స్, ముబారక్‌నగర్, మారెమ్మగుడి ప్రాంతాల్లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వైఎంసీఏ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎంపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనుభవమున్న నేత అన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ప్రజలు తమ పిల్లలను బాగా చదివించుకోవాలని, ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఓర్వకల్లు వద్ద అనేక పరిశ్రమలు ఏర్పాటు చేస్తోందని అన్నారు. స్వయం ఉపాధి పథకాల ఏర్పాటుకు రుణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ముందుండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూలుపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. నగరంలో ఇప్పటికే రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా తన ఇంటికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని, నెలలోగా సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. కార్పొరేషన్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలో అర్హులందరికీ ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా, సంక్రాంతి కానుకలు అందజేశారు. చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరు రాజశేఖర్, డీఈ మనోహర్ రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ మురళీ, టీడీపీ నగర అధ్యక్షుడు ఎస్‌ఏ షరీఫ్, సహదేవుడు, నారాయణమ్మ, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

- ఆర్‌యూ వీసీ వై. నరసింహులు


మాట్లాడుతున్న ఆర్‌యూ వీసీ నరసింహులు

కర్నూలు (కల్చరల్), జనవరి 6: ప్రతి కుటుంబం పరిశుభ్రంగా ఉండాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు దరికి రావని రాయలసీమ విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య వై. నరసింహులు అన్నారు. సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసఫ్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టారు. కర్నూలు మండలం నిడ్జూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు కళాశాల ప్రిన్సిపాల్ శౌరీలు రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల పురోభివృద్ధికి అనేక పథకాలు చేపడుతోందని అన్నారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ వై. శౌరీలు రెడ్డి మాట్లాడుతూ నిడ్జూరు గ్రామంలో తమ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఏటా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మొక్కలు నాటడం, వీధులు శుభ్రం చేయడం, మురుగు కాలువల్లో బ్లీచింగ్ చేయడం, రక్త గ్రూపులు, రక్తలేమి నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజల్లో సామాజిక స్పృహ కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామీణాభివృద్ధిని సూచిస్తూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కర్నూలు తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కర్నూలు సిటీ

'బియ్యం ఇవ్వడం లేదు'

కర్నూలు (కలెక్టరేట్), జనవరి 6: వేలిముద్రలు పడని కారణంగా మూడు నెలల నుంచి తనకు బియ్యం ఇవ్వడం లేదని బుధవారపేటకు చెందిన ఉగాదమ్మ (డబ్ల్యూఏపీ 138209700435) అనే వృద్ధురాలు డీఎస్‌వో దృష్టికి తెచ్చారు. తనకు బియ్యం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. ప్రతినెల 6వ తేదీన వేలిముద్రలు పడని కార్డుదారులకు బియ్యాన్ని పంపిణీ చేసే బాధ్యతను ప్రభుత్వం వీఆర్వోలకు అప్పగించింది. అయినా సమస్యల పరిష్కారం కావడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

సంక్షిప్తం

జిల్లా కోర్టు ఆవరణలో ఉచిత వైద్య శిబిరం

కర్నూలు(లీగల్), జనవరి 6: జిల్లా కోర్టు ఆవరణలో శ్రీశ్వాస చెస్ట్, అలర్జీ క్లినిక్ వైద్యుడు డాక్టర్ శివకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ అనుపమ చక్రవర్తి వైద్య పరీక్షలు చేయించుకుని శిబిరాన్ని ప్రారంభించారు. రెయిన్‌బో వ్యాక్సిన్ హౌస్, లుపిన్ ఔషధ కంపెనీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, గుమాస్తాలు వైద్యం చేయించుకున్నారు. లుపిన్ ఔషధ కంపెనీ వారు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు గాయత్రీదేవి, సోమశేఖర్, రాజేంద్రబాబు, ఎం.బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగలక్ష్మీదేవి, బాబుసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

చర్చకు సిద్ధమా..?

» టీడీపీ నగర అధ్యక్షుడు షరీఫ్



సమావేశంలో మాట్లాడుతున్న షరీఫ్

కర్నూలు (కార్పొరేషన్), జనవరి 6: నగరంలో టీడీపీ హయాంలో మైనార్టీల అభివృద్ధికి చేసిన పనులపై వైసీపీ నాయకులకు ధైర్యం ఉంటే చర్చకు సిద్ధం కావాలని టీడీపీ నగర అధ్యక్షుడు ఎస్ఏ షరీఫ్ సవాల్ విసిరారు. భాగ్యనగర్‌లోని నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ఎలాంటి కృషి చేయడం లేదని వైసీపీ సమన్వయ కర్త హాఫీజ్‌ఖాన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. హాఫీజ్ ఖాన్ ఒక మైనార్టీ అయి ఉండి జరిగిన అభివృద్ధి తెలుసుకోక పోవడం విచారకరమని అన్నారు. సంతోష్ నగర్ ఈద్గా గతంలో నమాజ్‌కు అనువుగా లేకపోవడంతో ఈద్గా అభివృద్ధికి ఎమ్మెల్యే రూ.50 లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. పాత ఈద్గా రెండో అంతస్తుకు రూ.35 లక్షలు, జామియా మసీదు అభివృద్ధి పనులకు రూ.49 లక్షలు మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. నగరంలోని ప్రతి స్మశాన వాటికను రూ.30 లక్షలతో అభివృద్ధి చేసిన విషయం వైసీపీ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు అశోక్, చైతన్య, వెంకటేశ్వర్లు, బాబు తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారుల విచారణ

కర్నూలు(హాస్పిటల్), జనవరి 6: ప్రభుత్వాసుపత్రిలో శనివారం సాయంత్రం విజిలెన్స్ అధికారులు విచారణ చేశారు. పరికరాల మరమ్మతులను నిర్వహించే టీబీఎస్ సంస్థ పనితీరుపై ఆరాతీశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసి పరికరాల మరమ్మతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

వేంకటనాథుడికి పూలంగి సేవ

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

కర్నూలు (కల్చరల్), జనవరి 6: శ్రీగోదా విష్ణు సహస్రనామ మండలి ఆధ్వర్యంలో పెద్ద రంగరాజ వీధి మాలే బాలయ్య సత్రం (వేంకటేశ్వర స్వామి ఆలయం)లో కొనసాగుతున్న ధనుర్మాస పూజలు ఘనంగా సాగుతున్నాయి. పూలంగి సేవను శనివారం ఉదయం, సాయంత్రం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 100 కిలోల పలు రకాల పుష్పాలను విష్ణు సహస్రనామావళి, లక్ష్మీ సహస్రనామావళి పఠిస్తూ భక్తులందరితో అర్చన నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు పూలబజార్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో గోదాదేవి జన్మనక్షత్రం పుబ్బ రోజున మహిళలందరితో అమ్మవారికి సారె సమర్పణ చేపట్టారు. గోదారంగనాథుల విగ్రహాలంకరణను కాంచీపురం, హైదరాబాదు, తాడిపత్రి నుంచి వచ్చిన అలంకార భట్టారు స్వాములు చేశారు. ఉత్సవాల్లో భాగంగా 800 మంది మహిళలకు ప్రసాదం, పసుపుకుంకుమ, గాజులు, రవికెలు సంస్థ తరపున అందజేశారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక బోధకుడు కల్లె వేణుగోపాల శర్మ గోదాదేవి వైభవాన్ని ప్రవచించారు. కార్యక్రమంలో శ్రీగోదా విష్ణు సహస్రనామ మండలి మహిళా విభాగం సభ్యులు మారం లలిత, ధర్మరాజు వాసవి, ఇటిక్యాల సరోజ, రమా లక్ష్మీదేవి, పెట్నికోట చంద్రకళ, పల్లెర్ల శోభారాణి, కటకం అనురాధ, వై.తులసి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామి, అమ్మవారికి సమర్పించిన నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదాలుగా అందజేశారు.



ధనుర్మాస పూజల్లో భాగంగా పూలంగి సేవ నిర్వహిస్తున్న అర్చకులు



కార్యక్రమానికి హాజరైన భక్తులు

బీజేపీని విస్మరించడం విచారకరం

» రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 6: భారతీయ జనతాపార్టీని తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంలో విస్మరించడం అన్యాయమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కపిలేశ్వరయ్య అన్నారు. ప్రకాశ్ నగర్‌లోని ఆయన స్వగృహంలో శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాలను పేర్లుమార్చి తెలుగుదేశం ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఎంపీలందరూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీని కలిసి నిధులను మంజూరు చేయాలని కోరారని తెలిపారు. కేంద్రం నిధులతో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కనీసం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పేరును కూడా ఉచ్చరించకపోవడం అన్యాయమన్నారు. ముఖ్యమంత్రి ఆదివారం జిల్లాకు వస్తున్నారని, ఆయన పర్యటన సమాచారాన్ని కూడా తమ పార్టీ అగ్రనాయకులకు ఇవ్వలేదని అన్నారు. తెలుగుదేశం - భారతీయ జనతాపార్టీ నాయకుల మధ్య అంతరం రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు నరసింహవర్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కపిలేశ్వరయ్య

9న ఆప్త ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నీ



సమావేశంలో సింగం శెట్టి సోమశేఖర్ తదితరులు

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 6: సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని అమెరికన్ ప్రొగ్రెస్సివ్ తెలుగు అసోసియేషన్ (ఆప్త) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ సింగంశెట్టి సోమశేఖర్ తెలిపారు. అమృత్ సైకలాజికల్ కౌన్సెలింగ్ సెంటర్ శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకుఔట్‌డోర్ స్టేడియంలో ఈ టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ. 5 వేలు, ద్వితీయ బహుమతి రూ. 3 వేలు, ట్రోఫీలు, సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. టోర్నీలో పాల్గొనదలచిన జట్లు 9398496259 నెంబరుకు ఫోన్‌చేసి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో కార్యక్రమం డైరెక్టర్ శీలం రమేష్, నిర్వాహకులు పెద్దిగారి లక్ష్మన్న, శ్రీనివాసులు, సురేష్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామయ్య విద్యాసంస్థల వార్షికోత్సవం

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 6: ఎస్ఎల్ఎన్ గార్డెన్స్‌లో శనివారం శ్రీరామయ్య విద్యాసంస్థల 9వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీ బుట్టారేణుక హాజరై ప్రసంగించారు. క్రమశిక్షణకు మారుపేరు రామయ్య విద్యాసంస్థలు అని అన్నారు. బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. విద్యార్థునులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఆమె అభినందించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. అనంతరం ఉత్తమ ర్యాంకులు, మార్కులు సాధించిన విద్యార్థులకు ఎంపీ, ఎమ్మెల్యే జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ అన్వారి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ విజయగౌరి, జేవీ శ్రీనివాసులు, విశ్వవాణి హైస్కూల్ డైరెక్టర్ మాధవి, కళాశాల అధ్యాపకులు శేషయ్య, రవిబాబు, ఆయూబ్, శేఖర్, రామకృష్ణ, రామ్మోహన్, తులసి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బుట్టా రేణుక

8వ రోజుకు చేరిన రిలే దీక్షలు

కర్నూలు(హాస్పిటల్), జనవరి 6: బకాయి పడిన జీతాలు చెల్లించాలని కోరుతూ సెక్యురిటీ గార్డులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం 8వ రోజుకు చేరాయి. శిబిరాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పీజే చంద్రశేఖర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. జైబాలాజీ సంస్థ గార్డులతో పనిచేయించుకొని జీతాలు ఇవ్వకుండా వేధిస్తోందని ఆయన మండిపడ్డారు. అధికారులు స్పందించి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధుల నుంచి జీతాలు ఇప్పించాలని కోరారు. తక్షణమే ఏజెన్సీని తప్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



దీక్షలు చేస్తున్న సెక్యూరిటీ గార్డులు

కర్నూలు జోన్

కర్నూలు - కల్లూరు - కోడుమూరు - గూడూరు
సి.బెళగల్ - ఓర్వకల్లు

ఆంధ్రజ్యోతి 13
కర్నూలు • ఆదివారం 7 జనవరి 2018
www.andhrajyothy.com

చంద్రబాబుతోనే రాష్ట్రం సుభిక్షం: ఏరాసు

గ్రామగ్రామాన జన్మభూమి -మాఊరు సభలు






నన్నూరు జన్మభూమిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, అధికారులతో సీపీఎం నాయకుల వాగ్వాదం, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ, కల్లూరు మండలం బొల్లవరంలో లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి అందిస్తున్న ప్రత్యేకాధికారి రమణయ్య,

ఓర్వకల్లు, జనవరి 6: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హయాంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని మాజీ మంత్రి, పాణ్యం టీడీపీ ఇన్‌చార్జ్ ఏరాసు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో ఎంపీడీవో మాధవీలత, మీదివేముల గ్రామంలో తహసీల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. మీదివేముల జన్మభూమి సభలో నోడల్ ఆఫీసర్ తాహెరాసుల్తానా విద్య, ఆరోగ్యం, సంక్షేమ పథకాలు తదితర వాటిపై మాట్లాడారు. నన్నూరు జన్మభూమి సభకు మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభలో సీపీఎం పాణ్యం డివిజన్ కార్యదర్శి రామకృష్ణ, సీపీఎం నాయకులు నాగన్న గ్రామస్థులతో కలిసి జన్మభూమిని నినాదాలతో అడ్డుకున్నారు. రోడ్డుపై ఉన్న వైన్‌షాప్‌ను తక్షణమే తొలగించాలని, రోడ్డుపై వెళ్లేందుకు మహిళలు భయభ్రాంతులకు గురికావడమే కాకుండా తాగుబోతులు మహిళలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వైన్‌షాపును వారం రోజుల్లో ఎత్తివేస్తామని ఎక్సైజ్ సీఐ పద్మావతి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏరాసు ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. గ్రామంలో వైన్‌షాపును తొలగించడమే కాకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీనిచ్చారు. అనంతరం చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నారెడ్డి, టీడీపీ నాయకులు మోహన్‌రెడ్డి, గోవిందరెడ్డి, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, అస్లాంబేగ్, ఈవోఆర్డీ తిమ్మక్క, ఏవో మధుమతి, ఇంజనీర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణరావు, ఎంఈవో ఫైజున్నిసాబేగం, ఏపీవో రామకృష్ణ, ఆయా శాఖల అధికారులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

'ఆహార భద్రత పేదల హక్కు'

గూడూరు, జనవరి 6: ఆహార భద్రత చట్టం పేదవాని హక్కు అని, పేదలకు ఏమైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 1100కు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని రేషన్ షాపు 11ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ డీలర్లు రేషన్‌ను పేదలందరికీ సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఎక్కడైనా డీలర్లు వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తే 1100కు ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం సివిల్ సప్లయ్ గోడౌన్‌ను సందర్శించి చంద్రన్న కానుకలను పరిశీలించారు. ఆమె వెంట ఫుడ్ కమిటీ లైజన్ అధికారి రామాంజనేయరెడ్డి, సీఎస్‌డీటీ నవీన్‌కుమార్, గోడౌన్ ఇన్ చార్జ్ రామాంజనేయులు, డీలర్లు ఆర్తిదేవి, గోవిందు, ఇక్బాల్ తదితరులు ఉన్నారు.

'అర్హులందరికీ సంక్షేమ పథకాలు'

కల్లూరు, జనవరి 6: అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కల్లూరు తహసీల్దార్ వై.నరేంద్రనాథ్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రమణయ్య తెలిపారు. శనివారం మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో జన్మభూమి - మా ఊరు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, పాణ్యం ఏపీడీ నాగరాజు నాయుడు, మండల టీడీపీ కన్వీనర్ రామాంజనేయులు అధికారులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయ్, మస్తాన్‌నాయుడు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

'పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం'

గూడూరు జనవరి 6:

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నగర చైర్‌పర్సన్ ఇందిరాసుభాషిణి అన్నారు. శనివారం గూడూరు నగర పంచాయతీ పరిధిలో 7,8 వార్డులకు సంబంధించి జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. చైర్ పర్సన్ ఇందిరా సుభాషిణి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నయూమ్ అహమ్మద్, కౌన్సిలర్ పద్మావతి, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహమూర్తి, ఏఈ పవన్‌కుమార్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌పీరా, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

సి.బెళగల్, జనవరి 6: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తామని తహసీల్దార్ అన్వర్‌హుసేన్ అన్నారు. శనివారం సి.బెళగల్ మండల పరిధిలోని గుండ్రేవుల గ్రామంలో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం సర్పంచ్ సుజనప్రియ అధ్యక్షతన నిర్వహించారు. తహసీల్దార్ అన్వర్ హుసేన్ మాట్లాడుతూ సమస్యలేమైనా ఉంటే జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిద్ధలింగమూర్తి, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నాగేశ్వరరావు, ఎల్‌ఎల్‌సీ ఏఈ విజయకుమార్, హౌసింగ్ ఏఈ విజయభాస్కర్‌రెడ్డి, విద్యుత్ ఏఈ వినోద్‌బాబు, ఎంపీపీ నాగమణి, జడ్పీటీసీ చంద్రశేఖర్, కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్ర ప్రగతి చంద్రబాబుతోనే సాధ్యం'

గూడూరు, జనవరి 6: రాష్ట్ర ప్రగతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం గూడూరు మండలంలోని ఆర్.కానాపురం గ్రామంలో సర్పంచ్ మద్దిలేటి అధ్యక్షతన 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు సారథ్యంలో కోడుమూరు నియోజకవర్గానికి అన్ని రకాలైన సంక్షేమ పథకాలు అందించామని పేర్కొన్నారు. అనంతరం కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్నబీమా, విద్యార్థులకు ఉపకార వేతనాలు వంటి సంక్షేమ పథకాలు పంపిణీ చేశారు. ఓడీఎఫ్ గ్రామంగా చేసిన అధికారులను, సర్పంచ్‌ను పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ ఏసన్న, నోడల్ అధికారి కళ్యాణం, నగర వైస్ చైర్మన్ రామాంజనేయులు, టీడీపీ నాయకులు కరుణాకర్‌రాజు, ఎల్ . వెంకటేశ్వర్లు, మండల టీడీపీ అధ్యక్షులు సురేష్, అనుగొండ గంగాధర్, గుడిపాడు మహేశ్వరరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణ, మన్యంకొండ, ఎంపీడీవో నాగేశ్వరరెడ్డి, తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఏవో మాధురి, ఏపీఎం శ్రీనివాసగౌడ్, పంచాయతీరాజ్ ఏఈ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.






గూడూరులో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ ఇందిరాసుభాషిణి, సి.బెళగల్ మండలం గుండ్రేవులలో మాట్లాడుతున్న తహసీల్దార్ అన్వర్‌హుసేన్, ఆర్.కానాపురంలోచంద్రన్న బీమా పత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మీదివేములలో మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ తాహెరాసుల్తానా

'అంబేద్కర్ విగ్రహంపై దాడిచేసిన వారిని శిక్షించాలి'

గూడూరు, జనవరి 6: గూడూరు పట్టణంలోని పాతబస్టాండ్ ప్రాంతంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన దుండగులను వెంటనే పట్టుకొని శిక్షించాలని ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్ మణిరాజ్‌మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మణిరాజ్ ఆధ్వర్యంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఏఎస్ఐ గోపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్ మణిరాజు మాట్లాడుతూ గూడూరు పాతబస్టాండ్‌లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు విగ్రహంపై దాడిచేశారన్నారు. విగ్రహానికి ముఖాన్ని ధ్వంసం చేశారన్నారు. ఈ సంఘటనపై శనివారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేసి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు రత్నమయ్య, నాగరాజు, ఏసేపు, ప్రసాద్, పాల మద్దిలేటి, కర్రెన్న తదితరులు ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ గోపాల్ పరిశీలించారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

సంక్షిప్తం

సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



పోస్టర్‌ను విడుదల చేస్తున్న సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జె.మోహన్

గూడూరు జనవరి 8: ఈ నెల 10, 11, 12 తేదీల్లో ఆలూరులో జరిగే సీపీఎం జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జె.మోహన్ పిలుపునిచ్చారు. శనివారం గూడూరు పట్టణంలో మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గూడూరు పట్టణ కార్యదర్శి రాజశేఖర్, సీఐటీయూ మండల అధ్యక్షుడు రాజు, హమాలీ సంఘం నాయకులు మునెప్ప, సుధాకర్, రంగన్న, దేవదానం, జేమ్స్, దేవరాజు, మాధవరంగడు తదితరులు పాల్గొన్నారు.

'అందరికీ ఇళ్లు టీడీపీతోనే సాధ్యం'

కల్లూరు, జనవరి 6: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మారెన్న అన్నారు. శనివారం కల్లూరు మండలం లక్ష్మీపురంలో జన్మభూమి - మా ఊరు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ ఎంపీడీవో అజాంఖాన్, ఎంపీపీ వాకిటి మాధవి, ఎంఈవో శ్రీరాములు పాల్గొన్నారు. అనంతరం అర్హులకు రేషన్‌కార్డులు, చంద్రన్న కిట్లు, ఎంపీపీ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

'ప్రభుత్వ పథకాల్లో ప్రజల భాగస్వామ్యం'



32వ వార్డు జన్మభూమిలో మాట్లాడుతున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత

కల్లూరు, జనవరి 6: ప్రజలు ప్రభుత్వ పథకాలలో భాగస్వాములు కావాలని పాణ్యం వైసీపీ ఎమ్మెల్యే గౌరుచరిత అన్నారు. నగరంలోని 31, 32 వార్డుల్లో 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పాండురంగారావు, సూపరింటెండెంట్ శ్రీహరి, ఎస్ఈ శివరామిరెడ్డి, ఎంఈ శ్రీనివాసమూర్తి, కల్లూరు సింగిల్ విండో అధ్యక్షుడు ఎన్వీ రామకృష్ణ పాల్గొన్నారు. పథకాల అమలుపై ప్రభుత్వం 1100 టోల్‌ఫ్రీ నెంబరు అందుబాటులోకి తెచ్చిందని వివరించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న కిట్లు పంపిణీ చేశారు. అర్బన్ సీడీపీవో విజయలక్ష్మి, గోపి, సంపతి లక్ష్మీరెడ్డి, వెంకటేశ్‌బాబు, నరసింహులు, వైసీపీ ఫిరోజ్, చంద్రశేఖరప్ప పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ చేసిన ఎంవీఐ

మంత్రాలయం, జనవరి 6: స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో శనివారం ఆదోని ఎంవీఐ కుసుమ వాహనాలను తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ అధికలోడుతో ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వాహనదారులు మీతివి ఎరిన వేగంతో నడపరాదని ఆమె సూచించారు.


ఆర్‌సీలు పరిశీలిస్తున్న కుసుమ

సమస్యల్లో వగరూరు

- కలుషిత తాగునీటి సరఫరా.. రోగాల బారిన ప్రజలు
- పారిశుధ్య పనులు చేపట్టని అధికారులు
- పీహెచ్‌సీలో అందుబాటులో ఉండని వైద్యులు


రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు

మంత్రాలయం మండలంలోని వగరూరు ప్రజలు సమస్యలతో అల్లాడుతున్నారు. గ్రామంలో కలుషిత నీరు సరఫరా చేస్తుండడంతో తాగునీటి కోసం పొలాల్లోకి వెళుతున్నారు. పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో గ్రామంలో అపరిశుభ్రత తాండవిస్తోంది. పీహెచ్‌సీ ఉన్నా వైద్యులు సరిగా రాకపోవడంతో చిన్న రోగమొచ్చినా ఆదోనికి వెళ్లాల్సి వస్తోందని గ్రావస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మంత్రాలయం రూరల్, జనవరి 6: ప్రభుత్వాలు మారినా వగరూరు గ్రామం మాత్రం సమస్యల వలయంలో చిక్కుకుంది. కనీస సౌకర్యాలైన తాగునీరు, పారిశుధ్య పనులకు నోచుకోక ప్రజలు అవస్థలు పడుతున్నారు. తమ గ్రామంలో ఏడువేల జనాభా ఉన్నా, అధికారులు, పాలకులు పట్టించుకో వడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కలుషిత నీటి సరఫరా

గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శివార్లలోని వంకలో బోరు వేసి ఓవర్‌హెడ్ ట్యాంకు నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే ఈ నీటిని శుద్ధిచేయక పోవడతో కలుషిత నీరు వస్తోందని, ఈ నీటిని తాగి రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామస్థులు తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామ సమీపంలోని వ్యవసాయ బోర్ల ద్వారా నీటిని తెచ్చుకుంటున్నారు.

డ్రైనేజీ కాలువలు లేక ఇబ్బందులు

గ్రామంలో అధికారులు సీసీ రోడ్లు వేసి, డ్రైనేజీలు నిర్మించకపోవడంతో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. ఇక వర్షాకాలంలో మురుగునీరు, వర్షపు నీరు కలిసి దుర్వాసన వస్తోందని గ్రామస్థులు అంటున్నారు.

పీహెచ్‌సీలో అందని సేవలు..

తమ గ్రామంలో పీహెచ్‌సీ సబ్‌సెంటర్ ఉన్నా ఆ స్థాయిలో వైద్యసేవలు అందడంలేదని గ్రామస్థులు వాపోతున్నారు. వైద్యులు విధులకు సరిగా హాజకావడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో చిన్నపాటి రోగమొచ్చినా ఆదోనికి వెళ్లాల్సి వస్తోందని అంటున్నారు. జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి తమ గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఇళ్లముందే మురుగు నీరు



సీసీ రహదారి నిర్మించినా, డ్రైనేజీ ఏర్పాటు చేయ లేదు. ఇళ్ల ముందు మురుగునీరు చేరి అపరిశుభ్రంగా ఉంది. దోమలు వ్యాప్తిచెంది రోగాల బారిన పడుతు న్నాం. అధికారులు స్పందించాలి - **నజియా, గ్రామస్థురాలు.**

స్వచ్ఛ గ్రామంగా మారుస్తాం

గ్రామంలో పారిశుధ్య పనులు చేయించాం. డ్రైనేజీ నిర్మించి, స్వచ్ఛ గ్రామంగా మారుస్తాం

- ఏసన్న, సర్పంచ్ వగరూరు

● సందడి


చెరుకులను కొనుగోలు చేస్తున్న యువకులు, మహిళలు

ఎమ్మిగనూరు , జనవరి 6 : ఎమ్మిగనూరులో జాతర సందర్భంగా చెరుకు గడెలు, మిఠాయి దుకాణాల వద్ద సందడి నెలకొంది. ప్రజలు వాటిని కొనుగోలు చేస్తూ కనిపించారు.


మిఠాయిలు ఇళ్లకు తీసుకెలుతూ..

బనశంకరి దేవి కుంభోత్సవం


పూజలు చేస్తున్న టీడీపీ నాయకులు

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 6: సులేకేరి బనశంకరి దేవి కుంభోత్సవం శనివారం కన్నుల పండువ గా జరిగింది. అర్చకులు దేవికి ఆకుపూజ, దీపారాధన, మహామంగళ హారతి నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి దేవిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. నైవేద్యాన్ని సమర్పించి పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా బనశంకరి దేవిని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ చెన్నబసప్ప, వెంకట ఎతిరాజు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికే జన్మభూమి'

ఎమ్మిగనూరు రూరల్, జనవరి6: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమిని చేపట్టిందని ప్రత్యేక అధికారి దుర్గా ప్రసన్నబాబు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం కందనాతి, కడివెళ్ల గ్రామాల్లో అధికారులు జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. మసీదుపురం గ్రామంలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు సర్పంచ్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంకటగిరి గ్రామంలోని పాఠశాలలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని, విద్యార్థులు ఇంటి నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుందని హెచ్‌ఎం సత్యనారాయణ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

'తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు'


సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న తిక్కారెడ్డి


కుడా చైర్మన్ సోమిశెట్టి, తిక్కారెడ్డి

ఎమ్మిగనూరు (కౌతాళం)/ పెద్దకడుబూరు / కోసిగి రూరల్/ మంత్రాలయం రూరల్, జనవరి 6: ఎరిగేరి, పరిసర గ్రామాలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా తీర్చడం కోసం ప్రభుత్వం రూ. 4.60 కోట్ల నిధులను మంజూరు చేసిందని టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి తెలిపారు. శనివారం ఎరిగేరి, తోవి గ్రామాల్లో జన్మభూమి సభలను నిర్వహించారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సీఎం చంద్రబాబు రూ.4.60 కోట్లను మంజూరు చేశారని, టెండర్లు సైతం పూర్తయ్యాయన్నారు. ఎరిగేరి గ్రామంలో దాదాపు రూ. 80లక్షలను వ్యయం చేసి పలు అభివృద్ధి పనులను చేపట్టామని, మరో రూ. 60 లక్షల కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. లోటు సీఎం కుర్చీ కోసమే జగన్ పాదయాత్ర చేస్తున్నాడని దుయ్యబట్టారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులను, సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, చెన్నబసప్ప, ఎంపీపీ లక్ష్మి, ఎంపీడీవో బంగారమ్మ, తహసీల్దార్ శ్రీనివాసరావు, సురేష్ నాయుడు, వెంకటపతిరాజు పాల్గొన్నారు.

పెద్దకడుబూరులో,

వైసీపీ అధ్యక్షుడు జగన్‌ను ప్రజలు నమ్మరని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు విమర్శించారు. శనివారం కంబళదిన్నె, జాలవాడి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. కంబళదిన్నె గ్రామస్థులు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. టీడీపీ ఇన్‌ఛార్జి తిక్కారెడ్డి, జిల్లా కార్యదర్శి రమా కాంత రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బసల దొడ్డి ఈరన్న, ఎంపీడీవో వర ప్రసాద్, తహ సీలార్ రమాదేవి, ఏవో హేమలత, ఎపీఎం పుష్పావతి, సర్పంచ్ లక్ష్మి, ఏసేపు పాల్గొన్నారు.

కోసిగి రూరల్‌లో :

అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయమని టీడీపీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పల్లెపాడు, జంపాపురం గ్రామాల్లో సర్పంచులు చంద్రన్న, భవాని అధ్యక్షతన జన్మభూమి నిర్వహించారు. నోడల్ అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో వరలక్ష్మి, డీటీ రజినీకాంత్‌రెడ్డి, కోసిగి సర్పంచ్ ముత్తురెడ్డి, నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, వక్రాని వెంకటేశ్వర్లు అధికారులు పాల్గొన్నారు

మంత్రాలయం రూరల్‌లో..

పేదలను అభివృద్ధి చేసేందుకే ప్రభుత్వం జన్మభూమిని ప్రవేశపెట్టిందని టీడీపీ నాయకుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రచ్చుమర్రి, సుంకేశ్వరి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. నోడల్ అధికారి బాలునాయక్, ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ పద్మనాభరావు, ఎంఈవో ఈరన్న, ఏవో శివశంకర్, ఈవోఆర్డీ మల్లికార్జున పాల్గొన్నారు.

సంక్షిప్తం

'నేడు వగరూరు, తిమ్మాపురంలో జన్మభూమి'

మంత్రాలయం, జనవరి 6: మండలంలోని వగరూరు, వి. తిమ్మాపురం గ్రామాల్లో నేడు జన్మభూమి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సమస్యల అధికారుల దృష్టికి తీసుకోచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

రథోత్సవం

మంత్రాలయం, జనవరి 6: పాతఊరు వెంకటేశ్వరస్వామి రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి, స్వామివార్లను అలంకరించి పల్లకిలో ఊరేగించారు. అనంతరం రజత రథంపై ఆశీనులను చేసి ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. అనంతరం స్వామివారికి ఊంజల సేవ నిర్వహించి విశేష పూజలు చేశారు.

ఆలయ నిర్మాణానికి తిక్కారెడ్డి విరాళం


విరాళం అందజేస్తున్న టీడీపీ నాయకులు

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 6: సులేకేరిలో నిర్మిస్తున్న బనశంకరి దేవి (బందమ్మఅవ్వ) ఆలయ నిర్మాణానికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి రూ. లక్ష విరాళం ప్రకటించారు. శనివారం మొత్తాన్ని వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, మాజీ చైర్మన్ చెన్నబసప్ప, సుధీర్‌రెడ్డి గ్రామ పెద్దలకు అందజేశారు. వారు మాట్లా డుతూ మంత్రాలయం నియోజకవర్గంలో ఆలయాల నిర్మాణానికి తిక్కారెడ్డి ఎల్లవేళలా సాయం చేస్తారన్నారు. అనంతరం టీడీపీ నాయకులను సత్కరించారు. సింగిల్ విండో ఉపాధ్యక్షుడు వెంకటప తిరాజు, సర్పంచ్ నాగిరెడ్డి, ఎంపీటీసీ దేవిరెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం


రోడ్డును ప్రారంభిస్తున్న శ్రీనివాసరెడ్డి

కోసిగి రూరల్, జనవరి 6: పల్లెపాడు గ్రామంలో ఎస్‌డీఎఫ్ స్పెషల్ గ్రాంట్ నిధులు రూ. 6.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును శుక్రవారం టీడీపీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో రహదారి లేక ఇబ్బందులు పడేవారని, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రహదారులు నిర్మిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరోసారి టీడీపీకే పట్టం కట్టాలని కోరారు. సాగునీటి సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్ర, పంచాయతీ రాజ్ ఏఈ యుగంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

నందికొట్కూరు

దాతకు సన్మానం

జూపాడుబంగ్లా, జనవరి 6: పారుమంచాల ప్రాథమిక పాఠశాలలో విద్యుత్ సౌకర్యం కల్పించిన దాత శరభారెడ్డికి ఎంఈవో శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు సువర్ణమ్మ శనివారం సన్మానించారు. విద్యుత్ లేక విద్యార్థులు, ఉపాధ్యాయుల ఇబ్బందులు చూసి గ్రామానికి చెందిన శరభారెడ్డి రూ. 30వేలు ఖర్చు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించారు. గ్రామస్థులు, ఉపాధ్యాయులు శరభారెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



శరభారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్తం

శిక్షణ శిబిరం ప్రారంభం

నందికొట్కూరు టౌన్, జనవరి 6: కర్నూలులో నిర్వహించే జాతీయ సెపక్‌తక్రా పోటీల్లో పాల్గొనే బాలికల జాతీయ జట్టుకు నందికొట్కూరు పట్టణంలో శనివారం శిక్షణ శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ కేవీఎన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరులో నిర్వహించే క్రీడలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. 10జిల్లాల నుంచి 18మంది క్రీడాకారులు శిక్షణకు హాజరవుతున్నట్లు శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఫిజికల్ డైరెక్టర్ శంకరరెడ్డి, జిల్లా స్కేటింగ్ అధికారి సునీల్‌కుమార్, శిక్షకులు అమర్‌నాథ్, శ్రీధర్ పాల్గొన్నారు.

'నిధులు మంజూరు'

పగిడ్యాల, జనవరి 6: మండలంలోని పగిడ్యాల, ప్రాతకోట, ముచ్చుమర్రి, నెహ్రూనగర్ జడ్పీ పాఠశాలల్లోని విద్యార్థుల కోసం మరుగుదొడ్ల నిర్మించేందుకు నిధులు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జ్యోతి తెలిపారు. ఒక్కొక్క పాఠశాలకు స్వచ్ఛభారత్ కింద రూ. 2లక్షలు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

'నైపుణ్యానికి ఉద్యోగాలు వరిస్తాయి'

నందికొట్కూరు టౌన్, జనవరి 6: నైపుణ్యం ఉన్న ప్రతి విద్యార్థికి ఉద్యోగాలు వరిస్తాయని ఐఎల్ఎం హెచ్ఆర్ గౌస్‌పాషా అన్నారు. బసిరెడ్డి డిగ్రీ కళాశాలలో శనివారం బెంగళూరుకు చెందిన ఐఎల్ఎం కంపెనీ వారు తృతీయ సంవత్సరం విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. 43 మంది విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో వారిని ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఇవి ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రమేష్‌రెడ్డి, శ్రీనాథ్, రమేష్, శ్రీకాంత్, ప్రిన్సిపాల్ జాన్ ఏలిషాబాబు పాల్గొన్నారు.

కానుకలు పంపిణీ



కానుక అందజేస్తున్న ముర్తుజావలి

నందికొట్కూరు టౌన్, జనవరి 6: నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో చంద్రన్న సంక్రాంతి కానుకలను రేషన్ డీలర్లు శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పట్టణంలోని 5వ వార్డులో కౌన్సిలర్ ముర్తుజావలి, 14వ వార్డులో సురేంద్ర చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తుందన్నారు. వార్డుల అభివృద్ధి చెందేందుకు ప్రజలు సహకరించాలన్నారు.

వారికే ఎక్కువ రుణమాఫీ: జడ్పీ చైర్మన్

జూపాడుబంగ్లా, జనవరి 6: రైతు రుణమాఫీ ఎక్కువగా వైసీపీ అధినేత జగన్ వద్దకు వెళ్లేవారికే అయిందని జిల్లా పరిషత్ చైర్మన్ మల్లెల రాజశేఖర్ అన్నారు. మండలంలోని మండ్లెం గ్రామంలో శనివారం సర్పంచు శివమ్మ అధ్యక్షతన జన్మభూమి మాఊరు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ రాజశేఖర్, టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ మాట్లాడుతూ జన్మభూమి రాజకీయాల కోసం కాదని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. మూడున్నరేళ్ల టీడీపీ పాలనలో నియోజకవర్గంలో రూ.120 కోట్లతో సీసీ, బీటీ రోడ్లు వేశామని తెలిపారు. మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 2లక్షల ఓటర్లకు గాను రాష్ట్ర ప్రభుత్వం మూడు వేలు, కేంద్ర ప్రభుత్వం వెయ్యి గృహాలను మంజూరు చేసిందన్నారు. జిల్లాకు కొత్తగా 15వేల గృహాలు మంజూరయ్యాయని, నందికొట్కూరుకు మరో వెయ్యి గృహాలు వస్తాయని తెలిపారు. మండల ఉపాధ్యక్షురాలు అరుణమ్మ, మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఇళ్ల స్థలాల కోసం 250 మంది దరఖాస్తులు ఇచ్చారని, వారికి స్థలాను కేటాయించాలని కోరారు. అనంతరం చంద్రన్న బీమా పత్రాలను పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకట రమణయ్య, తహసీల్దార్ జాకీర్‌హుసేన్, ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏవో వెంకట రంగారెడ్డి, ఎంఈవో శ్రీనివాసులు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు గిరీశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మండ్లెంలో బీమా పత్రాలను అందజేస్తున్న రాజశేఖర్, మాండ్ర



పట్టణంలో చంద్రన్న బీమా పత్రం అందజేస్తున్న దృశ్యం



ముచ్చుమర్రిలో చంద్రన్న బీమా అందజేస్తున్న అధికారులు

తాగునీటి సమస్యపై ఆగ్రహం

నందికొట్కూరురూరల్, జనవరి 6: ఇప్పటి వరకు నాలుగుసార్లు జన్మభూమి సభలు నిర్వహించారని, ఇంతవరకు ఒకటో వార్డులో నీటి సమస్య పరిష్కరించలేదని, అలాంటప్పుడు జన్మభూమి ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని వడ్డెమాను గ్రామంలో శనివారం సర్పంచ్ రత్నమ్మ ఆధ్యక్షతన జన్మభూమి మాఊరు గ్రామసభ నిర్వహించారు. సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి నిర్వహిస్తున్నామని చెబుతూ, తమ వార్డులో నీటి సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని అధికారులను నిలదీశారు. సభలో పాల్గొన్న జడ్పీచైర్మన్ రాజశేఖర్ జోక్యం చేసుకొని ఒకటో వార్డులో నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు జడ్పీచైర్మన్ రాజశేఖర్, ఎంపీపీ ప్రసాదరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి సుదర్శన్ కుమార్, తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీవో రాజశేఖర్, ఏవో శశిధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికే జన్మభూమి'

నందికొట్కూరుటౌన్, జనవరి 6: ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని మున్సిపల్ కమిషనర్ కేవీఎన్ రెడ్డి, డీఈ నాగభూషణం రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 13, 14, 17వ వార్డులలో నిర్వహించిన జన్మభూమిలో వారు మాట్లాడారు. అర్హులైన పేదలు పింఛన్లు, రేషన్‌కార్డులు, గృహాలు, మరుగుదొడ్లకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జన్మభూమిలో అన్ని శాఖల అధికారులు హాజరవుతున్నారని, ప్రజలు వారి సమస్యలను లిఖిత పూర్వకంగా అందజేయాలన్నారు. అనంతరం చంద్రన్న బీమా, చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బమ్మ, పీడీ రామాంజనేయులు, కౌన్సిలర్లు సురేంద్ర, చంద్రశేఖర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

'పేదలందరికీ సంక్షేమ పథకాలు'

పగిడ్యాల, జనవరి 6: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు మండల నోడల్ అధికారి వీరారెడ్డి తెలిపారు. మండలంలోని కొత్తముచ్చుమర్రి గ్రామంలో శనివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీ కింద రైతులకు వ్యవసాయ పరికరాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇంటిస్థలాలు, గృహాల కోసం ప్రజలు దరఖాస్తులను అందజేశారు. జన్మభూమి సభను వ్యవసాయ శాఖ జేడీఏ ఉమామహేశ్వరమ్మ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచు దాసు, ఎంపీటీసీ గోవిందమ్మ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి: పీఆర్‌టీయూ

జూపాడుబంగ్లా, జనవరి 6: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని పీఆర్‌టీయూ నాయకులు శనివారం మండ్లెంలో నిర్వహించిన జన్మభూమిలో మాండ్ర శివానందరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ నాయకులు జాకీర్, చంద్రకళావతి మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 1.34 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయుల నియామకాలు జరిగాయని తెలిపారు. వీరందరూ సీపీఎస్‌తో నష్టపోతున్నారని, పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీపీఎస్ అమలు చేసిన తరువాత 13ఏళ్ల కాలంలో 280 మంది ఉద్యోగులు మృతిచెందారని తెలిపారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేందుకు కృషి చేయాలని కోరారు. శివానందరెడ్డి మాట్లాడుతూ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

స్వచ్ఛ జన్మభూమిపై విద్యార్థుల ర్యాలీ

నందికొట్కూరు రూరల్, జనవరి 6: మండలంలోని వడ్డెమాను గ్రామంలో సాయిరాం డిగ్రీ కళాశాల విద్యార్థులు జన్మభూమిలో భాగంగా శనివారం స్వచ్ఛతసేవ, స్వచ్ఛ జన్మభూమిపై ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డు నిర్మించుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో జడ్పీచైర్మన్ రాజశేఖర్, ఎంపీపీ ప్రసాదరెడ్డి, నోడల్ అధికారి సుదర్శన్‌కుమార్, సర్పంచు రత్నమ్మ, మాజీ సర్పంచు సత్యనారాయణరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ పాల్గొన్నారు.



వడ్డెమాను గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

'విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి'

నందికొట్కూరు టౌన్, జనవరి 6: విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని కోనిదేల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యం, డిప్యూటీ తహసీల్దార్ జయన్న తెలిపారు. సంక్రాంతి పండుగ, 5వ విడత జన్మభూమి పురస్కరించుకొని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ఉపాధ్యాయులు పద్మావతి, నీరజ, ఉమామహేశ్వరిలను అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్, ఉపాధ్యాయులు ప్రసాద్, ఖాజా హుసేన్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

'పాడిగేదెలను కొనుగోలు చేయాలి'

నందికొట్కూరు రూరల్, జనవరి 6: ఎస్సీ బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసి లబ్దిదారులకు పాడిగేదెలు కొనుగోలు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. డివిజన్ కార్యదర్శి రఘురాంమూర్తి మాట్లాడుతూ పాడిగేదెలను ఇతర రాష్ట్రాలలో కొనుగోలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసిన గేదెలు ఇక్కడి వాతావరణం అనుకూలించక మృతి చెందుతున్నాయని తెలిపారు. అనంతరం అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్, ఖాజా మెహిద్దీన్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

పత్తికొండ

పత్తికొండ - దేవనకొండ - మద్దికెర - తుగ్గలి

నేడు కొత్తపల్లిలో వైసీపీ రచ్చబండ

పత్తికొండటౌన్, జనవరి 6: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివారం వైసీపీ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ నాయకుడు కొత్తపల్లి బలరాముడు తెలిపారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ సాయంత్రం 5గంటలకు కొత్తపల్లి గ్రామంలో జరిగే రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకులపాడు శ్రీదేవి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కొనసాగుతున్న జన్మభూమి

- తెర్నేకల్లులో రసాభాస
- పగిడిరాయి, కడమకుంట్లలో రెండు గంటలు ఆలస్యం


చందోలి జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు


రేషన్‌కార్డు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ వరలక్ష్మి

పత్తికొండటౌన్, జనవరి 6: జన్మభూమి మా ఊరు కార్యక్రమం పవిత్రమైనదని నోడల్ అధికారి సుభాషణ్‌రావు, ఎంపీడీవో శ్రీదేవి, తహసీల్దార్ రమణారావు అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం శనివారం చందోలి, చిన్నహుల్తి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో సంక్షేమ పథకాలు అర్జీలు పెట్టుకున్న ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకుంటే అర్హులైన వారికి పథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి పేదవాడికి ఆర్థికం చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం పథకాలను చేపట్టిందన్నారు. కార్యక్రమాల్లో చందోలి ఉపసర్పంచ్ హేమ్లానాయక్, ఎంపీటీసీ లక్ష్మి, టీడీపీ నాయకులు రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

ప్రజా సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని తెర్నేకల్లు గ్రామస్థులు, సీపీఎం నాయకులు రాఘవరెడ్డి, పరమేష్‌లు ధ్వజమెత్తారు. తెర్నేకల్లు, పాలకుర్తి గ్రామాల సర్పంచులు రాజన్న, సుధారాణి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెర్నేకల్లు గ్రామంలో జరిగిన జన్మభూమిలో ఆ గ్రామస్థులు మాట్లాడుతూ హంద్రీనీవా కాలువలను పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని, మండలంలో ఉన్న చెరువులకు నీటిని మళ్లింపు చేయాలని, శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, హంద్రీవాగులో ఉన్న కంపచెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. సమస్యలను చెప్పుకోవడానికి కూడా మండల నోడల్ అధికారి ఒప్పుకోకపోవడంతో కొద్దిసేపు జన్మభూమి పాలకుర్తి గ్రామంలో అధికారుల ప్రసంగాలతో జన్మభూమిని ముగించారు. రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషా, డిప్యూటీ తహసీల్దార్ ఆదినారాయణ, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు మహబూబ్‌బాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్‌ఐ హాజీమాలాంగ్‌బాబా, ఈవోపీఆర్డీ ఆగస్టీన్, ఏఎస్‌వో ఆదినారాయణ, ఏపీఎం వందన, ఏపీవో కృష్ణమోహన్, పశువైద్యాధికారి బాలకృష్ణ, విద్యుత్ ఏఈ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దికెరలో..

జన్మభూమి మా ఊరు కార్యక్రమంతో సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీపీ పద్మావతి, జడ్పీటీసీ పురుషోత్తంచౌదరి, నోడల్ అధికారి నారాయణనాయక్, తహసీల్దార్ వేణుగోపాల్‌లు అన్నారు. యడవలి గ్రామంలో సర్పంచ్ నెట్టికంఠమ్మ అధ్యక్షతన శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని కోరారు. రాయితీ కింద మంజూరైన తైవాన్‌పంపులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, ఎంపీడీవో సుధాకర్‌రాజు, వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్, హౌసింగ్ ఏఈ శివరామకృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏపీవో రామకృష్ణ, ఎంపీటీసీ ఆనంద్, కార్యదర్శి సంజప్ప, వీఆర్వో రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

జన్మభూమి మాఊరు కార్యక్రమం ఏర్పాటు చేస్తే అధికారులు నిర్లక్ష్యంతో రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులు వెనుదిరిగారు. పగిడిరాయి, కడమకుంట్ల గ్రామాల్లో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అయితే 9గంటలకు ప్రారంభం చేయాల్సిన అధికారులు 11.20గంటలకు ప్రారంభం చేయడంతో వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన ప్రజలు తీవ్ర నిరాశ చెందారు. అలాగే ఎంపీపీ కొమ్మే వెంకటేష్ ఉదయాన్నే వచ్చి ఎదురు చూస్తున్నా అధికారులు రాకపోవడంతో నిరీక్షించాల్సి వచ్చింది. అనంతరం సమావేశాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ప్రతిజ్ఞ చేసి పింఛన్, రేషన్‌కార్డు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. అలాగే వివిధ సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. పగిడిరాయిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు దరఖాస్తు చేసుకున్నా ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వరలక్ష్మి, ఎంపీపీ కొమ్మేవెంకటేష్, స్పెషల్ అధికారి చిన్నయ్య, డిప్యూటీ తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఆర్ఐ మధుభూషణరావు, ఏఈలు నాగరాజు, బాబుజాన్, వ్యవసాయాధికారి కృష్ణకిశోర్‌రెడ్డి, వీఆర్వోలు జయరామిరెడ్డి, రవి, ఏపీఎం కృష్ణమూర్తి, ఏపీవో మాధవశంకర్, సర్పంచ్ రామలక్ష్మి, మాజీ సర్పంచ్ పక్కీరప్ప పాల్గొన్నారు.


తెర్నేకల్లులో అధికారులతో గ్రామస్థుల వాగ్వాదం


మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

సీపీఐ కార్యదర్శుల ఎన్నిక

పత్తికొండటౌన్, జనవరి 6: పత్తికొండ మండల కార్యదర్శి సుధాకర్, పట్టణ కార్యదర్శిగా సురేంద్రకుమార్ ఎన్నికయ్యారు. శుక్రవారం ఈసార్ భవన్‌లో మండల, పట్టణ మహాసభల్లో ఇరువురిని కార్యదర్శులుగా ఎన్నికున్నారు. పట్టణ సహాయ కార్యదర్శులుగా జీ.నెట్టికంఠయ్య, గుండుబాషాను ఎన్నుకున్నారు. **మద్దికెరలో..**

మండలంలోని మదనంతపురం గ్రామానికి చెందిన కురువ పాపన్న సీపీఐ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శనివారం పార్టీ వర్గాలు ఉత్తర్వులు పంపారు. పత్తికొండ మండల మహాసభలో మద్దికెర నూతన కమిటీని ఎంపిక చేశారు. సహాయ కార్యదర్శిగా పెరవలి గ్రామానికి చెందిన నెట్టికంఠయ్యను ఎన్నుకున్నారు. పీజే చంద్రశేఖర్, సీపీఐ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, భీమలింగప్పల ఆధ్వర్యంలో కమిటీని ఎంపిక చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల మాజీ కార్యదర్శి హనుమప్ప, సీపీఐ నాయకులు సంజీవులు, నాగరాజు, కోదండరాముడు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

సీపీఐ మండల కార్యదర్శిగా రోళ్లపాడు వెంకటేష్‌ను ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు నిరంతర పోరాటాలు సాగిస్తామన్నారు.

'జయప్రదం చేయండి'

పత్తికొండ, జనవరి 6: సీపీఎస్ అంతం.. ఉద్యోగుల పంతం అంటూ పత్తికొండలో జనవరి 9న నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని వివిధ పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వెళ్లిన జేఏసీ నాయకులు అధ్యాపకులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. జిల్లా జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు గట్టుతిమ్మప్ప ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు టీఎండీ హుస్సేన్, అల్లీపీరాలు మాట్లాడారు. హక్కుల కోసం ప్రతి కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఐకమత్యంతో పోరాడితేనే ఏదైనా సాధించవచ్చన్నారు. అందరూ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. లేదంటే సమస్యలు ఎప్పటికీ పరిష్కారం కావన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీనివాసులు రామ్మోహన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, లోకేనాథ్, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ పాఠాలు ప్రారంభం

మద్దికెర, జనవరి 6: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ ద్వారా విద్యను అందించడం అభినందనీయని జడ్పీటీసీ పురుషోత్తంచౌదరి, ఎంపీపీ పద్మావతి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, ఎంఈవో రంగస్వామి అన్నారు. మండలంలోని యడవలి, పెరవలి గ్రామాల్లోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు మంజూరైన డిజిటల్ పాఠాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. మారుతున్న కాలానికి తగ్గట్టు విద్యార్థులకు విద్యను అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ డిజిటల్ పాఠాలు మూడు రకాలుగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేంద్ర, మధు, సీపీఐ నాగరాజు, నాగిరెడ్డి, సర్పంచ్ నెట్టికంఠమ్మ, ఎంపీటీసీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి సీఎం కృషి: శ్యాంబాబు

పత్తికొండటౌన్, జనవరి 6: ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు. పట్టణంలో 50మంది దుల్హన్ పథకం కింద, దుకాణ్‌మకాన్ మైనార్టీ లోన్ల కింద 200మందికి మంజూరుకు కృషి చేసిన కేఈ శ్యాంబాబును ముస్లింలు సన్మానించారు. శ్యాంబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ముస్లింలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రాజునాయక్, నరసింహయ్యచౌదరి, అంజినేయులుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్, సర్పంచులు తిప్పన్న, వాకిటి శీను, ఎన్‌బీకే ఫ్యాన్స్ నాయకులు శ్రీనివాసులు, మీరాహుసేన్, రంగస్వామి, మైనార్టీ సంఘం నాయకులు రఫిక్, సద్దాం, కాశీంవలి పాల్గొన్నారు.

'పాత పెన్షన్ విధానం రద్దు చేయాలి'

దేవనకొండ, జనవరి 6: కొత్తపెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఏపీ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ జాయింట్ కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి కోరారు. నోడల్ అధికారి పార్వతిదేవికి శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి ఆర్థిక భద్రత గాని, సామాజిక భద్రత గాని లేదని అన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయకపోతే ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పత్తికొండ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు సంధ్యానాయక్, విజేయుడు, ఉస్మాన్, మహబూబ్‌బాషా, శంకర్‌నాయక్, ధర్మవీర పాల్గొన్నారు.


డీపీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

'ఎస్టీలోకి ఎవరినీ చేర్చకూడదు'

తుగ్గలి, జనవరి 6: ఎస్టీ జాబితాలోకి ఏ కులాన్ని చేర్చకూడదని ఎస్టీ నాయకులు సుంకన్న ఆధ్వర్యంలో ఢిల్లీలో కేంద్ర మంత్రులు, ఎంపీలకు వినతిపత్రాలు అందజేసినట్లు ఫోన్‌లో తెలిపారు. శనివారం వారు ఫోన్‌లో మాట్లాడుతూ ఎస్టీ జాబితాలోకి వాల్మీకులను కలపకూడదని నేషనల్ ఎస్టీ కమిషనర్ నందకుమార్ సాయి, కేంద్ర న్యాయశాఖామంత్రి రామదాసులతో పాటు మరికొంతమంది ఎంపీలకు గిరిజన సంఘాల జేఏసీతో కలిసి ఢిల్లీలో వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్టీ జాబితాలో ఏ కులాన్ని చేర్చబోమని ప్రకటించాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు లక్ష్మన్న, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'భరణం చెల్లించకపోతే జైలు శిక్ష తప్పదు'



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్

పత్తికొండ, జనవరి 6: భార్యాభర్తల విడాకుల పొందిన కేసులో భార్యకు భర్త చెల్లించాల్సిన భరణం చెల్లించని పక్షంలో ఆ భార్య కోర్టును ఆశ్రయించవచ్చునని, ఆమె ఫిర్యాదు మేరకు భర్తకు జైలు శిక్ష తప్పదని మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్ తెలిపారు. శనివారం ఆయన పత్తికొండ సబ్‌జైలును తనిఖీ చేసి న్యాయ విజ్ఞాన సదస్సులో ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. భరణం కేసులో రిమాండ్‌కు వచ్చిన ఖైదీకి చట్టం గురించి ఆయన వివరించారు. జీవితాంతం భరణం చెల్లించి ఒక నెల చెల్లించకపోయినా భార్య కోర్టుకు ఫిర్యాదు చేసే హక్కు ఉంటుందని తెలిపారు. అలాగే రిమాండ్‌కు వచ్చి ఆర్థిక స్తోమత లేక, న్యాయవాదులను పెట్టుకోలేని ఖైదీలు కోర్టులను ఆశ్రయిస్తే ప్రభుత్వం తరఫున న్యాయవాది ఏర్పాటు చేస్తుందని తెలిపారు.. సబ్‌జైలులో ఖైదీలకు అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సబ్‌జైలర్ ప్రసాద్, న్యాయవాదులు రవికుమార్, జరంగిరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కొత్తపల్లిలో వైసీపీ రచ్చబండ

పత్తికొండటౌన్, జనవరి 6: మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆదివారం వైసీపీ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ నాయకుడు కొత్తపల్లి బలరాముడు తెలిపారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ సాయంత్రం 5గంటలకు కొత్తపల్లి గ్రామంలో జరిగే రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకులపాడు శ్రీదేవి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కొనసాగుతున్న జన్మభూమి

- తెర్నేకల్లులో రసాభాస
- పగిడిరాయి, కడమకుంట్లలో రెండు గంటలు ఆలస్యం



చందోలి జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



రేషన్‌కార్డు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ వరలక్ష్మి

పత్తికొండటౌన్, జనవరి 6: జన్మభూమి మా ఊరు కార్యక్రమం పవిత్రమైనదని నోడల్ అధికారి సుభాషణ్‌రావు, ఎంపీడీవో శ్రీదేవి, తహసీల్దార్ రమణారావు అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం శనివారం చందోలి, చిన్నహుల్తి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో సంక్షేమ పథకాలు అర్జీలు పెట్టుకున్న ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకుంటే అర్హులైన వారికి పథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి పేదవాడికి ఆర్థికం చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం పథకాలను చేపట్టిందన్నారు. కార్యక్రమాల్లో చందోలి ఉపసర్పంచ్ హేమ్లానాయక్, ఎంపీటీసీ లక్ష్మి, టీడీపీ నాయకులు రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

ప్రజా సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని తెర్నేకల్లు గ్రామస్థులు, సీపీఎం నాయకులు రాఘవరెడ్డి, పరమేష్‌లు ధ్వజమెత్తారు. తెర్నేకల్లు, పాలకుర్తి గ్రామాల సర్పంచులు రాజన్న, సుధారాణి అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెర్నేకల్లు గ్రామంలో జరిగిన జన్మభూమిలో ఆ గ్రామస్థులు మాట్లాడుతూ హంద్రీనీవా కాలువలను పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలని, మండలంలో ఉన్న చెరువులకు నీటిని మళ్లింపు చేయాలని, శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, హంద్రీవాగులో ఉన్న కంపచెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. సమస్యలను చెప్పుకోవడానికి కూడా మండల నోడల్ అధికారి ఒప్పుకోకపోవడంతో కొద్దిసేపు జన్మభూమి పాలకుర్తి గ్రామంలో అధికారుల ప్రసంగాలతో జన్మభూమిని ముగించారు. రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషా, డిప్యూటీ తహసీల్దార్ ఆదినారాయణ, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు మహబూబ్‌బాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్ఐ హాజీమాలాంగ్‌బాబా, ఈవోపీఆర్డీ ఆగస్టీన్, ఏఎస్‌వో ఆదినారాయణ, ఏపీఎం వందన, ఏపీవో కృష్ణమోహన్, పశువైద్యాధికారి బాలకృష్ణ, విద్యుత్ ఏఈ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దికెరలో..

జన్మభూమి మా ఊరు కార్యక్రమంతో సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీపీ పద్మావతి, జడ్పీటీసీ పురుషోత్తంచౌదరి, నోడల్ అధికారి నారాయణనాయక్, తహసీల్దార్ వేణుగోపాల్‌లు అన్నారు. యడవలి గ్రామంలో సర్పంచ్ నెట్టికంఠమ్మ అధ్యక్షతన శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని కోరారు. రాయితీ కింద మంజూరైన తైవాన్‌పంపులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, ఎంపీడీవో సుధాకర్‌రాజు, వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్, హౌసింగ్ ఏఈ శివరామకృష్ణారెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏపీవో రామకృష్ణ, ఎంపీటీసీ ఆనంద్, కార్యదర్శి సంజప్ప, వీఆర్వో రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

జన్మభూమి మాఊరు కార్యక్రమం ఏర్పాటు చేస్తే అధికారులు నిర్లక్ష్యంతో రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులు వెనుదిరిగారు. పగిడిరాయి, కడమకుంట్ల గ్రామాల్లో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అయితే 9గంటలకు ప్రారంభం చేయాల్సిన అధికారులు 11.20గంటలకు ప్రారంభం చేయడంతో వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన ప్రజలు తీవ్ర నిరాశ చెందారు. అలాగే ఎంపీపీ కొమ్మే వెంకటేష్ ఉదయాన్నే వచ్చి ఎదురు చూస్తున్నా అధికారులు రాకపోవడంతో నిరీక్షించాల్సి వచ్చింది. అనంతరం సమావేశాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. ప్రతిజ్ఞ చేసి ఫించన్, రేషన్‌కార్డు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. అలాగే వివిధ సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. పగిడిరాయిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు దరఖాస్తు చేసుకున్నా ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వరలక్ష్మి, ఎంపీపీ కొమ్మేవెంకటేష్, స్పెషల్ అధికారి చిన్నయ్య, డిప్యూటీ తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఆర్ఐ మధుభూషణరావు, ఏఈలు నాగరాజు, బాబుజాన్, వ్యవసాయాధికారి కృష్ణకిశోర్‌రెడ్డి, వీఆర్వోలు జయరామిరెడ్డి, రవి, ఏపీఎం కృష్ణమూర్తి, ఏపీవో మాధవశంకర్, సర్పంచ్ రామలక్ష్మి, మాజీ సర్పంచ్ పక్కీరప్ప పాల్గొన్నారు.



తెర్నేకల్లులో అధికారులతో గ్రామస్థుల వాగ్వాదం



మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

సీపీఐ కార్యదర్శుల ఎన్నిక

పత్తికొండటౌన్, జనవరి 6: సీపీఐ మండల కార్యదర్శి సుధాకర్, పట్టణ కార్యదర్శిగా సురేంద్రకుమార్ ఎన్నికయ్యారు. ఈసార్ భవన్‌లో మండల, పట్టణ మహాసభల్లో ఇరువురిని కార్యదర్శులుగా ఎన్నికున్నారు. పట్టణ సహాయ కార్యదర్శులుగా జీ.నెట్టికంఠయ్య, గుండుబాషాను ఎన్నుకున్నారు.

మద్దికెరలో..

మండలంలోని మదనంతపురం గ్రామానికి చెందిన కురువ పాపన్న సీపీఐ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శనివారం పార్టీ వర్గాలు ఉత్తర్వులు పంపారు. పత్తికొండ మండల మహాసభలో మద్దికెర నూతన కమిటీని ఎంపిక చేశారు. సహాయ కార్యదర్శిగా పెరవలి గ్రామానికి చెందిన నెట్టికంఠయ్యను ఎన్నుకున్నారు. పీజే చంద్రశేఖర్, సీపీఐ రాష్ట్ర నాయకులు రామచంద్రయ్య, భీమలింగప్పల ఆధ్వర్యంలో కమిటీని ఎంపిక చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల మాజీ కార్యదర్శి హనుమప్ప, సీపీఐ నాయకులు సంజీవులు, నాగరాజు, కోదండరాముడు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

సీపీఐ మండల కార్యదర్శిగా రోళ్లపాడు వెంకటేష్‌ను ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు నిరంతర పోరాటాలు సాగిస్తామన్నారు.

'జయప్రదం చేయండి'

పత్తికొండ, జనవరి 6: సీపీఎస్ అంతం.. ఉద్యోగుల పంతం అంటూ పత్తికొండలో జనవరి 9న నియోజకరవ్గ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని వివిధ పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వెళ్లిన జేఏసీ నాయకులు అధ్యాపకులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. జిల్లా జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు గట్టుతిమ్మప్ప ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు టీఎండీ హుస్సేన్, అల్లీపీరాలు మాట్లాడారు. హక్కుల కోసం ప్రతి కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఐకమత్యంతో పోరాడితేనే ఏదైనా సాధించవచ్చన్నారు. అందరూ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. లేదంటే సమస్యలు ఎప్పటికీ పరిష్కారం కావన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీనివాసులు రామ్మోహన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, లోక్‌నాథ్, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ పాఠాలు ప్రారంభం

మద్దికెర, జనవరి 6: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ ద్వారా విద్యను అందించడం అభినందనీయని జడ్పీటీసీ పురుషోత్తంచౌదరి, ఎంపీపీ పద్మావతి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, ఎంఈవో రంగస్వామి అన్నారు. మండలంలోని యడవలి, పెరవలి గ్రామాల్లోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు మంజూరైన డిజిటల్ పాఠాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. మారుతున్న కాలానికి తగ్గట్టు విద్యార్థులకు విద్యను అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ డిజిటల్ పాఠాలు మూడు రకాలుగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేంద్ర, మధు, సీఏసీలు నాగరాజు, నాగిరెడ్డి, సర్పంచ్ నెట్టికంఠమ్మ, ఎంపీటీసీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి సీఎం కృషి: శ్యాంబాబు

పత్తికొండటౌన్, జనవరి 6: ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు. పట్టణంలో 50మంది దుల్‌హన్ పథకం కింద, దుకాణ్‌మకాన్ మైనార్టీ లోన్ల కింద 200మందికి మంజూరుకు కృషి చేసిన కేఈ శ్యాంబాబును ముస్లింలు సన్మానించారు. శ్యాంబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ముస్లింలు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ రాజునాయక్, నరసింహయ్యచౌదరి, అంజినేయులుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులుగౌడ్, సర్పంచులు తిప్పన్న, వాకిటి శీను, ఎన్‌బీకే ఫ్యాన్స్ నాయకులు శ్రీనివాసులు, మీరాహుసేన్, రంగస్వామి, మైనార్టీ సంఘం నాయకులు రఫిక్, సద్దాం, కాశీంవలి పాల్గొన్నారు.

'పాత పెన్షన్ విధానం రద్దు చేయాలి'

దేవనకొండ, జనవరి 6: కొత్తపెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఏపీ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ జాయింట్ కార్యదర్శి రాంభూపాల్‌రెడ్డి కోరారు. నోడల్ అధికారి పార్వతిదేవికి శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగులకు ఎటువంటి ఆర్థిక భద్రత గాని, సామాజిక భద్రత గాని లేదని అన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయకపోతే ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పత్తికొండ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు సంధ్యానాయక్, విజేయుడు, ఉస్మాన్, మహబూబ్‌బాషా, శంకర్‌నాయక్, ధర్మవీర పాల్గొన్నారు.



డీపీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

'ఎస్టీలోకి ఎవరినీ చేర్చకూడదు'

తుగ్గలి, జనవరి 6: ఎస్టీ జాబితాలోకి ఏ కులాన్ని చేర్చకూడదని ఎస్టీ నాయకులు సుంకన్న ఆధ్వర్యంలో ఢిల్లీలో కేంద్ర మంత్రులు, ఎంపీలకు వినతిపత్రాలు అందజేసినట్లు ఫోన్‌లో తెలిపారు. శనివారం వారు ఫోన్‌లో మాట్లాడుతూ ఎస్టీ జాబితాలోకి వాల్మీకులను కలపకూడదని నేషనల్ ఎస్టీ కమీషనర్ నందకుమార్ సాయి, కేంద్ర న్యాయశాఖామంత్రి రామదాసులతో పాటు మరికొంతమంది ఎంపీలకు గిరిజన సంఘాల జేఏసీతో కలిసి ఢిల్లీలో వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్టీ జాబితాలో ఏ కులాన్ని చేర్చబోమని ప్రకటించాలని లేకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు లక్ష్మన్న, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'భరణం చెల్లించకపోతే జైలు శిక్ష తప్పదు'

పత్తికొండ, జనవరి 6: భార్యాభర్తల విడాకుల పొందిన కేసులో భార్యకు భర్త చెల్లించాల్సిన భరణం చెల్లించని పక్షంలో ఆ భార్య కోర్టును ఆశ్రయించవచ్చునని, ఆమె ఫిర్యాదు మేరకు భర్తకు జైలు శిక్ష తప్పదని మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్ తెలిపారు. శనివారం ఆయన పత్తికొండ సబ్‌జైల్‌ను తనిఖీ చేసి న్యాయ విజ్ఞాన సదస్సులో ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. భరణం కేసులో రిమాండ్‌కు వచ్చిన ఖైదీకి చట్టం గురించి ఆయన వివరించారు. జీవితాంతం భరణం చెల్లించి ఒక నెల చెల్లించకపోయినా భార్య కోర్టుకు ఫిర్యాదు చేసే హక్కు ఉంటుందని తెలిపారు. అలాగే రిమాండ్‌కు వచ్చి ఆర్థిక స్తోమత లేక, న్యాయవాదులను పెట్టుకోలేని ఖైదీలు కోర్టులను ఆశ్రయిస్తే ప్రభుత్వం తరపున న్యాయవాది ఏర్పాటు చేస్తుందని తెలిపారు.. సబ్‌జైల్‌లో ఖైదీలకు అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సబ్‌జైలర్ ప్రసాద్, న్యాయవాదులు రవికుమార్, జరంగిరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ మహమ్మద్ అబ్దుల్ జలీల్

ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు నందవరం గోనెగండ్ల



ఫుట్ ఆడుతున్న క్రీడాకారులు

హోరాహోరీగా ఫుట్‌బాల్ టోర్నమెంట్

ఎమ్మిగనూరు, జనవరి 6: నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఫుట్‌బాల్ టోర్నమెంట్ హోరాహోరీగా సాగుతోంది. శనివారం పది జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. ఎక్సైజ్ సీఐ మహేష్‌కుమార్ ప్రారంభించారు. ఎంపీపీ శంకరయ్య, రామకృష్ణనాయుడు, వేలూరు సంజన్న పాల్గొన్నారు.

సంక్షిప్తం

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ఎమ్మిగనూరు, జనవరి 6: మండలంలోని ఆదోని రోడ్డులో నవోదయ పాఠశాల వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు.. ఆస్పరి మండలం బినిగేరికి చెందిన లక్ష్మినారాయణ, రంగన్న బైక్‌పై ఎమ్మిగనూరుకు సొంత పని నిమిత్తం వచ్చి, తిరిగి వెళ్తుండగా ఆదోని నుంచి ఎమ్మిగనూరుకు వస్తున్న ఇన్నోవా వీరి బైక్‌ను ఢీ కొనడంతో ఇరువురికి గాయాలయ్యాయి. వీరిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

'నాగలదిన్నె బ్రిడ్జి పునర్‌నిర్మాణంలో విఫలం'



మాట్లాడుతున్న పురుషోత్తంరెడ్డి

ఎమ్మిగనూరు, జనవరి 6: నాగలదిన్నె బ్రిడ్జిని పునర్‌నిర్మించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారని హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తం రెడ్డి అన్నారు. శనివారం విశాల గార్డెన్‌లో ఎమ్మిగనూరు, గద్వాల, ఐజ రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2009లో బ్రిడ్జి కూలిపోయినప్పటి నుంచి ఇరు ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, ఎంపీ బుట్టారేణుక గ్రామాన్ని దత్తత తీసుకున్నా, బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఒత్తిడి తెచ్చేందుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు. తెలంగాణ నాయకులు మధుసూదన్‌రెడ్డి, భూంపురం నరసింహారెడ్డి, స్థానిక నాయకులు రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, రంగారెడ్డి, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగేంద్రప్ప, సత్యన్న, బోటు శీను, తిమ్మప్ప, మహ బూబ్ బాషా, రంగయ్యశెట్టి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన ఉత్సవాలు



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు, జనవరి 6: నీలకంఠేశ్వర స్వామి ఉత్సవాలు శనివారం ముగిశాయి. జనవరి 2వ తేదిన ప్రారంభమైన స్వామి వారి ఉత్సవాలు శనివారం రాత్రి తీర్థావలితో ముగిశాయి. చివరి రోజు ఉత్సవమూర్తిని చెక్కరథంపై ఊరేగించారు. ఆలయ కమిటీ ఈవో రామాంజినేయులు, ధర్మకర్త నాగరాజు, శివశంకర్‌లు పాల్గొన్నారు.

రైతు వర్రీ

- నియోజకవర్గంలో వరికి దోమ, అగ్గి తెగులు..
- దిగుబడి తగ్గి నష్టపోయిన రైతు



గోనెగండ్ల, జనవరి 6: గోనెగండ్ల మండలంలో సాగుచేసిన వరికి అగ్గితెగులు సోకి రైతులు తల్లడిల్లుతున్నారు. మూడేళ్లుగా వరి తమను నష్టాల్లో పడేస్తోందని ఆవేదన చెందుతున్నారు. విత్తనం వేసినప్పటి నుంచి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చినా ఇలా గింజెలు పట్టే సమయంలో తెగులు సోకడంతో పెట్టుబడి, శ్రమ వృథాగా మారిందని అంటున్నారు.

నియోజకవర్గంలోని 3,500 ఎకరాల్లో..

ఈ ఏడాది ఖరీఫ్‌లో ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాల్లో దాదాపు 3,500 ఎకరాల్లో వరి సాగు చేశారు. గోనెగండ్ల, నందవరం మండలాల్లో ఎల్లెల్సీ, బోర్లు, బావుల కింద గాజులదిన్నె, హెచ్. కైరవాడి, వేముగోడు, పుట్టపాశం, అల్వాల, కులమాల, నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె, రాయచోటి, గురుజాల, చిన్నకొత్తిలి, పెద్దకొత్తిలి, నదికైరవాడి గ్రామాల్లో అధికంగా సాగు చేశారు. ఆక్టోబరు నెలలో కురిసిన ఎడతెరపి లేని వర్షానికి అగ్గితెగులు సోకి గింజలన్నీ తాలు పడిపోయి, దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది.

తగ్గిన దిగుబడి

కరానికి 30 నుంచి 35 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం 18 నుంచి 20 క్వింటాళ్లు కూడా వచ్చేలా లేదు. దీంతో తాము అప్పులపాలు కావడం ఖాయమని అంటున్నారు.

పెరిగిన పెట్టుబడులు

వరి సాగుకు ఎకరాకు రూ.30వేలు ఖర్చు చేసినట్లు రైతులు అంటున్నారు. నాట్లు వేసింది మొదలు, పురుగు మందులు, ఎరువులు, కలుపు ఖర్చులు, వరికోత, మిషన్ అడించేందుకు, పిచికారీ మందులు, ఇతర ఖర్చులు వచ్చాయని అంటున్నారు. అయితే వరి దెబ్బ తినడంతో పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి అందేలా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో వరి క్వింటానికి రూ. 2వేలు పలుకుతుండటంతో నష్టాలు తప్పవని అంటున్నారు. అలాగే కౌలు రైతులు కూడా ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకొని పరిహారం అందించాలని కోరుతున్నారు.

పెట్టుబడి కూడా రాలేదు



రూ. 30వేలు పెట్టి సాగు చేశా. అధిక వర్షాలు, దోమపోటు, అగ్గితెగులు సోకి, ఆరు క్వింటాళ్ల వరి చేతికి అందింది. పెట్టుబడి రాలేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

- మహ్మద్ హుసేన్, ఐరన్‌బండ

వరి సాగుతో తీవ్ర నష్టం



బోరు కింద రెండు ఎకరాల్లో వరి పంట సాగు చేశా. రూ. 50 వేల పెట్టుబడి పెట్టాను. పంట పూర్తిగా దెబ్బతింది. గింజలు లేక పోవడంతో దిగుబడి తగ్గిపోయింది.

- జయరాముడు, రైతు పిల్లిగుండ్ల

ముందు జాగ్రత్త తీసుకుంటేనే దిగుబడి..



వరికి, దోమ, అగ్గి తెగులు సోకి, దిగుబడి తగ్గిపోయింది. రైతులు ముందు జాగ్రత్తలు తీసుకొని ఉంటే దిగుబడులు వచ్చేవి. 15 రోజులకు ఒకసారి పిచికారీ మందులు, సేంద్రియ ఎరువులు అధికంగా వాడాల్సి ఉంటుంది.

- సరిత, ఏవో గోనెగండ్ల

'సమస్యను పరిష్కరిస్తాం'



ఆంధ్రజ్యోతి కథనాన్ని చదువుతున్న ఈవోఆర్డీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎమ్మిగనూరు రూరల్, జనవరి6: మండలంలోని దేవిబెట్ట గ్రామంలోని మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తామని ఈవో ఆర్డీ వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం ఆంధ్రజ్యోతిలో "ఊరంతా మురుగులోనే" శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆయన పారిశుధ్య నిర్వహణకు నిధులు ఉన్నాయని, విషయాన్ని పంచాయతీ అధికారి, సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎమ్మెల్యే

ఎమ్మిగనూరు, జనవరి 6: పట్టణంలోని 5వ వార్డులో అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధమై సర్వస్వం కోల్పోయిన మంగళి నరసమ్మ కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే బీవీ అన్నారు. ఙుంగళి నరసమ్మ గుడిసె దగ్ధమై దాదాపు రూ. 3లక్షలు ఆస్తినష్టం సంబవించింది. ఎమ్మెల్యే వెంటనే సంఘటన స్థలానికి శనివారం వెళ్లి రూ. 6 వేల నగదు, 30 కేజీల బియ్యం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జీప్లస్ 3లో ఇంటి కోసం దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగస్వామిగౌడ్, గణేష్, లక్ష్మన్న, మోహన్, మల్లి పాల్గొన్నారు.

కొనసాగుతున్న బండలాగుడు పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మిగనూరు, జనవరి 6: జాతర సందర్భంగా ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దక్షిణాది రాష్ట్రాల ఎద్దుల బండలాగుడు పోటీలు రెండోరోజు కొనసాగాయి. శనివారం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. పాలపళ్ల సైజు విభాగంలో ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి 24 జతల ఎడ్లు పాల్గొన్నాయి. కర్ణాటకలోని రాయచూరు జిల్లా కలకందొడ్డి గ్రామానికి ఖాజ ఉస్సేన్ ఎద్దులు, బనగానపల్లె నియోజకవర్గం నందవరానికి చెందిన పీఆర్ వెంకటేశ్వరరెడ్డి ఎద్దులు సమానంగా 5,100 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచి మొదటి, రెండవ బహుమతులను కైవసం చేసుకున్నాయి. మూడో స్థానంలో కడప జిల్లా బాలయ్యగారి పల్లెకు చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి ఎద్దులు 4,800ల అడుగులు లాగాయి. రాందాస్‌గౌడ్, కొండయ్య, హరి ప్రసాద్‌రెడ్డి, నాగేష్, జయన్న, మల్లి, దాదా, వ్యాఖ్యాత రామనాయుడు, రెఫరీ లక్ష్మన్న పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

సమస్యల పరిష్కారానికే జన్మభూమి - మా ఊరును ప్రభుత్వం నిర్వహిస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ సాయసరస్వతి అన్నారు. శనివారం ఇందిరానగర్, వీవర్స్ కాలనీ ప్రాంతాల్లో (18వ వార్డు నుంచి 25వ వార్డు వరకు) నిర్వహించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని ప్రజలు అభివృద్ధిలోకి రావాలన్నారు కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు కొండయ్య, హరి ప్రసాద్‌రెడ్డి, తిమ్మప్ప, కృష్ణ, విజయకుమారి పాల్గొన్నారు.

'సీజనల్ హాస్టళ్లను సక్రమంగా నిర్వహించాలి'

ఎమ్మిగనూరు రూరల్, జనవరి6: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టళ్లను ఎన్జీవోలు సక్రమంగా నిర్వహించాలని డోన్ డిప్యూటి డీఈవో నాగభూషణం పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కందనాతి పూర్‌పీపుల్ డెవలప్‌మెంట్ సోషల్ సర్వీసు, స్వప్న మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టళ్లను ఆయన తనిఖీ చేశారు. హెచ్‌ఎం నాగరాజు, నిర్వాహకులు పాల్గొన్నారు.

జగన్‌కు అభివృద్ధి కనిపించడం లేదా?

- ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి



పింఛన్ పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గోనెగండ్ల, జనవరి 6: వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి అభివృద్ధి కనిపించడం లేదా అని బీవీ పేర్కొన్నారు. శనివారం బైలుప్పల, గంజహళ్లి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. గంజహళ్లి గ్రామంలో 33 కెవీ సబ్‌స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో గ్రామాల్లో పేదలకు పింఛన్లు, పక్కా గృహాలు అందడం లేదని విమర్శించడం శోచనీయమన్నారు. 350 మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. పూర్తి సమాచారం లేకుండా విమర్శించడం తగదన్నారు. అనంతరం లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలను అందజేశారు. జిల్లా టీడీపీ మాజీ కార్యదర్శి ప్రభాకర్‌నాయుడు, గంజహళ్లి రంగారెడ్డి, నరసయ్యగౌడ్, పెద్దనేలటూరు ఈరన్నగౌడ్, శేషప్ప నాయుడు, తాగునీటి సంఘం అధ్యక్షుడు దరగల మాబు, నూర హ్మద్, పెద్దనేలటూరు బసవరాజు, చిన్ననేలటూరు నాగన్న, రాముడు, కృష్ణ, హెచ్. కైరవాడి రఘులు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఫుట్‌బాల్ టోర్నమెంట్

ఎమ్మిగనూరు, జనవరి 6: నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఫుట్‌బాల్ టోర్నమెంట్ హోరాహోరీగా సాగుతోంది. శనివారం పది జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. ఎక్సైజ్ సీఐ మహేష్‌కుమార్ ప్రారంభించారు. ఎంపీపీ శంకరయ్య, రామకృష్ణనాయుడు, వేలూరు సంజన్న పాల్గొన్నారు.


ఫుట్ ఆడుతున్న క్రీడాకారులు

రైతు వర్రీ

- నియోజకవర్గంలో వరికి దోమ, అగ్గి తెగులు..
- దిగుబడి తగ్గి నష్టపోయిన రైతు



గోనెగండ్ల, జనవరి 6: గోనెగండ్ల మండలంలో సాగుచేసిన వరికి అగ్గితెగులు సోకి రైతులు తల్లడిల్లుతున్నారు. మూడేళ్లుగా వరి తమను నష్టాల్లో పడేస్తోందని ఆవేదన చెందుతున్నారు. విత్తనం వేసినప్పటి నుంచి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చినా ఇలా గింజెలు పట్టే సమయంలో తెగులు సోకడంతో పెట్టుబడి, శ్రమ వృథాగా మారిందని అంటున్నారు.

నియోజకవర్గంలోని 3,500 ఎకరాల్లో..

ఈ ఏడాది ఖరీఫ్‌లో ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండలాల్లో దాదాపు 3,500 ఎకరాల్లో వరి సాగు చేశారు. గోనెగండ్ల, నందవరం మండలాల్లో ఎల్లెల్సీ, బోర్లు, బావుల కింద గాజులదిన్నె, హెచ్. కైరవాడి, వేముగోడు, పుట్టపాశం, అల్వాల, కులమాల, నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె, రాయచోటి, గురుజాల, చిన్నకొత్తిలి, పెద్దకొత్తిలి, నదికైరవాడి గ్రామాల్లో అధికంగా సాగు చేశారు. ఆక్టోబరు నెలలో కురిసిన ఎడతెరపి లేని వర్షానికి అగ్గితెగులు సోకి గింజలన్నీ తాలు పడిపోయి, దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది.

తగ్గిన దిగుబడి

కరానికి 30 నుంచి 35 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం 18 నుంచి 20 క్వింటాళ్లు కూడా వచ్చేలా లేదు. దీంతో తాము అప్పులపాలు కావడం ఖాయమని అంటున్నారు.

పెరిగిన పెట్టుబడులు

వరి సాగుకు ఎకరాకు రూ.30వేలు ఖర్చు చేసినట్లు రైతులు అంటున్నారు. నాట్లు వేసింది మొదలు, పురుగు మందులు, ఎరువులు, కలుపు ఖర్చులు, వరికోత, మిషన్ అడించేందుకు, పిచికారీ మందులు, ఇతర ఖర్చులు వచ్చాయని అంటున్నారు. అయితే వరి దెబ్బ తినడంతో పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి అందేలా లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌లో వరి క్వింటానికి రూ. 2వేలు పలుకుతుండటంతో నష్టాలు తప్పవని అంటున్నారు. అలాగే కౌలు రైతులు కూడా ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకొని పరిహారం అందించాలని కోరుతున్నారు.

పెట్టుబడి కూడా రాలేదు



రూ. 30వేలు పెట్టి సాగు చేశా. అధిక వర్షాలు, దోమపోటు, అగ్గితెగులు సోకి, ఆరు క్వింటాళ్ల వరి చేతికి అందింది. పెట్టుబడి రాలేదు. ప్రభుత్వం ఆదుకోవాలి.

- మహ్మద్ హుసేన్, ఐరన్‌బండ

వరి సాగుతో తీవ్ర నష్టం



బోరు కింద రెండు ఎకరాల్లో వరి పంట సాగు చేశా. రూ. 50 వేల పెట్టుబడి పెట్టాను. పంట పూర్తిగా దెబ్బతింది. గింజలు లేక పోవడంతో దిగుబడి తగ్గిపోయింది.

- జయరాముడు, రైతు పిల్లిగుండ్ల

ముందు జాగ్రత్త తీసుకుంటేనే దిగుబడి..



వరికి, దోమ, అగ్గి తెగులు సోకి, దిగుబడి తగ్గిపోయింది. రైతులు ముందు జాగ్రత్తలు తీసుకొని ఉంటే దిగుబడులు వచ్చేవి. 15 రోజులకు ఒకసారి పిచికారీ మందులు, సేంద్రియ ఎరువులు అధికంగా వాడాల్సి ఉంటుంది.

- సరిత, ఏవో గోనెగండ్ల

'సమస్యను పరిష్కరిస్తాం'

ఎమ్మిగనూరు రూరల్, జనవరి6: మండలంలోని దేవిబెట్ట గ్రామంలోని మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తామని ఈవో ఆర్డీ వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం ఆంధ్రజ్యోతిలో "ఊరంతా మురుగులోనే" శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆయన పారిశుధ్య నిర్వహణకు నిధులు ఉన్నాయని, విషయాన్ని పంచాయతీ అధికారి, సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


ఆంధ్రజ్యోతి కథనాన్ని చదువుతున్న ఈవోఆర్డీ

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎమ్మెల్యే

ఎమ్మిగనూరు, జనవరి 6: పట్టణంలోని 5వ వార్డులో అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధమై సర్వస్వం కోల్పోయిన మంగళి నరసమ్మ కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే బీవీ అన్నారు. మంగళి నరసమ్మ గుడిసె దగ్ధమై దాదాపు రూ. 3లక్షలు ఆస్తినష్టం సంబవించింది. ఎమ్మెల్యే వెంటనే సంఘటన స్థలానికి శనివారం వెళ్లి రూ. 6 వేల నగదు, 30 కేజీల బియ్యం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జీప్లస్ 3లో ఇంటి కోసం దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగస్వామిగౌడ్, గణేష్, లక్ష్మన్న, మోహన్, మల్లి పాల్గొన్నారు.

కొనసాగుతున్న బండలాగుడు పోటీలు

ఎమ్మిగనూరు, జనవరి 6: జాతర సందర్భంగా ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దక్షిణాది రాష్ట్రాల ఎద్దుల బండలాగుడు పోటీలు రెండోరోజు కొనసాగాయి. శనివారం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. పాలపళ్ల సైజు విభాగంలో ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి 24 జతల ఎడ్లు పాల్గొన్నాయి. కర్ణాటకలోని రాయచూరు జిల్లా కలకందొడ్డి గ్రామానికి ఖాజ ఉస్సేన్ ఎద్దులు, బనగానపల్లె నియోజకవర్గం నందవరానికి చెందిన పీఆర్ వెంకటేశ్వరరెడ్డి ఎద్దులు సమానంగా 5,100 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచి మొదటి, రెండవ బహుమతులను కైవసం చేసుకున్నాయి. మూడో స్థానంలో కడప జిల్లా బాలయ్యగారి పల్లెకు చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి ఎద్దులు 4,800ల అడుగులు లాగాయి. రాందాస్‌గౌడ్, కొండయ్య, హరి ప్రసాద్‌రెడ్డి, నాగేష్, జయన్న, మల్లి, దాదా, వ్యాఖ్యాత రామనాయుడు, రెఫరీ లక్ష్మన్న పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

సమస్యల పరిష్కారానికే జన్మభూమి - మా ఊరును ప్రభుత్వం నిర్వహిస్తోందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ సాయసరస్వతి అన్నారు. శనివారం ఇందిరానగర్, వీవర్స్ కాలనీ ప్రాంతాల్లో (18వ వార్డు నుంచి 25వ వార్డు వరకు) నిర్వహించారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని ప్రజలు అభివృద్ధిలోకి రావాలన్నారు కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు కొండయ్య, హరి ప్రసాద్‌రెడ్డి, తిమ్మప్ప, కృష్ణ, విజయకుమారి పాల్గొన్నారు.

'సీజనల్ హాస్టళ్లను సక్రమంగా నిర్వహించాలి'

ఎమ్మిగనూరు రూరల్, జనవరి6: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టళ్లను ఎన్జీవోలు సక్రమంగా నిర్వహించాలని డోన్ డిప్యూటి డీఈవో నాగభూషణం పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కందనాతి పూర్‌పీపుల్ డెవలప్‌మెంట్ సోషల్ సర్వీసు, స్వప్న మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీజనల్ హాస్టళ్లను ఆయన తనిఖీ చేశారు. హెచ్‌ఎం నాగరాజు, నిర్వాహకులు పాల్గొన్నారు.

జగన్‌కు అభివృద్ధి కనిపించడం లేదా?

- ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి

గోనెగండ్ల, జనవరి 6: వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి అభివృద్ధి కనిపించడం లేదా అని బీవీ పేర్కొన్నారు. శనివారం బైలుప్పల, గంజహళ్లి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. గంజహళ్లి గ్రామంలో 33 కెవీ సబ్‌స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో గ్రామాల్లో పేదలకు పింఛన్లు, పక్కా గృహాలు అందడం లేదని విమర్శించడం శోచనీయమన్నారు. 350 మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. పూర్తి సమాచారం లేకుండా విమర్శించడం తగదన్నారు. అనంతరం లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలను అందజేశారు. జిల్లా టీడీపీ మాజీ కార్యదర్శి ప్రభాకర్‌నాయుడు, గంజహళ్లి రంగారెడ్డి, నరసయ్యగౌడ్, పెద్దనేలటూరు ఈరన్నగౌడ్, శేషప్ప నాయుడు, తాగునీటి సంఘం అధ్యక్షుడు దరగల మాబు, నూర హ్మద్, పెద్దనేలటూరు బసవరాజు, చిన్ననేలటూరు నాగన్న, రాముడు, కృష్ణ, హెచ్. కైరవాడి రఘులు పాల్గొన్నారు.


పింఛన్ పత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సంక్షిప్తం

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ఎమ్మిగనూరు, జనవరి 6: మండలంలోని ఆదోని రోడ్డులో నవోదయ పాఠశాల వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు.. ఆస్పరి మండలం బినిగేరికి చెందిన లక్ష్మినారాయణ, రంగన్న బైక్‌పై ఎమ్మిగనూరుకు సొంత పని నిమిత్తం వచ్చి, తిరిగి వెళ్తుండగా ఆదోని నుంచి ఎమ్మిగనూరుకు వస్తున్న ఇన్నోవా వీరి బైక్‌ను ఢీ కొనడంతో ఇరువురికి గాయాలయ్యాయి. వీరిని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

'నాగలదిన్నె బ్రిడ్జి పునర్‌నిర్మాణంలో విఫలం'


మాట్లాడుతున్న పురుషోత్తంరెడ్డి

ఎమ్మిగనూరు, జనవరి 6: నాగలదిన్నె బ్రిడ్జిని పునర్‌నిర్మించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారని హైకోర్టు సీనియర్ న్యాయవాది పురుషోత్తంరెడ్డి అన్నారు. శనివారం విశాల గార్డెన్‌లో ఎమ్మిగనూరు, గద్వాల, ఐజ రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2009లో బ్రిడ్జి కూలిపోయినప్పటి నుంచి ఇరు ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, ఎంపీ బుట్టారేణుక గ్రామాన్ని దత్తత తీసుకున్నా, బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఒత్తిడి తెచ్చేందుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు. తెలంగాణ నాయకులు మధుసూదన్‌రెడ్డి, భూంపురం నరసింహారెడ్డి, స్థానిక నాయకులు రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, రంగారెడ్డి, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాగేంద్రప్ప, సత్యన్న, బోటు శీను, తిమ్మప్ప, మహ బూబ్ బాషా, రంగయ్యశెట్టి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన ఉత్సవాలు


రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు, జనవరి 6: నీలకంఠేశ్వర స్వామి ఉత్సవాలు శనివారం ముగిశాయి. జనవరి 2వ తేదిన ప్రారంభమైన స్వామి వారి ఉత్సవాలు శనివారం రాత్రి తీర్థావలితో ముగిశాయి. చివరి రోజు ఉత్సవమూర్తిని చెక్కరథంపై ఊరేగించారు.

ఆదోని టౌన్

ఆదోని - ఆలూరు - హొళగుంద - ఆస్పరి
హాలహర్వి - చిప్పగిరి

'ఆంగ్ల ఉపాధ్యాయుడిని నియమించండి'

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 6: పట్టణంలోని పురపాలక ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాలకు ఆంగ్ల ఉపాధ్యాయుడును నియమించాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, పట్టణ అధ్యక్షుడు రమేష్‌నాయుడు అన్నారు. శనివారం పురపాలక కమిషనర్ రామలింగేశ్వర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంఎస్ఏ కింద మంజూరైన ఆంగ్ల ఉపాధ్యాయుడి పోస్టు వివాదాన్ని ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. పదో తరగతి విద్యార్థులు తీవ్రంగా అవస్థలు పడుతున్నారని, త్వరితగతిన ఉపాధ్యాయుడిని నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉరుకుందప్ప, రవికుమార్, ఖలీల్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

'ప్రభుత్వమే ఆదుకోవాలి'

ఆలూరు, జనవరి 6: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తపేట బాధితుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యకర్త వెంకప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసి వారి పిల్లలను దత్తత తీసుకొని చదివించాలన్నారు. గ్రామాల్లో ఉపాధి పనులు లేకనే ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

'రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి'



మాట్లాడుతున్న కొత్తపేట గ్రామస్థులు

హొళగుంద(ఆలూరు రూరల్), జనవరి 6: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 8 మంది కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు గిరి, మాజీ ఎంపీటీసీ భీమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొత్తపేటలో వారు మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను అధికారులు, ప్రజాప్రతినిధులు పరామర్శించకపోవడం అన్యాయమన్నారు. గాయపడ్డ వారికి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాధన్న, గాదిలింగ, గోవిందు పాల్గొన్నారు.

'నగరూరులో క్రికెట్ టోర్నమెంట్'

ఆస్పరి(ఆదోని), జనవరి 6: మండలంలోని నగరూరు గ్రామంలో 28, 29వ తేదీలలో జరిగే బాబాసాహెబ్ వలి ఉరుసు సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నవీన్, రాఘవేంద్ర, పరశురాముడు, నాగేంద్ర, శేషాద్రి శనివారం తెలిపారు. గ్రామ యువత, పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్ లో పాల్గొనే జట్లు 9వ తేదీలోపు రూ.550 ఎంట్రీఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 8096746097, 8297494940 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

'సాంస్కృతిక కార్యక్రమాలకు అధికారుల నియామకం'

హాలహర్వి, జనవరి 6: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కళానృత్యాలతో పాటు ముగ్గుల కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామని ఎంపీడీవో అక్బర్‌బాషా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కళానృత్యాల కార్యక్రమంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యతో పాటు విద్యార్థులకు మేధస్సు పెరిగి చదువులో మరింత చురుగుతనంతో రాణిస్తారనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం పూర్తయ్యేవరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు.

పేదల అభివృద్ధే ధ్యేయం: మాజీ ఎమ్మెల్యే



పెద్దతుంబళంలో మాట్లాడుతున్న మీనాక్షినాయుడు



బేవినహాల్ గ్రామంలో రేషన్ కార్డులు అందజేస్తున్న అధికారులు

ఆదోని, జనవరి 6: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పేర్కొన్నారు. శనివారం పెద్దతుంబళం గ్రామంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు, రేషన్ కార్డులు పార్టీలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. చంద్రన్న బీమా ద్వారా ఏడాదికి రూ.15లు చెల్లిస్తే ఏదైనా ప్రమాదం సంభవించి మృతి చెందినా వారి కుటుంబానికి ఆర్థికంగా రూ.5లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. పనిచేసే వారికే పట్టంకట్టాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, దేవేంద్రప్ప, రామస్వామి, భాస్కర్‌రెడ్డి, ఫకృద్దీన్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, బాషా పాల్గొన్నారు.

హాలహర్విలో..

బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అక్బర్‌బాషా అన్నారు. శనివారం బేవినహాల్, టీ సాకిబండ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జలసిరితో బోర్లను ప్రభుత్వమే మంజూరు చేసి సోలార్ విద్యుత్ అందిస్తున్నారన్నారు. అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా, గృహ నిర్మాణాలు పల్లె రోడ్లకు రహదారులు, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, సర్పంచ్ సుధమ్మ, ఈవోఆర్‌డీ రవికిశోర్, ఎంపీటీసీ గిరిజమ్మ, ఏవో షేక్షావలి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవిజయమ్మ, వెలుగు ఏపీఎం దాసన్న పాల్గొన్నారు.

ఆలూరు రూరల్‌లో..

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని జడ్పీటీసీ రాంభీంనాయుడు, నోడల్ అధికారి రాజశేఖర్, తహసీల్దార్ సూర్యనారాయణ ప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్, ఆదోని డీఎల్‌పీవో వీరభద్రయ్య అన్నారు. శనివారం కమ్మరచేడు, మూసానహల్లి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. అనంతరం అధిక దిగుబడి సాధించిన రైతులను, పంచాయతీ సెక్రటరీ విజయ్‌కుమార్‌ను అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సోమశేఖర్, నీలమ్మ, ఎంపీటీసీ తులసమ్మ, ఏవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్‌డీ మంజు ల, ఏఈలు వెంకటేశ్వర్లు, చౌడారెడ్డి పాల్గొన్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ సతీష్, ఎంపీడీవో దాసరి మేరి అన్నారు. శనివారం మండలంలోని సమ్మతగేరి, కోగిలతోట గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఉపాధి వేతనాలు చెల్లించాలని అధికారికి మొరపెట్టుకున్నారు. సమ్మతగేరిలో శ్మశాన వాటికకు దారి సమస్య తీర్చకపోతే సభను అడ్డుకుంటామని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీటీ రమేష్, ఏఈలు బాలచంద్ర, సర్పంచ్‌లు లక్ష్మీకాంత్, గోవర్ధన్, ఏఈలు బాలచంద్ర, నాగరాజు, మాణిక్యరావు, ఏపీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

చిప్పగిరిలో..

జన్మభూమి-మా ఊరు కార్యక్రమంతోనే సమస్యలు పరిష్కారమవుతాయని మండల స్పెషల్ అధికారి రామచంద్రారెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో కోటేశ్వరి అన్నారు. శనివారం గుమ్మనూరు, ఖాజీపురం గ్రామాల్లో సర్పంచ్‌లు వలిచక్క, మల్లమ్మ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, సీసీ రోడ్లు, రేషన్ కార్డులు తదితర వాటిపై సమస్యలు ఉంటే మా దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గుమ్మనూరులో నెల రోజుల నుంచి ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంతంలోని కాలనీకి మంచినీటి పంపిణీ జరగడం లేదని, ఎన్ని రోజులు ఇబ్బందులు పడాలంటూ అధికారులతో కాలనీవాసులు వాగ్వాదానికి దిగారు. సర్పంచ్ వలిచక్క కలుగజేసుకొని తాగునీటి ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమేనని, త్వరలోనే లైన్‌మెన్ ఏర్పాటు చేసి కాలనీవాసులకు తాగునీటి పంపిణీ చేయిస్తామన్నారు. అనంతరం గుమ్మనూరు, ఖాజీపురం గ్రామాల్లో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, ఈపాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో నారాయణస్వామి, ఈవోఆర్‌డీ భాస్కర్‌రావు, పీఆర్ఏఈ అన్వర్‌హుసేన్, ఏవో రాజేంద్రకుమార్, ఏపీవో రవీంద్ర, వెలుగు అధికారులు నాగార్జున, ఉమాపతి, పంచాయతీ కార్యదర్శి బాలన్న, వెటర్నరీ అధికారి డా.జ్యోతి పాల్గొన్నారు.



కమ్మరచేడులో రుణ అర్హత పత్రాలను అందిస్తున్న జడ్పీటీసీ రాంభీంనాయుడు



ఖాజీపురంలో రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు

అభివృద్ధి, సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం: సోమిశెట్టి

ఆస్పరి(ఆదోని), జనవరి 6: అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని కుడా చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కారుమంచి గ్రామంలో సర్పంచ్ వెంకమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం లోటుబడ్జెట్‌లో ఉన్న రాష్ట్రానికి అభివృద్ధి వైపు పరుగులు తీయించిన ఘనత చంద్రబాబునాయుడిదేనన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి వేదికగా మారిందన్నారు. అనంతరం శాలివాహన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, జడ్పీటీసీ సభ్యురాలు పి.సుశీలమ్మ, సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, మండల కన్వీనర్ వెంకటేష్, సాగునీటి సంఘం అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో సలీంబాషా, ఏవో మునెమ్మ, ఎంఈవో లక్ష్మణరావు, ఎంపీటీసీ అంజినమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, ఏపీఎం సూర్యప్రకాష్, ఏపీవో బొజ్జయ్య, ఏఈ విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న, నాయకులు ఆత్మనంద, నర్సప్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

పాండవగల్లులో జన్మభూమిని అడ్డుకున్న గ్రామస్థులు



ఆదోని-రాయచూరు రహదారిలో గ్రామస్థుల ధర్నా

ఆదోని, జనవరి 6: సమస్యలు పరిష్కరించలేని అధికారులు మా గ్రామానికి రావడం ఏమిటని సర్పం చ్ వెంకటేశులు ఆధ్వర్యంలో రోడ్డుపై జన్మభూమికి వెళ్తున్న అధికారుల వాహనాలను అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏళ్లతరబడి సమస్యలు పట్టిపీడిస్తున్నా.. పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదంటూ సర్పంచ్ వెంకటేశులు ఆరోపించారు. జన్మభూమి కార్యక్రమానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు సర్దిచెప్పేందుకు ప్రయత్నించారు. ఏం కావాలి..? ప్రభుత్వం నుం చి ఏం ఆశిస్తున్నారు..? తెలపాలంటూ గ్రామస్థులను అడిగారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో పని చేసినా ఇంత వరకు డబ్బులు రాలేదన్నారు. మరికొం త మంది పక్కా ఇళ్లు కావాలని, నిర్మించుకున్న వాటికి బిల్లులు చేయడం లేదంటూ ఫిర్యాదు చేశారు. మీనాక్షినాయుడు వారినుద్దేశించి మాట్లాడారు. అర్హులైన వారందరికి పార్టీలకు సంబంధం లేకుండా రేషన్ కార్డు, పింఛన్లు ఇస్తున్నామన్నారు. అలాగే ఎన్టీఆర్ పక్కా గృహాలు నిర్మించుకుంటామంటే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఉపాధి కూలీలకు వేతనాలు వెంటనే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి సారి అధికారులను అడ్డగించడం మంచిపద్ధతి కాదని, సమస్యలు ఉంటే ఫిర్యాదుల రూపంగా అధికారులకు అందించి పనులు చేయించుకోవాలేతప్ప ఈ విధంగా ధర్నాలు చేయడం, బైఠాయించడం చేయరాదని సూచించారు. దీంతో గ్రామస్థులు ధర్నాను విరమించారు.

ఆదోని

'కార్మికులను రెగ్యులర్ చేయాలి'

ఆలూరు, జనవరి 6: విద్యుత్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని విద్యుత్ కార్మికుల ఐక్యవేదిక జిల్లా నాయకుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆదోని డివిజన్ కన్వీనర్ ఉచ్చారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయస్థానాలు తీర్పు ప్రకారం పనికితగ్గ వేతనం అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. 9వ తేదీ కర్నూలు విద్యుత్ ఎస్పీ కార్యాలయం వద్ద జరిగే నిరసనకు తరలి రావాలన్నారు. సమావేశంలో నాయకులు మాబు, రాజశేఖర్, నాగరాజు, జయరాముడు పాల్గొన్నారు.

'పక్కా గృహాల నిర్మాణమే ధ్యేయం'

ఆదోని టౌన్, జనవరి 6: పేదలకు పక్కా గృహాల నిర్మాణమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ అన్నారు. శనివారం పట్టణంలోని పెద్దశక్తి గుడి ప్రాంతం, తెలివాడ, ఖాజీపుర, కౌడల్‌పేట ప్రాంతాలలో జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిరుగుప్ప క్రాస్ రోడ్డు ప్రాంతంలో నిర్మిస్తున్న జీప్లస్3 గృహ నిర్మాణ సముదాయాలు ఎంతో మన్నికతో కూడి అన్ని సౌకర్యాలతో కలిగి ఉండడం గొప్పవిషయమన్నారు. అనంతరం బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమాలలో మున్సిపల్ ఇంజినీర్ విశ్వనాథ్, డీఈలు సత్యనారాయణ, రామమూర్తి, టీపీవో రంగస్వామి, మెప్మా ప్రాజెక్టు అధికారి శేకన్న, జీప్లస్3 హౌసింగ్ సిబ్బంది మద్దిలేటి, హౌసింగ్ డీఈ కృష్ణారెడ్డి, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 6: పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం, వృత్తిపరమైన సామర్థ్యంపై శనివారం బెంగళూరుకు చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణులు కొండూరి లక్ష్మీనారాయణ చే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ అందరికి అందదని, అందిన వారు వారి సామర్థ్యాలను విద్యాభ్యాసం నుంచే పెంపొందించుకోవాలని సూచించారు. ఎంత విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ మో అంత విజ్ఞానం పెరిగి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని వ్యాఖ్యానించారు. విద్యాభ్యాసం అయిన తర్వాత జీవితం లో ఎదుర్కొనే సమస్యలను, పరిష్కార మార్గాలను చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వరూపరాణి, కళాశాల చైర్మన్ విట్టా కిష్టప్ప, వైస్ చైర్మన్ విజయలక్ష్మి, కరస్పాండెంట్ ధైవదీనరెడ్డి, సనత్‌కుమార్, విట్టా సతీష్ పాల్గొన్నారు.

నిత్యం మోసం

- తూతూ మంత్రంగా దాడులు
- దగాకు గురవుతున్న వినియోగదారులు
- పత్తాలేని తూనికలు కొలతల శాఖ





20 కేజీల బియ్యానికి 18.390 కేజీలుగా చూపిస్తున్న ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్

ఆదోని, జనవరి 6: జిల్లాలో నిత్యం కొన్ని వేల మంది వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలివి. కొంత మంది వ్యాపారులు వినియోగదారులను మోసం చేస్తూ జేబులు నింపుకొంటున్నారు. నిత్యం తనిఖీ చేసి మోసాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జిల్లా ఇన్‌స్పెక్టర్లు పెట్రోలు బంకులు, బంగారం దుకాణాలు, కిరాణ అంగళ్లు, వే బ్రిడ్జిలు తదితర వాటిపై దాడులు జరిపి మోసాలకు పాల్పడే వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు.

జిల్లాలోని ఆదోనితో పాటు కర్నూలు, డోన్, ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాలకు ఒకే ఒక్కడుగా తూనికల కొలతల అధికారి మహమ్మద్ విధులు నిర్వహిస్తున్నారు. ఏరోజు ఎక్కడ ఉంటారో ఎవరికి తెలియని పరిస్థితి. ఆదోనికి రెగ్యులర్‌గా ఉన్న మహమ్మద్‌ను మిగతా నియోజకవర్గాలకు ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. ఆదోనిలో ఉన్న కార్యాలయం ఎప్పుడూ మూత పడే ఉంటుంది. దీంతో వినియోగదారులను నిట్టనిలువునా తూకాల్లో మోసాలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేరంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అధికారి తనిఖీ చేయాల్సిన మార్కెట్ నుంచి కిరాణా దుకాణాలు, రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు చికెన్, మటన్ దుకాణాలు, సినిమా థియేటర్లు, షాపింగ్ మాల్స్, బస్టాండ్లలో దుకాణాలు, బండ్లు, వస్త్ర దుకాణాలు, ఆయిల్ దుకాణాలు, తూకాలు, కొలతలు చేసే ప్రతి దుకాణాలు వస్తాయి. ఎలక్ట్రానిక్ కాటాలు, ప్లాట్‌ఫాం కాటాలు ప్రతి సంవత్సరానికి ఒకసారి ముద్ర వేయించుకోవాలి. తూకపు రాళ్లు, భీం స్కేల్స్, ద్రవపదార్థాలు కొలిచే పరికరాలు, వస్త్రాలు కొలిచే బద్దలు, తదితరాలు రెండు సంవత్సరాలకొకసారి ముద్రలు వేయించుకోవాలి. కానీ ప్రస్తుతం చాలా వరకు సీల్ వేసుకోవడం లేదు.

మొక్కుబడిగా కేసులు

జిల్లాలో ప్రతి దుకాణాన్ని పరిశీలించి దాడులు చేయాలని నిబంధన ఉన్నా అధికారులు నిర్లక్ష్యంతో ఉన్నారు. అడపాదడపా దాడులు జరిపి నామమాత్రపు అపరాధ రుసుం విధిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఎలక్ట్రానిక్ కాటాలు ఉపయోగించాల్సి ఉన్నా.. అదీ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. 2017-18లో 100 నుంచి 150 కేసులు నమోదు చేసి రూ.8లక్షలలోపే అపరాధ రుసుము విధించారు. ఒక్క 2017 డిసెంబరు నెలలో మాత్రం 19 కేసులు రాసి రూ.68వేలు అపరాధ రుసుము విధించారు. కొన్ని చోట్ల కేసులు రాయకుండానే చేతులు తడిపితే వెళ్లిపోతారని వ్యాపార వర్గాలు పేర్కొన్నాయి.

ఆదోని పట్టణంలో..

ఆదోని పట్టణంలో 2వేల వరకు దుకాణాలు ఉన్నాయి. 11కు పైగా పెట్రోల్ బంకులు, 8 సినిమా థియేటర్లు, ప్రధానంగా రాయలసీమలోనే అతిపెద్ద మార్కెట్‌గా పేరుగాంచిన వ్యవసాయ మార్కెట్ యార్డు ఉంది. రోజుకు సగటున రూ.2కోట్లకు పైనే వ్యాపారం జరుగుతుంది. హార్డ్‌వేర్, సిమెంట్ విక్రయాలు, మిరాయ మిల్లులు, కూరగాయలు, మార్కెట్ విక్రయాలు ఇలా అన్ని రకాల అంగళ్ల వినియోగదారులకు తెలియకుండానే మోసాలు జరుగుతాయి. కొన్ని చోట్ల ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు వాడకుండా పాతవాటినే కొనసాగిస్తున్నారు. లేదా వినియోగదారుడికి తెలియకుండానే కేజీలు కేజీలు మోసాలు చేస్తున్నారు.

దాడులు నిర్వహిస్తున్నాం



తూకాల్లో మోసాలకు పాల్పడితే సహించం. ప్రస్తుతం దాడులు చేస్తూనే ఉన్నాం. సగటున నెలకి రూ.70వేలకు పైగా అపరాధ రుసుము కూడా విధిస్తున్నాం. ఆదోనితో పాటు కర్నూలు, డోన్‌లో కూడా ఇన్‌చార్జి అధికారిగా కొనసాగుతున్నాను. వినియోగదారులను మోసం చేయకుండా వ్యాపారులు కూడా నిజాయితీగా వ్యాపారం చేయాలని సూచిస్తున్నాం. ప్రత్యేకంగా మార్కెట్‌పై నిఘా ఉంచాను.
- మహమ్మద్, తూనికల కొలతల అధికారి

సంక్షిప్తం

'సీపీఎస్ రద్దు కోసం ఉద్యమం'

ఆలూరు, జనవరి 6: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తున్నట్లు ఏపీ ఎన్జీవోస్ తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు బాలస్వామి, బాలకృష్ణ శనివారం తెలిపారు. రాష్ట్ర ఎన్జీవోస్ అసోసియేషన్ పిలుపు మేరకు 9న ఆలూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన తలపెట్టినట్లు తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులంతా కార్యక్రమానికి హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

ఆదోని(అగ్రికల్చర్) జనవరి 6: సీపీఎస్ రద్దు కోసం పోరాడుదామని ఆదోని డివిజన్ ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాసిన్‌బాషా అన్నారు. శనివారం ఏపీ ఎన్జీవోస్ హోమ్‌లో ఉద్యోగ ఉపాధ్యాయులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9వ తేదీన పెద్దఎత్తున సీపీఎస్ రద్దు కోసం ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళనకు తరలిరావాలని కోరారు. పింఛన్ అనేది రిటైర్డ్ అయ్యాక ప్రభుత్వ ఉద్యోగి హక్కు అని అన్నారు. ఏపీటీఎఫ్ నాయకులు సుబ్బారెడ్డి, ఉరుకుందప్ప, నర్సింహారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

'46 సార్లు రక్తదానం చేయడం అభినందనీయం'



రక్తదాతను సన్మానిస్తున్న శివారెడ్డి

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 6: ఆపదలో ఉన్న వారికి 46 సార్లు రక్తదానం చేయడం అభినందనీయమని బ్లడ్ బ్యాంక్ డా.శివారెడ్డి అన్నారు. శనివారం ఏరియా ఆస్పత్రిలో జుమాలదిన్నె గ్రామానికి చెందిన గర్భిణి నాగలక్ష్మికి ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జోనాదన్‌విక్టర్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డా.శివారెడ్డి మాట్లాడుతూ చాలా సార్లు రక్తదానం చేసేందుకు అధ్యాపకుడు జోనాదన్‌విక్టర్ ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. అనంతరం ఆయనను శాలువ కప్పి మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, అధ్యాపకురాలు సంధ్యారాణి పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంపీడీవో మృతి



నాగేశ్వరరావు (ఫైల్)

ఆలూరు, జనవరి 6: ఆలూరుకు చెందిన రిటైర్డ్ ఎంపీడీవో ఎంవీ నాగేశ్వరరావు (75) మృతి చెందాడు. బనగానపల్లికి చెందిన ఆయన ఆలూరులోనే స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. అనంతపురం జిల్లాలో ఎంపీడీవోగా విధులు నిర్వహించారు. ఆయన ఆలూరు కాస్మోపాలిటన్ క్లబ్ కార్యదర్శిగా పని చేశారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆయన మృతి పట్ల క్లబ్ సీనియర్ సభ్యులు దేవేంద్రప్ప, ఖలందర్, అధ్యక్ష, కార్యదర్శులు గోవిందప్ప, ఎన్‌వీ శ్రీనివాసులు, నారాయణ, గిరి సంతాపం తెలిపారు.

జన్మభూమిలో ప్రొటోకాల్ ఉల్లంఘన

మహిళా ప్రజాప్రతినిధులకు అధికారుల సాక్షిగా అవమానం



కమ్మరచేడులో వేదికపై సర్పంచ్ కుమారుడు, ఎంపీటీసీలు

ఆలూరు, జనవరి 6: జన్మభూమిలో అడుగడుగునా మహిళా ప్రజాప్రతినిధులకు అవమానమే జరుగుతుంది. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో కూడా వారిని భాగస్వామ్యం చేయకపోవడం శోచనీయం. అధికారుల సాక్షిగా శనివారం ఆలూరు మండలం కమ్మరచేడు గ్రామంలో సర్పంచ్ నీలమ్మకు బదులు కుమారుడు సోమశేఖర్, ఎంపీటీసీ తులసమ్మకు బదులు ఆమె మరిది దేవేంద్ర వేదికపైకి ఆహ్వానించి ప్రసంగాలు, వారిచేత పింఛన్లు ఇప్పించడం గమనార్హం. అధికారులే వారిని సర్పంచ్‌లుగా సంబోధించడం కొసమెరుపు. ప్రభుత్వం మహిళా సాధికారతను దృష్టిలో ఉంచుకొని వారిని కూడా భాగస్వామ్యం చేయడం ఎంతైనా ఉంది. అయితే ఓ అధికారి ఈ విషయంపై మాట్లాడుతూ వయస్సు మళ్లిన వారు ఉంటారు కాబట్టి వారితో పనులు చేయించుకోలేంకదా అందుకే వారి కొడుకులను, బంధువులతో పనులు చేయించుకుంటున్నామంటూ తాపీగా సమాధానం ఇచ్చారు.

'9న బిల్లేకల్లులో పెద్దమ్మవ్వ దేవర'

ఆస్పరి(ఆదోని), జనవరి 6: బిల్లేకల్లు గ్రామంలో పెద్దమ్మవ్వ ఊరు దేవర మహోత్సవాలు 9నుంచి 10వ తేదీ వర కు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ సంజమ్మ, మాజీ సర్పంచ్ వెంకటేష్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ 9న అర్ధరాత్రి దాటిన తర్వాత పెద్దమ్మవ్వ, సుంకులమ్మవ్వ, బంగారమ్మవ్వలకు బలిపూజ నిర్వహిస్తామని తెలిపా రు. 10న తెల్లవారుజాము నుంచి కుంభాలు ప్రారంభం అవుతాయన్నారు. రాత్రి చెక్కభజన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

చదివిన బడికి పుస్తకాలు

హొళగుంద(ఆలూరు రూరల్), జనవరి 6: చిన్నప్పుడు చదివిన పాఠశాల రుణం తీర్చుకునేందుకు పూర్వ విద్యార్థి నడుంబిగించారు. మండలంలోని హాన్నూర్‌క్యాంప్‌కు చెందిన మిక్కిలినేని శివప్రసాద్ వ్యాపారరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. చదివిన బడి రుణం తీర్చుకునేందుకు హొళగుంద జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఏటా పుస్తకాలు అందజేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా రూ.2లక్షలకు పైగా విలువ చేసే నోటు పుస్తకాలను తనవంతుగా పాఠశాలకు సమకూర్చారు. దీంతో శనివారం మిక్కిలినేని శివప్రసాద్‌ను ఉపాధ్యాయులు శాలువకప్పి, పూలమాలలు వేసి సన్మానించారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బసవరాజు, విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు సురేంద్రగౌడ్ పాల్గొన్నారు.



శివప్రసాద్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బీటీ రోడ్డు నిర్మాణానికి సర్వే

ఆస్పరి(ఆదోని), జనవరి 6: మండలంలోని ముత్తుకూరు, పుటకలమర్రి గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణానికి అధికారులు శనివారం సర్వే చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాదయాత్రలో ఆయా గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ.2.1కోట్లు పంచాయతీరాజ్ నిధులు మంజూరయ్యాయి. ముత్తుకూరు, పుటకలమర్రి గ్రామాలకు తారు రోడ్డు వేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. కర్నూలు ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి ముత్తుకూరు వరకు 2.5 కి.మీల రోడ్డుకు రూ.1.40 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అలాగే కిలోమీటర్ దూరం ఉన్న పుటకలమర్రికి రూ.70 లక్షలు మంజూరయ్యాయి. సర్వే పనులు ప్రారంభం కానుండడంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆదోని టౌన్

'ఆంగ్ల ఉపాధ్యాయుడిని నియమించండి'

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 6: పట్టణంలోని పురపాలక ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాలకు ఆంగ్ల ఉపాధ్యాయుడును నియమించాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, పట్టణ అధ్యక్షుడు రమేష్‌నాయుడు అన్నారు. శనివారం పురపాలక కమిషనర్ రామలింగేశ్వర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంఎస్ఏ కింద మంజూరైన ఆంగ్ల ఉపాధ్యాయుడి పోస్టు వివాదాన్ని ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. పదో తరగతి విద్యార్థులు తీవ్రంగా అవస్థలు పడుతున్నారని, త్వరితగతిన ఉపాధ్యాయుడిని నియమించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉరుకుందప్ప, రవికుమార్, ఖలీల్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

'ప్రభుత్వమే ఆదుకోవాలి'

ఆలూరు, జనవరి 6: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తపేట బాధితుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యకర్త వెంకప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసి వారి పిల్లలను దత్తత తీసుకొని చదివించాలన్నారు. గ్రామాల్లో ఉపాధి పనులు లేకనే ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

'రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి'



మాట్లాడుతున్న కొత్తపేట గ్రామస్థులు

హొళగుంద(ఆలూరు రూరల్), జనవరి 6: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 8 మంది కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు గిరి, మాజీ ఎంపీటీసీ భీమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కొత్తపేటలో వారు మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను అధికారులు, ప్రజాప్రతినిధులు పరామర్శించకపోవడం అన్యాయమన్నారు. గాయపడ్డ వారికి రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సాధన్న, గాదిలింగ, గోవిందు పాల్గొన్నారు.

'నగరూరులో క్రికెట్ టోర్నమెంట్'

ఆస్పరి(ఆదోని), జనవరి 6: మండలంలోని నగరూరు గ్రామంలో 28, 29వ తేదీలలో జరిగే బాబాసాహెబ్ వలి ఉరుసు సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నవీన్, రాఘవేంద్ర, పరశురాముడు, నాగేంద్ర, శేషాద్రి శనివారం తెలిపారు. గ్రామ యువత, పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్ లో పాల్గొనే జట్లు 9వ తేదీలోపు రూ.550 ఎంట్రీఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 8096746097, 8297494940 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

'సాంస్కృతిక కార్యక్రమాలకు అధికారుల నియామకం'

హాలహర్వి, జనవరి 6: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కళానృత్యాలతో పాటు ముగ్గుల కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామని ఎంపీడీవో అక్బర్‌బాషా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కళానృత్యాల కార్యక్రమంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. అలాగే ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యతో పాటు విద్యార్థులకు మేధస్సు పెరిగి చదువులో మరింత చురుగుతనంతో రాణిస్తారనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం పూర్తయ్యేవరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు.

పేదల అభివృద్ధే ధ్యేయం: మాజీ ఎమ్మెల్యే



పెద్దతుంబళంలో మాట్లాడుతున్న మీనాక్షినాయుడు



బేవినహాల్ గ్రామంలో రేషన్ కార్డులు అందజేస్తున్న అధికారులు

ఆదోని, జనవరి 6: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పేర్కొన్నారు. శనివారం పెద్దతుంబళం గ్రామంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు, రేషన్ కార్డులు పార్టీలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. చంద్రన్న బీమా ద్వారా ఏడాదికి రూ.15లు చెల్లిస్తే ఏదైనా ప్రమాదం సంభవించి మృతి చెందినా వారి కుటుంబానికి ఆర్థికంగా రూ.5లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. పనిచేసే వారికే పట్టంకట్టాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, ఎంపీపీ పద్మావతి, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, దేవేంద్రప్ప, రామస్వామి, భాస్కర్‌రెడ్డి, ఫకృద్దీన్, మాజీ ఎంపీటీసీ నాగరాజు, బాషా పాల్గొన్నారు.

హాలహర్విలో..

బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అక్బర్‌బాషా అన్నారు. శనివారం బేవినహాల్, టీ సాకిబండ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జలసిరితో బోర్లను ప్రభుత్వమే మంజూరు చేసి సోలార్ విద్యుత్ అందిస్తున్నారన్నారు. అర్హులైన వారికి ఎన్టీఆర్ భరోసా, గృహ నిర్మాణాలు పల్లె రోడ్లకు రహదారులు, మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, సర్పంచ్ సుధమ్మ, ఈవోఆర్‌డీ రవికిశోర్, ఎంపీటీసీ గిరిజమ్మ, ఏవో షేక్షావలి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవిజయమ్మ, వెలుగు ఏపీఎం దాసన్న పాల్గొన్నారు.

ఆలూరు రూరల్‌లో..

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తుందని జడ్పీటీసీ రాంభీంనాయుడు, నోడల్ అధికారి రాజశేఖర్, తహసీల్దార్ సూర్యనారాయణ ప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్, ఆదోని డీఎల్‌పీవో వీరభద్రయ్య అన్నారు. శనివారం కమ్మరచేడు, మూసానహల్లి గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. అనంతరం అధిక దిగుబడి సాధించిన రైతులను, పంచాయతీ సెక్రటరీ విజయ్‌కుమార్‌ను అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సోమశేఖర్, నీలమ్మ, ఎంపీటీసీ తులసమ్మ, ఏవో శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్‌డీ మంజు ల, ఏఈలు వెంకటేశ్వర్లు, చౌడారెడ్డి పాల్గొన్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ సతీష్, ఎంపీడీవో దాసరి మేరి అన్నారు. శనివారం మండలంలోని సమ్మతగేరి, కోగిలతోట గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఉపాధి వేతనాలు చెల్లించాలని అధికారికి మొరపెట్టుకున్నారు. సమ్మతగేరిలో శ్మశాన వాటికకు దారి సమస్య తీర్చకపోతే సభను అడ్డుకుంటామని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీటీ రమేష్, ఏఈలు బాలచంద్ర, సర్పంచ్‌లు లక్ష్మీకాంత్, గోవర్దన్, ఏఈలు బాలచంద్ర, నాగరాజు, మాణిక్యరావు, ఏపీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

చిప్పగిరిలో..

జన్మభూమి-మా ఊరు కార్యక్రమంతోనే సమస్యలు పరిష్కారమవుతాయని మండల స్పెషల్ అధికారి రామచంద్రారెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో కోటేశ్వరి అన్నారు. శనివారం గుమ్మనూరు, ఖాజీపురం గ్రామాల్లో సర్పంచ్‌లు వలిచక్క, మల్లమ్మ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, సీసీ రోడ్లు, రేషన్ కార్డులు తదితర వాటిపై సమస్యలు ఉంటే మా దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గుమ్మనూరులో నెల రోజుల నుంచి ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంతంలోని కాలనీకి మంచినీటి పంపిణీ జరగడం లేదని, ఎన్ని రోజులు ఇబ్బందులు పడాలంటూ అధికారులతో కాలనీవాసులు వాగ్వాదానికి దిగారు. సర్పంచ్ వలిచక్క కలుగజేసుకొని తాగునీటి ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమేనని, త్వరలోనే లైన్‌మెన్ ఏర్పాటు చేసి కాలనీవాసులకు తాగునీటి పంపిణీ చేయిస్తామన్నారు. అనంతరం గుమ్మనూరు, ఖాజీపురం గ్రామాల్లో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, ఈపాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో నారాయణస్వామి, ఈవోఆర్‌డీ భాస్కర్‌రావు, పీఆర్ఏఈ అన్వర్‌హుసేన్, ఏవో రాజేంద్రకుమార్, ఏపీవో రవీంద్ర, వెలుగు అధికారులు నాగార్జున, ఉమాపతి, పంచాయతీ కార్యదర్శి బాలన్న, వెటర్నరీ అధికారి డా.జ్యోతి పాల్గొన్నారు.



కమ్మరచేడులో రుణ అర్హత పత్రాలను అందిస్తున్న జడ్పీటీసీ రాంభీంనాయుడు



ఖాజీపురంలో రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న అధికారులు

అభివృద్ధి, సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం: సోమిశెట్టి

ఆస్పరి(ఆదోని), జనవరి 6: అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని కుడా చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కారుమంచి గ్రామంలో సర్పంచ్ వెంకమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం లోటుబడ్జెట్‌లో ఉన్న రాష్ట్రానికి అభివృద్ధి వైపు పరుగులు తీయించిన ఘనత చంద్రబాబునాయుడిదేనన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి వేదికగా మారిందన్నారు. అనంతరం శాలివాహన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, జడ్పీటీసీ సభ్యురాలు పి.సుశీలమ్మ, సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, మండల కన్వీనర్ వెంకటేష్, సాగునీటి సంఘం అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో సలీంబాషా, ఏవో మునెమ్మ, ఎంఈవో లక్ష్మణరావు, ఎంపీటీసీ అంజినమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, ఏపీఎం సూర్యప్రకాష్, ఏపీవో బొజ్జయ్య, ఏఈ విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న, నాయకులు ఆత్మనంద, నర్సప్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు

పాండవగల్లులో జన్మభూమిని అడ్డుకున్న గ్రామస్థులు

ఆదోని, జనవరి 6: సమస్యలు పరిష్కరించలేని అధికారులు మా గ్రామానికి రావడం ఏమిటని సర్పం చ్ వెంకటేశులు ఆధ్వర్యంలో రోడ్డుపై జన్మభూమికి వెళ్తున్న అధికారుల వాహనాలను అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏళ్లతరబడి సమస్యలు పట్టిపీడిస్తున్నా.. పలుమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేదంటూ సర్పంచ్ వెంకటేశులు ఆరోపించారు. జన్మభూమి కార్యక్రమానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు సర్దిచెప్పేందుకు ప్రయత్నించారు. ఏం కావాలి..? ప్రభుత్వం నుం చి ఏం ఆశిస్తున్నారు..? తెలపాలంటూ గ్రామస్థులను అడిగారు. ఎన్ఆర్ఈజీఎస్‌లో పని చేసినా ఇంత వరకు డబ్బులు రాలేదన్నారు. మరికొం త మంది పక్కా ఇళ్లు కావాలని, నిర్మించుకున్న వాటికి బిల్లులు చేయడం లేదంటూ ఫిర్యాదు చేశారు. మీనాక్షినాయుడు వారినుద్దేశించి మాట్లాడారు. అర్హులైన వారందరికి పార్టీలకు సంబంధం లేకుండా రేషన్ కార్డు, పింఛన్లు ఇస్తున్నామన్నారు. అలాగే ఎన్టీఆర్ పక్కా గృహాలు నిర్మించుకుంటామంటే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఉపాధి కూలీలకు వేతనాలు వెంటనే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి సారి అధికారులను అడ్డగించడం మంచిపద్ధతి కాదని, సమస్యలు ఉంటే ఫిర్యాదుల రూపంగా అధికారులకు అందించి పనులు చేయించుకోవాలేతప్ప ఈ విధంగా ధర్నాలు చేయడం, బైఠాయించడం చేయరాదని సూచించారు. దీంతో గ్రామస్థులు ధర్నాను విరమించారు.



ఆదోని-రాయచూరు రహదారిలో గ్రామస్థుల ధర్నా

శ్రీశైలం

కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 6: కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి మహేష్‌శర్మకి సున్నిపెంట హెలిప్యాడ్ వద్ద అధికారులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. శుక్రవారం హెలికాప్టర్ ద్వారా సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్న కేంద్ర మంత్రికి శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి డాక్టర్ నారాయణ భరత్‌గుప్తా, బీజేపీ నాయకులు ఘనస్వాగతం పలికారు.



టీడీపీతోనే సంక్షేమ పథకాలు


▸రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.జీవులానాయక్



మాట్లాడుతున్న ఎం.జీవులానాయక్

శ్రీశైలంప్రాజెక్టు జనవరి 6: అన్ని వర్గాల ప్రజలకు టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు సమృద్ధిగా అందుతున్నాయని రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యుడు ఎం.జీవులానాయక్ తెలిపారు. శనివారం సున్నిపెంటలోని లేబర్‌కాలనీ ప్రాథమిక పాఠశాలలో మండల తహశిల్దార్ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.జీవులానాయక్ పాల్గొన్నారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేయించి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి సందేశాన్ని వినిపించారు. అనంతరం గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.జీవులానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజానాభివృద్ధికి నిధులు విడుదల చేస్తున్నా అధికారులు దుర్వినియోగం చేస్తున్నారని రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యుడు ఎం.జీవులానాయక్ ఆరోపించారు. ప్రభుత్వం వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.1000ఫించన్లు, వికలాంగులకు నెలకు రూ.1,500ఫించను ప్రతి నెల ఒకటవ తేది నుంచి పంపిణీ చేస్తోందన్నారు. గిరి గోరుముద్దల పథకం ద్వారా గిరిజనులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని, గిరి పుత్రిక కళ్యాణం ద్వారా గిరిజనులు పెళ్ళిల సమయంలో ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏఎంవో ఇ.ఉశేనమ్మ, ఐటీడీఏ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ లక్ష్మానాయక్, డాక్టర్ సోమశేఖరయ్య, ఆయుర్వేద వైద్యులు లావణ్య, ఇరిగేషన్ ఏఈ తంగరాజు, ఐసీడీఏస్ సూపర్‌వైజర్ మంజు లా, ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ అశోక్, గృహనిర్మాణ శాఖ, పశువైద్యశాల వైద్యులు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఠాగూర్, వీఆర్వోలు కోటేశ్వరరావు, రవినాయక్, జూనియర్ అసిస్టెంట్ సాల్మన్‌రాజు, ఏకేపీ ఏపీఎం సుబ్బన్న, టీడీపీ నాయకులు మహ్మద్‌ఖాశిం, వకీల్, గౌస్‌మోహిద్దిన్, సుబ్బారావు పాల్గొన్నారు.

అలరించిన భక్తిరంజని



కళావేదికపై భక్తిరంజని కార్యక్రమం

శ్రీశైలం, జనవరి 6: శ్రీశైలక్షేత్రంలో దేవస్థానం నిర్వహిస్తోన్న కళానిరాజనం కార్యక్రమంలో భాగంగా శనివారం భక్తిరంజని ఏర్పాటు చేశారు. ఆలయ దక్షిణ ప్రాకార మాడవీధిలో కళావేదికపై జి.నీలకంఠం(ఎర్రగుడి) బృందంచే నిర్వహించిన భక్తిరంజని కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించింది. శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన భక్తిరంజనిలో కళాకారుడు నీలకంఠం ఆలపించిన శివభక్తి గీతాలను భక్తులను ఆకట్టుకున్నాయి.



గ్రామ పంచాయతీ హోదా దక్కేనా?



2004 కృష్ణా పుష్కరాల్లో పాల్గొనేందుకు శ్రీశైలం వచ్చిన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అప్పటి ఎమ్మెల్యే ఏరాసు ప్రతాపరెడ్డి కోరిక మేరకు సున్నిపెంట గ్రామానికి ప్రత్యేక గ్రామపంచాయతీగా హోదా కల్పిస్తానని ప్రకటించారు. తదనంతరం గ్రామాన్ని గ్రామపంచాయితీగా చేస్తూ 2009లో జీవోను కూడ విడుదల చేశారు. అలాగే గ్రామానికి జిల్లా పంచాయతీ అధికారులు గ్రామంలో తాత్కాలిక పంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, ఈ గ్రామ పరిపాలన కోసం ఓ అధికారికి భాద్యతలు అప్పగించి, గ్రామాభివృద్ధికి నిధులు కూడా విడుదల చేశారు. అయితే ఈ జీవో ఇప్పటి వరకు అమలు నోచుకోలేక పోతుంది. దీంతో స్వరాజ్యపాలనకు గ్రామం నోచుకోలేదు.



సీఎం గారూ..సున్నిపెంట గోడు వినరూ!

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 6: శ్రీశైలంప్రాజెక్టు (సున్నిపెంట) కాలనీ గ్రామ పంచాయతీ హోదాకు నోచుకోలేదు. 35ఏళ్లుగా ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లకు మాత్రమే అర్హులు. గ్రామం ఏర్పడినప్పటి నుంచి స్థానిక సంస్థల ఎన్నికలు ఇక్కడ తెలియవు. దీంతో పట్టణం అభివృద్ధికి అమడ దూరంలో ఉంది. ఆదివారం సీఎం చంద్రబాబు శ్రీశైలం నియోజకవర్గంలో పర్యటిన్నారు. సున్నిపెంటకు వరాలు ప్రకటిస్తాడానని ప్రజలు ఎదురూ చేస్తున్నారు.

శ్రీశైలంప్రాజెక్టు(నీలం సంజీవరెడ్డి సాగర్ ప్రాజెక్టు)కు 1963లో శంకుస్థాపన చేసి సుమారు 20సంవత్సరాలు కష్టపడి డ్యాంను నిర్మించారు. డ్యాం నిర్మాణ పనుల కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడే స్థిరపడిపోయారు. డ్యాం నిర్మాణం కోసం ఇంజనీర్లు, అధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండేందుకు అటవీశాఖ నుంచి సుమారు 1500ఎకరాల స్థలాన్ని లీజు ప్రాతిపదికన బదలాయించారు. దీంతో అధికారులు, ఇంజనీర్లుకు, సిబ్బందికి కేటగిరీలావారీగా ఇరిగేషన్ అధికారులు గృహాలు నిర్మించారు. డ్యాం పూర్తయిన తరువాత కార్మికులు, కర్షకులు ఇక్కడే ఉండడంతో సున్నిపెంట. గ్రామం ఏర్పడింది. అయితే గ్రామ పరిపాలన అంతా ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో ఉంది. గ్రామం గ్రామపంచాయితీ కాకపోవడంతో ఏవేని ప్రభుత్వ సంక్షేమ ఫలాలు స్థానిక ప్రజలకు అందడం లేదు.

స్థానిక సంస్థల ఎన్నికలకు నోచుకోలేదు..

మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతం..సుమారు 4వేల గృహాలు, 32వేలకుపైగా జనాభా, వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అటవీశాఖ, ఐటీడీఏ, ఇరిగేషన్, జెన్‌కో, ట్రెజరీ వంటి ప్రధాన కార్యాలయాలు ఉన్నా ఇక్కడి ప్రజలు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ ఎన్నికలు గత 35ఏళ్ల నుంచి ఎరుగరు.




- ▸ నేడు ఆత్మకూరులో సీఎం పర్యటన
- ▸ సున్నిపెంటకు మహర్దశ కలిగేనా?
- ▸ గ్రామపంచాయతీకి నోచుకోని సున్నిపెంట
- ▸ చెక్‌పోస్టు తెరచుకునేనా?
- ▸ ఐటీడీఏ ఉన్నా అంతంత మాత్రమే చెంచుల అభివృద్ధి

తెరచుకొని చెక్‌పోస్టులు..



శ్రీశైలం-దోర్నాల మధ్య రెండు అటవీశాఖ చెక్‌పోస్టు ఉన్నాయి. ఇవి రాత్రి 6గంటల నుంచి ఉదయం 6గంటల వరకు మూసివేస్తారు. దీంతో ఏదేని అత్యవసర సమయాల్లో ఇతర ప్రాంతాలకు వెళ్ళాలన్నా చెక్‌పోస్టులు మూసివేయడంతో స్థానికులు, ప్రయాణికులు, మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటవీశాఖ చెక్‌పోస్టులను నిరంతరం ఎత్తివేస్తామని అటవీశాఖ మంత్రి హామీ ఇచ్చినప్పటికి ఇంత వరకు నేరవేరలేదు.

జాతీయ ప్రాజెక్టుపై శీతకన్ను..



శ్రీశైలంప్రాజెక్టు నిర్వహణకు ప్రభుత్వం అడపాదడపా నిధులు మాత్రమే విడుదల చేస్తుండడంతో ప్రతిసంవత్సరం వార్షిక పనులు మందకొడిగా సాగుతున్నాయి. 2009లో వచ్చిన వరదలకు జలాశయం ముందు ఉన్న ఫ్లంజ్‌పూల్ పూర్తిగా దెబ్బతిని లోతుగా గోయ్యి ఏర్పడింది. దీనిని నేషనల్ జియోగ్రఫీ సంస్థ పరిశీలించి భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. కానీ ఇంతవరకు చేపట్టలేదు. 2009లో వచ్చిన వరదలకు డ్యాం కుడివైపు రక్షణ గోడ పూర్తిగా దెబ్బతిది, పనులు ఇంకా ప్రారంభించలేదు.

పట్టణంలోని సమస్యలు..

- సున్నిపెంట పట్టణంలో 32వేల మంది జనాభా నివసిస్తున్నారు. ప్రజలకు తాగు నీరు ఏడు రోజులకు ఒకసారి సరఫరా అవుతుండడంతో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- గత 10సంవత్సరాల నుంచి సున్నిపెంట పట్టణంలోని ఇరిగేషన్ ఆధీనంలో ఉన్న స్థలాలలను స్థానికులు యధ్చేగా అక్రమించుకొని హైదరాబాద్, ఇతర నగరాలకు చెందిన వ్యాపారస్తులకు లక్షల రూపాయల్లో స్థలాలను అమ్ముకుంటున్నారు. దీంతో సున్నిపెంట పట్టణంలో హైదరాబాద్ తరహాలో రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని తలిపిస్తుంది.
- సున్నిపెంటలో నివసించే అడపాదడప ఉద్యోగులు తప్ప మిగతా విభాగాల ఉద్యోగులతో పాటు స్థానికులు ఒక్కరు కూడా పన్నుల రూపంలో పైసా బిల్లులు ప్రభుత్వానికి చెల్లించకపోవడంతో ఇరిగేషన్‌శాఖపై ఆ భారం మొత్తం పడుతుంది. దీంతో తాగు నీరు, విద్యుత్ సౌకర్యం, ఇతర కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఏటా ఇరిగేషన్ శాఖ నిధులు చెల్లిస్తుంది. ఈ తంతు గత 10సంవత్సరాలపై నుంచే జరుగుతుండంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుంది.
- దోర్నాల నుంచి శ్రీశైలం వరకు ఘాట్ రోడ్డు పేరుతో ఆర్టీసీ అధికారులు రెట్టింపు చార్జీలు వసూలు చేస్తున్నారు. దోర్నాల నుంచి శ్రీశైలం వరకు చింతల, తుమ్మలబయలు, చిన్నారుట్ల, శిఖరం చెంచు గూడేలు, సున్నిపెంట పట్టణం ఉంది. ఈ గ్రామాల ప్రజలంతా అధికచార్జీలు చెల్లించి తమ ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఈ అధిక చార్జీలు స్థానిక ప్రజలతో పాటు, మల్లన్న భక్తులపై పెనుబారంగా మారింది.
- సున్నిపెంటలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల పేరుకే 50 పడకల వైద్యశాల రోగులకు మాత్రం వైద్యసేవలు అందడం మాత్రం దైవాధీనమే. ఎందుకంటే వైద్యశాలలో అరకొర సిబ్బంది ఉండడంతో మండల ప్రజల ఆరోగ్యాలు గాలీలో దీపంలా మారాయి. ప్రథమ చికిత్సలకే వైద్యశాల పరిమితమవుతుంది. ఏదేని ఆరోగ్య అవసరాలరీత్యా ప్రజలు డబ్బులు వెచ్చించి 200కిలోమీటర్లు ప్రయాణం చేసి వైద్యసేవలు పొందాల్సి వస్తుంది.
- పేరుకే నియోజకవర్గం. అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు ఆత్మకూరులో ఉండడం, పట్టణంలో సబ్ కార్యాలయాలు లేవు. పట్టణ వాసులు ఏదేని తమ అవసరాలకు ఆత్మకూరు110 కిలోమీటర్లు వెళ్లాల్సిందే.
- శ్రీశైలం డ్యాం నిర్మాణ సమయంలో నిర్మించిన తెలంగాణ- ఆంధ్రను కలిపే శ్రీశైలం డ్యాం పెద్దబ్రిడ్జి గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థలోకి చేరింది.
- సున్నిపెంటలో ఆర్టీసీ డిపో లేదు. డిపో ఏర్పాటుతో స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా దొరికే అవకాశం ఉంది.
- సున్నిపెంట రెవెన్యూ పట్టాలకు నోచుకోలేదు.
- ప్రభుత్వ వైద్యశాల వద్ద చెంచుల కోసం పట్టణ ప్రజల కోసం చెంచు సంజీవని(బ్లడ్ బ్యాంక్) ఏర్పాటు చేశారు కానీ పర్యవేక్షణ లోపంతో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా మారింది.
- కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాల చెంచు సంక్షేమం కోసం సున్నిపెంటలో ఐటీడీఏ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటుచేసి చెంచుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. కానీ చెంచులు నేటికి రోడ్ల వెంట బిక్షమెత్తుకుంటున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు శ్రీశైలం నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో పట్టణంలో నెలకొన్న ఆయా సమస్యలను పరిష్కరించి సున్నిపెంటకు మహర్దశ కలగాలని స్థానికులు కోరుతున్నారు.

మల్లన్న సేవలో మహబూబ్‌నగర్ జిల్లా జాయింట్ కలెక్టర్

శ్రీశైలం: శ్రీశైలమహాపుణ్యక్షేత్రాన్ని మహబూబ్‌నగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ కృష్ణాఆదిత్య శనివారం కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. స్వామిఅమ్మవార్ల సేవార్థం వచ్చిన జాయింట్ కలెక్టర్‌కు దేవస్థానం అధికారులు ప్రధానగోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.



సీఎం పర్యటనను విజయవంతం చేయండి



›› జిల్లా కలెక్టర్ సత్యనారాయణ

ఆత్మకూరురూరల్, జనవరి 7: సిద్దాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి రానున్న సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు ఆయా శాఖల అధికారులు శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ఆదేశించారు. శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఆయన ఆయా శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ శాఖకు అప్పగించిన బాధ్యత ఆ శాఖ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సీఎం పర్యటన షెడ్యూల్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ప్రత్యేకించి ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన పూర్తి నివేదికలను అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేసీ ప్రసన్న వెంకటేష్, ఆర్‌డీవో హుసేన్‌సాహేబ్, ఆయా శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సత్యనారాయణ



కాల్వలు పూర్తి చేయకుండానే
ఎత్తిపోతల ప్రారంభమా..?

›› శ్రీశైలం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బుడ్డా శేషారెడ్డి

వెలుగోడు, జనవరి 6: పంటకాల్వలు పూర్తి చేయకుండానే సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని ఏ విధంగా ప్రారంభిస్తారని శ్రీశైలం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ బుడ్డా శేషారెడ్డి విమర్శించారు. శనివారం వేల్పనూరులోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సిద్దాపురం చెరువును టీడీపీ ప్రభుత్వ హయంలో సర్వే చేయించారా అని ప్రశ్నించారు. ఏ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నారో సీఎం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. 24వేల ఎకరాలకు సాగునీరుతో పాటు 20 నుంచి 25 గ్రామాలకు తాగునీరు అందించడమే సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ముఖ్య ఉద్దేశమని, కాల్వలు నిర్మించకుండానే ఎవరికి కోసం ఎత్తిపోతలను ప్రారంభిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముంతల భాస్కరరెడ్డి ఉన్నారు.







ఆత్మకూరు

'జన్మభూమి- మాఊరును సద్వినియోగం చేసుకోండి'

ఆత్మకూరు, జనవరి 6: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్‌మహ్మద్, కమిషనర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని 9, 10 వార్డుల్లో నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ ప్రభుదాస్, డిప్యూటీ తహసీల్దార్ లోకేష్, మాజీ ఎంపీపీ వంగాల శివరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జెడ్.శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు రాజగోపాల్, ఖైరూన్‌బీ ఉన్నారు.

సీఎం సభకు సర్వం సిద్ధం

- భారీగా భద్రత బలగాలు మోహరింపు
- పోలీసుల పహారాలో సిద్ధాపురం
- నల్లమలలో స్పెషల్ పార్టీ కూంబింగ్



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు/ఆత్మకూరురూరల్, జనవరి 6: సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ఆదివారం జాతికి అంకితం కానుంది. పథకాన్ని ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు వస్తున్నారు. అయితే అధికారులు ఏర్పాట్లన్నీ సిద్ధం చేశారు. అలాగే భారీగా భద్రత దళాలు మొహరించాయి. ఎస్పీతో పాటు ఇద్దరు అడిషన్ ఎస్పీలు, ఓఎస్‌డీ, 12 మంది డీఎస్పీలు, 31 మంది సీఐలు, 89 మంది ఎస్సైలు, 144 ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, 500 మంది కానిస్టేబుళ్లు, 65 మంది మహిళా పోలీసులు, 260 మంది హోంగార్డ్సు, ఆరు స్పెషల్ పార్టీ బృందాలు, మరో ఆరు ప్లాటూన్ల ఏఆర్ సిబ్బంది బందోబస్తు చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. సీఎం భద్రతలో భాగంగా నల్లమలను కూబింగ్ దళాలు జల్లెడ పడుతున్నాయి. అంతేకాకుండా సిద్ధాపురం పరిసర ప్రాంతాలను జాగిలాలు, బాంబ్‌స్క్వాడ్ బృందాలు అణువణువు తనిఖీలు చేస్తున్నాయి. గ్రామంలో సీఎం పర్యటనకు సంబంధించి డ్రోన్‌కెమెరా, బాడీఓన్ కెమెరాలతో నిఘా ఉంచేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

సీఎం పర్యటన వివరాలు ఇలా :
సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు ఆదివారం సీఎం చంద్రబాబు ఆత్మకూరు ప్రాంతానికి రానున్నారు. మధ్యాహ్నం 12గంటల సమయంలో హెలిప్యాడ్‌కు చేరుకోనున్న సీఎం చంద్రబాబు అక్కడి నుంచి నేరుగా సిద్ధాపురం చెరువులోకి నీటి విడుదల జరిగే డెలివరి పాయింట్ వద్ద ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం తిరిగి సభాస్థలి వద్దకు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన ప్రదర్శనలు, గ్రామీణ క్రీడాపోటీలను ఆయన తిలకిస్తారు. అలాగే చెంచులు సాంప్రదాయ నృత్యాలను వీక్షించనున్నారు. అదేవిధంగా ఆత్మకూరు అర్బన్ హౌసింగ్ నిర్మాణాలకు, రైతు బజార్‌కు, మహిళా ఐటీఐ కళాశాలకు అక్కడే శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం జరిగే సిద్దాపురం గ్రామ జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొని ప్రసగించనున్నారు. కార్యక్రమం అనంతరం తిరిగి హెలిఫ్యాడ్ వద్దకు చేరుకుని వెళ్లనున్నారు.

సీఎం సభకు ముమ్మరంగా ఏర్పాట్లు :
సీఎం చంద్రబాబు పర్యటనకు సంబంధించి ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. సభ స్థలి చుట్టూ బారికేడ్లను ఏర్పాటు చేశారు. సుమారు 20వేల మంది జనం కుర్చునేలా వెసులుబాటు కల్పించారు. వీరితో పాటు 10వేల మం ది జనం హాజరు అవుతారని అంచనా వేసి అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేకుండా సిద్ధాపురం గ్రామం మీదుగా వున్న ఓ రహదారిలో సభా స్థలికి వాహనాలు వచ్చేలా, కార్యక్రమ అనంతరం సిద్ధా పురం చెరువు మట్టికట్ట వెంట వున్న మరో రహదారిపై వెళ్లేలా వన్‌వే రహదారులను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్య వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నారు. అలాగే సీఎం ప్రయాణించే మార్గాలను తారురోడ్డు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సీఎంకు ఘనంగా స్వాగతం పలికేలా అన్ని ఏర్పాట్లు చేశారు. భారీగా ఫ్లెక్సీలను ఏర్పాట్లు చేసి సభా ప్రాంగణాన్ని పచ్చతోరణాలతో నిం పారు.

నల్లమలను జల్లెడ పట్టిన బలగాలు :
సీఎం పర్యటన ఏర్పాట్లను దృష్టిలో వుంచుకుని పోలీసు బలగాలు నల్లమలను జల్లడ పడుతున్నారు. నల్లమల అటవీ ప్రాంతం చుట్టూ కూడా బలగాలు మోహరించి బందోబస్తు చర్యలు చేపడుతున్నాయి. కాగా సీఎం చంద్రబాబు వ్యక్తిగత భద్రత అధికారులు కూడా సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకుండా జాగ్రత్తలు చేపడుతున్నారు.



బందోబస్తుకు వచ్చిన పోలీసు బలగాలు



హెలిప్యాడ్ ప్రాంగణాన్ని తయారుచేస్తున్న దృశ్యం



బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

'సీఎం పర్యటనలో చెంచులకు ప్రత్యేక ప్రాధాన్యం'



మాట్లాడుతున్న బుడ్డా రాజశేఖరరెడ్డి

ఆత్మకూరు, జనవరి 6: సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు వస్తున్న సీఎం చంద్రబాబు పర్యటనలో నల్లమల చెంచులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించనున్నట్లు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బైర్లూటి గూడేంలో బైర్లూటి, నాగలూటి చెంచులతో చర్చించారు. సీఎం సభకు వచ్చి సమస్యలను వివరించాలని సూచించారు. సీఎంతో మాట్లాడే అవకాశా న్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇంటి నిర్మాణాలు, రేషన్‌కార్డులు, పెన్షన్లు, భూపంపిణీ, ఉపాధి తదితర వాటిని అర్హులైన వారందరికి అందించేందుకు కృషిచేస్తానని పేర్కొన్నారు. సమావేశంలో శ్రీశైలం ఐటీడీఏ పీ వో రామశేషు, ఏపీవో మురళీధర్, తహసీల్దార్ రాజశేఖరబాబు, స్పెషల్‌ఆఫీసర్ కేజీ నాయక్, నాయకులు బన్నూరు రామలింగారెడ్డి తదితరులు ఉన్నారు.

వేంపెంటలో రసాభాసగా జన్మభూమి



మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

పాములపాడు, జనవరి 6: మండలంలోని వేంపెంట గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం రసాభాసగా జరిగింది. ఐకేపీ ఆధ్వర్యంలో మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి ఇంతవరకు సొమ్ము బ్యాంకు ఖాతాలో జమకాలేదని, గ్రామంలో గత జన్మభూమిలో పెన్షన్లు మంజూరు చేయలేదని, పవర్ ప్లాంట్ రద్దుపై 1029 రోజులుగా దీక్షలు చేపడుతున్న ఎవరూ.. పట్టించుకోవడం లేదని గ్రామస్థులు నిలదీశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి శివానందరెడ్డి, నోడల్ అధికారి మస్తాన్‌వలి, జడ్పీటీసీ దుష్యంతరెడ్డి హాజరయ్యారు. గ్రామస్థులు శ్రీనివాసులు, సామేలు, ఏసురత్నం, పుల్లారెడ్డి మొక్కజొన్న రైతులకు ఇంతవరకు డబ్బులు చెల్లించకపోవడంతో నిర్లక్ష్యంపై ప్రశ్నించారు. స్థూపం దగ్గరి నుంచి బస్టాండ్ వరకు సీసీ రహదారి నిర్మాణం, ఎదురుగుమ్మ వాగు, గుండాలవాగు వంకలపై వంతెన నిర్మాణాలు చేప ట్టాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామస్థులు కార్యక్రమంలో గుమిగూడటంతో కొద్దిసేపు గందరగోళంగా మారింది. ఈ విషయంపై శివానందరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో 45 మంది వితంతులకు పెన్షన్లు, పవర్‌ప్లాంట్ సమస్య తన పరిధిలో లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామసుబ్బమ్మ, ఎంపీటీసీ కాంతారెడ్డి, టీడీపీ నాయకులు రామన్నగౌడ్, వెంకటేశ్వరరావు, తిమ్మారెడ్డి, హరినాథరెడ్డి, ఎంపీడీవో, తహసీల్దార్ ఉన్నారు.

రైతుల కళ్లలో ఆనందం

- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు, జనవరి 6: సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభం కానుండడంతో రైతుల కళల్లో ఆనందం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి బుడ్డా వెంగళరెడ్డి మానస పుత్రిక అయిన సిద్ధాపురం ఎత్తిపోతల పథకం అనేక అవాంతరాలను ఎదుర్కొకుని ఎట్టకేలకు సీఎం చంద్రబాబు చొరవతో జాతికి అంకితం చేస్తున్నామన్నారు. 1993 నుంచి ప్రాజెక్ట్‌ను పూర్తి చేసేందుకు తమ కుటుంబం ఎంతో శ్రమించినట్లు పేర్కొ న్నారు. సీఎం చంద్రబాబుకు ఇక్కడి రైతాం గం రుణపడి ఉంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 23వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు మరిన్ని మెట్ట భూముల్లో భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. ఒక్క మండలానికి రూ.116.56కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించడంతో రాష్ట్రంలోనే ఏకైక ప్రాజెక్ట్ సిద్ధాపురం ఎత్తిపోతలేనని గుర్తుచేశారు. ప్రతిపక్షనేతలు ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ప్రచారాలకు సిద్ధాపురం ఎత్తిపోతల ప్రారంభంతో సమాధానం చెప్ప నున్నట్లు వివరించారు. తాను వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చే సమయంలో కూడా సీఎం చంద్రబాబుతో సిద్ధాపురం పథకాన్ని పూర్తి చేయాలన్న స్పష్టమైన హామీతోనే పార్టీ మారినట్లు వెల్లడించారు. ఇచ్చినమాట తప్పకుండా ప్రాజెక్ట్ నిర్మాణానికి పూర్తి చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు పర్యటనను ప్రజలు, రైతులు భారీగా తరలివచ్చి కృతజ్ఞతలు తెలియపర్చాలని పిలుపునిచ్చారు.



సిద్ధాపురంలో సమస్య లొల్లి

- మౌలిక సదుపాయాలు కరువు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

ఆత్మకూరు, జనవరి 6: మండలంలోని సిద్ధాపురం గ్రామాన్ని సమస్యలు వేధిస్తున్నాయి. గ్రామంలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ కాల్వలు, వీధిదీపాలు లేవు. గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల భర్తీకి నోచుకోలేదు. దీంతో పాఠశాల నిర్వహణ గాడితప్పుతోంది. తాత్కాలిక వంతెన గ్రామస్థులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. వాగు ఉప్పొంగినప్పుడల్లా రాకపోకలు నిలిచిపోతాయి. దీంతో ఆత్మకూరులో చదివే విద్యార్థులు పాఠశా లలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో పశువైద్యశాల, ఉన్నత పాఠశాల, ఆసుపత్రి ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఆదివారం గ్రామంలో జరిగే జన్మభూమి కార్య క్రమానికి సీఎం చంద్రబాబునాయుడు హాజరవుతున్నారు. సీఎం అయినా గ్రామ సమస్యలపై స్పందించి పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

బనగానపల్లె టౌన్

క్యాలెండర్ ఆవిష్కరణ

బేతంచెర్ల, జనవరి 6: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 2018 క్యాలెండర్‌ను ఎస్‌ఐ తిరుపాలు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, అంజలి, నీలకంఠం, లక్ష్మీదేవి, మహాలక్ష్మి, దేవమ్మ, మధుశేఖర్, వెంకటరమణ పాల్గొన్నారు.

చంద్రన్న కిట్ల పంపిణీ



కిట్ అందచేస్తున్న పీవీ కుమార్ రెడ్డి

బనగానపల్లె రూరల్, జనవరి 6: నందవరం చౌడేశ్వరీ దేవి ఆలయ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి శనివారం నందవరంలో చంద్రన్న సంక్రాంతి కానుకను రేషన్‌కార్డులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచు నారాయణమ్మ, ఆలయ పాలక మండలి సభ్యుడు బోయ వెంగన్న, టీడీపీ నాయకుడు బాలయ్య పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల మండలంలో..

కొలిమిగుండ్ల, జనవరి 6: మండలంలో రేషన్ డీలర్లు కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కిట్లు శనివారం అందచేశారు. 15,495 మంది పాత రేషన్‌కార్డుదారులు, 257 కొత్త రేషన్‌కార్డులకు మొత్తం 15,752 కార్డులకు కిట్లు మంజూరయ్యాయి.

నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 5కే రన్

బనగానపల్లె, జనవరి 6: ఎమ్మెల్యే బీసీజనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరెడ్డి తెలిపారు. 5వ విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి యాగంటిపల్లె గ్రామం వరకు 5 కిలోమీటర్ల దూరం పరుగును ప్రారంభిస్తామని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల సిబ్బంది, వ్యాపార వర్గాలు, రిటైర్డ్ ఉద్యోగులు, యువతి, యువకులు రన్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కొలిమిగుండ్లలో..

కొలిమిగుండ్ల, జనవరి 6: మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 6 గంటలకు 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శోభారాణి తెలిపారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని పోలీస్‌స్టేషన్ వద్ద నుంచి నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు కార్యక్రమంలో పాల్గొనాలని, విజేతలకు బహుమతులు కూడా అందచేస్తామని పేర్కొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

బేతంచెర్ల, జనవరి 6: ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు సమక్షంలో మండల పరిధిలోని గోర్లగుట్టలో గ్రామ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగేంద్రుడు, ఉపాధ్యక్షుడిగా రాముడు, ప్రధాన కార్యదర్శిగా ఓబుళరాముడు, అధికార ప్రతినిధిగా శ్రీనివాసులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రామ మద్దిలేటి, లక్ష్మన్న, మధుకృష్ణ, గిడ్డయ్య, సుందర రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మలుపులు

ఆ మలుపుల వద్దకు వాహనాలు సమీపిస్తే ప్రయాణికులు భయాందోళనకు లోనవుతారు. అవి దాటే దాకా ఒళ్లంతా కళ్లు చేసుకుంటారు. 'పోయిన ఏడాది రోడ్డు ప్రమాదం జరిగింది ఇక్కడే' అంటూ ప్రయాణికులు ఒకరికొకరు చెప్పుకుంటారు. మలుపులు దాటాకా గండం గడిచిందని ఊపిరి పీల్చుకుంటారు. ఇది అవుకు మండలంలో పరిస్థితి. అవుకు నుంచి చెర్లోపల్లె, అవుకు నుంచి కునుకుంట్ల రోడ్డు మార్గంలోని మలుపులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

అవుకు, జనవరి 6: ఆర్‌అండ్‌బీ అధికారులు అవుకు మండలంలోని రోడ్ల మలుపులు వద్ద స్పీడు బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, రక్షణ గోడలు ఏర్పాటు చేయలేదు. దీంతో రోడ్డు ప్రమాదాల్లో జరిగి కొందరు తీవ్రంగా గాయపడుతున్నారు. మరికొందరు మృత్యువాత పడుతున్నారు.

ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. చెర్లోపల్లెకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే రిజర్వాయరు ఉంది. దీని జాక్వెల్ గేట్ల నుంచి టూరిజం బిల్డింగ్ వరకు రక్షణ గోడలు, ఇనుప కమ్మీలు ఏర్పాటు చేయలేదు. వాహనాలు అదుపు తప్పితే రిజర్వాయరులో పడిపోయే అవకాశం ఉంది. కునుకుంట్లకు వెళ్లే దార్లో పెద్దమ్మ ఆలయం, టెక్కే స్వామి దర్గా ఉండడంతో రోజూ వందల సంఖ్యలో ప్రయాణికులు వచ్చి వెళ్తుంటారు. దార్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. సెంట్రల్ మార్కింగ్ వేయలేదు. రక్షణ గోడలు నిర్మించలేదు.



రిజర్వాయరు పక్కనే ప్రహరీ లేని రహదారి



కునుకుంట్లకు వెళ్లే ఘాట్‌రోడ్డులోని ప్రమాదకరమైన మలుపు

అవుకు నుంచి చెర్లోపల్లెకు వెళ్లే దారిలోని 5 కిలోమీటర్ల మధ్య దూరంలో 15 మలుపులున్నాయి. వీటిలో 9 అత్యంత ప్రమాదకరం కాగా, 4 ఓ మోస్తారు, 2 సాధారణ మలుపులుగా పేర్కొన్నారు. అవుకు నుంచి కునుకుంట్ల వెళ్లే ఘాట్ రోడ్డులో 10 కిలోమీటర్ల మధ్యం దూరంలో 20 మలుపులు ఉన్నాయి. వీటిలో 7 అతి ప్రమాదకరమైనవి. 5 ఓ మోస్తరు, 8 సాధారణ మలుపులు. అవుకు నుంచి గుండ్లశింగవరం మార్గంలో ఓ మోస్తరు మలుపులు ఉన్నాయి. ఈ రోడ్డు మార్గాల్లో రోజూ వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి.

మలుపుల వద్ద ప్రమాదాలివి

ఈ మలుపుల వద్ద చాలా ప్రమాదాలు జరిగాయి. 2014 జూలైలో కునుకుంట్ల ఘాట్‌రోడ్డులోని పెద్దమ్మ కనుమ మలుపు వద్ద జరిగిన ప్రమాదంలో ఉప్పలపాడు, జూనుంతల గ్రామస్థులు బోయ రామచంద్రుడు, చిన్న సుబ్బరాయుడు తీవ్రంగా గాయపడ్డారు.

- అదే ఏడాది నవంబర్‌లో ఘాట్‌రోడ్డులో 73 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు మొదటి ఘాట్ రోడ్డు మలుపు వద్ద ప్రమాదానికి గురైంది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు.
- 2015 ఆగస్టులో రిజర్వాయరు సమీపంలోని 2వ మలుపు వద్ద సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి.
- 2017 సెప్టెంబర్‌లో హిందూపురం డిపోకు చెందిన హైటెక్ ఆర్టీసీ బస్సు రిజర్వాయరు మొదటి మలుపు వద్ద బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు.
- 2016 నుంచి డిసెంబర్ వరకు 8 ప్రమాదాలు జరిగాయి. 12 మంది గాయపడ్డారు. 2017లో ఉప్పలపాడు ఘాట్‌రోడ్డులోని మొదటి మలుపు వద్ద జరిగిన ప్రమాదంలో ఆర్టీసీ బస్సు రిజర్వాయరు నీటి సమీపం వరకు వెళ్లి ఆగిపోయింది. 2017లో మలుపుల వద్ద జరిగిన ప్రమాదాల్లో 9 మంది గాయపడ్డారు.

కనిపించని ప్రమాద సూచికలు

ఆర్‌అండ్‌బీ అధికారులు మలుపుల వద్ద

2017లో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి కిందికి దూసుకెళ్లడంతో మలుపు వద్ద ప్రహరీగా ఏర్పాటుచేసిన ఇనుప కమ్మీలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటన జరిగి 6 నెలలు దాటినా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.

ప్రమాదాల నివారణకు ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

టీడీపీలో చేరిన 35 కుటుంబాలు

బనగానపల్లె రూరల్, జనవరి 6: మండలంలోని తమ్మడపల్లె మాజీ సర్పంచు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో 35 కుటుంబాలు శనివారం టీడీపీలో చేరాయి. ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పారు. తమ్మడపల్లెకు చెందిన శివరామిరెడ్డి, మనోహర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మహేశ్వర రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, నాగిరెడ్డి, మద్దిలేటి, గోపాల్, రాధాకృష్ణ, మనోహర్, రాముడు, మద్దిలేటి, మోహన్, బాలకృష్ణ, కంబగిరి పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. పార్టీలో చేరిన వారందరికి తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

కార్యక్రమంలో మురళీమోహన్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బురానుద్దీన్, మద్దిలేటి, చంద్రశేఖర్, బోయరాముడు పాల్గొన్నారు.

'గని కార్మికుల కూలి రేట్లు పెంచాలి'

కొలిమిగుండ్ల, జనవరి 6: గని కార్మికుల కూలి రేట్లు కోవెలకుంట్ల సీఐటీయూ డివిజన్ కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. బెలుం గ్రామం సీఐటీయూ కార్యాలయంలో శనివారం గని కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదరం రాయిని వెలికి తీస్తే రూ.125 ఇస్తున్నారని, దాన్ని రూ.180 పెంచాలన్నారు. నిత్యావసరాల ధరలు బాగా పెరిగిన నేపథ్యంలో నెలకు రూ.10వేలు ఆదాయం ఉంటే తప్పా కుటుంబాన్ని పోషించే స్థితి లేదన్నారు. సమావేశంలో గని కార్మిక సంఘం నాయకులు సుబ్బరాయుడు, కొండయ్య, దావీదు, గుర్రయ్య, రమేష్, బీసీ కంబయ్య, ఆంద్రెయా, బాలరాజు, కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుధాకర్

వ్యసనాలకు దూరంగా ఉండాలి: ఎమ్మెల్యే బీసీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె, జనవరి 6: విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్ అధ్యక్షతన వీడ్కోలు సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులు, కళాశాలకు మంచిపేరు తేవాలన్నారు. కొందరు చదువుకొనే విద్యార్థులను రాజకీయాలంటూ చెడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారికి దూరంగా ఉండాలన్నారు. కళాశాలకు నీటి సమస్య పరిష్కారానికి సొంత నిధులతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేస్తామన్నారు. తాను ఇదే కళాశాలలో చదివానని, అప్పట్లో గురువులంటే గౌరవం ఉండేదన్నారు. ప్రస్తుతం సెల్‌ఫోన్ ప్రభావంతో అది తగ్గిందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకుడు శీనయ్య, సొసైటీ మాజీ చైర్మన్ బాలిరెడ్డి, మల్లారెడ్డి, అధ్యాపకులు మద్దిలేటి స్వామి, వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

బనగానపల్లె

నేడు 4 గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు

కొలిమిగుండ్ల, జనవరి 6: మండలంలో జన్మభూమి- మాఊరు ఐదో విడత గ్రామ సభలు ఆదివారం నాలుగు గ్రామాల్లో జరుగుతాయి. కోటపాడులో ఎంపీడీవో శోభారాణి బృందం, తిమ్మనాయునిపేట, హనుమంతుగుండం, ఎర్రగుడి గ్రామాల్లో తహసీల్దారు ఆంజనేయులు బృందం గ్రామ సభలు నిర్వహిస్తాయి. ప్రజలు తమ సమస్యలపై వినతుల రూపంలో తెలపవచ్చు. గ్రామ సభలకు అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఎంపీడీవో, తహసీల్దారు విజ్ఞప్తి చేశారు.

‘సంక్షేమ పథకాలు వినియోగించుకోండి’

అభివృద్ధిలో జిల్లాలోనే బనగానపల్లె ప్రథమం: ఎమ్మెల్యే బీసీ



జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

అవుకు, జనవరి 6: టీడీపీ సంక్షేమ పథకాలను అర్హులు వినియోగించుకోవాలని బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని శివవరంలో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో రూ.1.20 కోట్లతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిగేడు నుంచి వసంతాపురం, శివవరం మీదుగా చెన్నంపల్లె వరకు రూ.4 కోట్లతో తారు రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకుకు మరమ్మతులు చేయించి 15 రోజుల్లోపు అందుబాటులోకి తేవాలని ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ కరిముల్లాను ఆదేశించారు. గృహాల కోసం 72, పింఛన్ల కోసం 27, భూ సర్వే కోసం 9 దరఖాస్తులు రాగా, చెన్నంపల్లె గ్రామంలోరేషన్‌కార్డుల కోసం 7, గృహాల కోసం 30, పింఛన్ల కోసం 17 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి, నోడల్ ఆఫీసర్ విశ్వనాథ్ రెడ్డి, తహసీల్దారు సంజీవయ్య, ఈవోపీఆర్డీ వెంకటరంగనాయక్, వ్యవసాయాధికారి శ్రీకృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ మహబూబ్ బాషా పాల్గొన్నారు.



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె, జనవరి 6: బనగానపల్లె నియోజకవర్గాన్ని జిల్లాలో ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. శనివారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం తమ్మడపల్లె, రాళ్లకొత్తూరు తాండా గ్రామాల్లో నిర్వహించారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తమ్మడపల్లెలో రూ.35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రాళ్లకొత్తూరు తాండలో రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ తమ్మడపల్లె గ్రామానికి రూ.1.50 కోట్లు సీసీ రోడ్డు పనులు చేస్తున్నామని, మరో రూ.50 లక్షలు కేటాయించి వంద శాతంసీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. తమ్మడపల్లెలో రూ.5లక్షలతో తాగునీటి సమస్య పరిష్కారం కోసం నిధులు మంజూరుచేశామన్నారు. జంబులదిన్నెలో రూ.19లక్షలు, నిలువుగండ్లలో రూ.20లక్షలు,రాళ్లకొత్తూరు రూ.26లక్షలు, రాళ్లకొత్తూరు తాండాలో రూ.27 లక్షలు తాగునీటి పరిష్కారం నిధులు మంజూరుచేశామని, త్వరలో టెండర్లు పూర్తి అవుతాయన్నారు. గ్రామంలో మహిళలను గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న దిబ్బలను తీసివేయాలని తహసీల్దారు నూకరాజును ఆదేశించారు. మార్కెట్‌యార్డుచైర్మన్ నాగరాజుయాదవ్, టీడీపీ నాయకులు జనార్దన్ రెడ్డి, శివరామిరెడ్డి, నెహ్రూ, మద్దిలేటి, మనోహర్, గోపాల్, చంద్రశేఖర్ బోయరాముడు, తహసీల్దారు నూకరాజు, ఎంపీడీవో వెంకటరెడ్డి, ఏపీఎం నాగరాజు, ఏవో విజయకుమార్ పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో మండలంలో..

కోవెలకుంట్ల, జనవరి 6: మండలంలోని సౌదరదిన్నె, అమడాల గ్రామంలో మండల ప్రత్యేకాధికారి కొండారెడ్డి ఆధ్వర్యంలో శనివారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి రేషన్‌కార్డులు, ఉపకార వేతన మంజూరు పత్రాలు, స్వయం సహాయక సంఘాలకు రుణాల చెక్కులను పంపిణీ చేశారు. జన్మభూమి కార్యక్రమాలపై అమడాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, సౌదరదిన్నె గ్రామంలో విద్యా వికాసం, మౌలిక సదుపాయాలు,మరుగుదొడ్ల వినియోగం, స్త్రీలకు ఉన్న విద్యా సౌకర్యాలు, పరిశుభ్రత, జీవిత మార్పులపై కళాజాతా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ చెన్నకృష్ణమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దిలేటి, ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, ఎంఆర్ఐ బాషా, పశువైద్యాధికారిణి మల్లేశ్వరీ, ఏఈలు రామసుబ్బన్న, నజీర్‌అహ్మద్, రవి కిరణ్,అన్ని శాఖలాధికారులు పాల్గొన్నారు.



అమడాలలో ప్రత్యేకాధికారి కొండారెడ్డి

సంజామల మండలంలో..



గ్రామ సభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సత్యనారాయణ రావు

సంజామల, జనవరి 6: మండలంలోని ఆల్వకొండ గ్రామంలో జన్మభూమి గ్రామ సభలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ రావు మాట్లాడారు. శనివారం ఎన్టీఆర్ గృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు తదితర వాటికి 460 వినతులను అందచేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా చంద్రన్న బీమాపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో ఎంపీటీసీ పుల్లారెడ్డి, తహసీల్దారు వెంకటేశ్వర్లు, డిప్యూటి తహసీల్దారు విజయకుమార్.ఇన్‌చార్జి ఎంపీడీవో విజయకుమార్ రెడ్డి, డాక్టర్ గోపాల్, ఏవో కిశోర్ రెడ్డి, అన్ని శాఖలాధికారులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల మండలంలో..

కొలిమిగుండ్ల, జనవరి 6: మండలంలో బి ఉప్పలూరులో ఎంపీడీవో శోభారాణి, నందిపాడులో తహసీల్దారు ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. ఆయా శాఖల అధికారులు అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రాస నిర్వహించారు. కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు ఫకూర్‌అహ్మద్, హౌసింగ్ ఏఈ వాసుదేవరెడ్డి, పీఆర్‌ఏఈ ఇబ్రహీంఖాన్, వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డి, ఈవోఆర్డీ విజయరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, విద్యుత్ ఏఈ సూర్యనారాయణ రెడ్డి, ఏఎస్‌వోభాస్కర్ రెడ్డి, సర్పంచు బీవీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.



చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న తహసీల్దారు ఆంజనేయులు

బేతంచెర్ల మండలంలో..



గ్రామ సభలో మాట్లాడుతున్న టీడీపీ కన్వీనర్ అశోక్‌కుమార్

బేతంచెర్ల, జనవరి 6: మండల పరిధిలోని ముద్దవరం, ఎం పెండేకల్ గ్రామాల్లో జన్మభూమి- మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యల పరిష్కారమే జన్మభూమి ధ్యేయమని పలు సంక్షేమ పథకాల అమలు చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. గ్రామాల్లో కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా, ఉపకార వేతనాల మంజూరు పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో బేతంచెర్ల జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి, డోన్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, బేతంచెర్ల ఎంపీపీ కృష్ణమ్మ, వివిధ ప్రభుత్వ శాఖాధికారులు పాల్గొన్నారు.

దిగ్భ్రాంతికి గురైన ఏపీజీబీ ఉద్యోగులు

బనగానపల్లె రూరల్, జనవరి 5: గార్లదిన్నె ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాజేష్ విధులకు వెళుతూ కారులోనే సజీవ దహనం అయ్యాడని తెలుసుకున్న ఆ బ్యాంకు ఉద్యోగులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే జిల్లాలోని పలు బ్రాంచ్‌లకు చెందిన మేనేజర్లు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరు, కాలిపోయి ముద్దగా మారిన రాజేష్‌ను చూసి చలించిపోయారు. నంద్యాల, కర్నూలుకు చెందిన రీజనల్ మేనేజర్లు శివశంకర్ రెడ్డి, రామసుబ్బారావు, ఆఫీసర్ యూనియన్ సెక్రటరీ జగదీశ్వర రెడ్డి, కర్నూలు సీనియర్ మేనేజర్ కె శ్రీనివాస రావు, అవుకు, బనగానపల్లె, కర్నూలు, హుస్సేనాపురం, జలదుర్గం బ్రాంచ్ మేనేజర్లు ప్రదీప్‌రాజు, తులసిరెడ్డి, పురుషోత్తమ్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, అన్వర్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు, పోలీసులను అడిగి రాజేష్ మృతిపై ఆరా తీసి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తమ సహ ఉద్యోగి ఆనవాళ్లు కూడా గుర్తు పట్టలేని విధంగా మృతి చెందడం వారందరిని తీవ్రంగా కలిచి వేసింది. రాజేష్ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కొందరు ఉద్యోగులు కంట తడి పెట్టారు.

అయ్యో పాపం

కారులో మంటలు చెలరేగి ఓ వ్యక్తి సజీవ దహనం అయ్యాడనే వార్త దావనంలా వ్యాపించింది. దీంతో చుట్టుపక్కల గ్రామాలు అయిన పాతపాడు, యాగంటిపల్లె, బనగానపల్లె, పసుపల, పెద్దరాజుపాలెం, చిన్నరాజుపాలెం తాండాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రమాదంలో మృతి చెందింది బ్యాంకు మేనేజరు రాజేష్ అని తెలియడంతో బ్యాంకు పరిధిలోని ఖాతాదారులు సైతం సంఘటనా స్థలానికి అధికసంఖ్యలో చేరుకున్నారు. బ్యాంకు మేనేజరు ఎంతో మంచివాడని, పని మీద బ్యాంకుకు వెళ్తే బాగా మాట్లాడడంతో పాటు రుణాలు సకాలంలో మంజూరు చేస్తూ ఖాతాదారులకు ఇబ్బందులు లేకుండా చూసేవాడని, అక్కడికి వచ్చిన ప్రజలు చర్చించుకున్నారు. చిన్న వయస్సులోనే మృతి చెందాడని అయ్యో పాపం అంటూ బాధపడ్డారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

బేతంచెర్ల, జనవరి 6: మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామంలో బీఎస్ మురళీధర్ రెడ్డి జ్ఞాపకార్థం మినరల్ వాటర్ ప్లాంటును శనివారం సాయంత్రం బీఎస్ రాధమ్మ, బీఎస్ సంజీవరెడ్డి ప్రారంభించారు. సంజీవరెడ్డి సొంత నిధులు రూ.5లక్షలతో ఈ ప్లాంటు ఏర్పాటు చేశారు.

కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ అశోక్‌కుమార్, నాయకులు గౌరు రామిరెడ్డి, పోలూరు భాస్కర్‌రెడ్డి, పోలూరు వెంకటేశ్వర రెడ్డి, పోలూరు రాఘవరెడ్డి, బుగ్గన ప్రసన్నలక్ష్మి, అధికసంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాసిరకంగా సంక్రాంతి కిట్లు

బనగానపల్లె, జనవరి 6: చంద్రన్న సంక్రాంతి కానుకలో నిత్యావసరాలు నాసిరకంగా ఉన్నాయని వైసీపీ బనగానపల్లె ఇన్‌చార్జి కాటసాని రామిరెడ్డి ఆరోపించారు. చంద్రన్న కానుకల కోసం ప్రభుత్వం రూ.350 కోట్లు అనవసరంగా ఖర్చు చేసిందన్నారు. ఈ డబ్బు పెండింగ్ ప్రాజెక్టులకు ఖర్చుచేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు